


www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

గురువారం 25 జనవరి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 06 సంచిక : 309 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## గవర్నర్‌ను కలిసిన సీఎం రేవంత్ రెడ్డి



● 2లో

## ఓడిపోతే కుంగిపోవద్దు

ప్రజల మనసులు తిరిగి గెలుచుకుందాం : కేటీఆర్



**హైదరాబాద్, జనవరి 24 (అక్షరం న్యూస్):** ప్రజలను కించపరిచేలా మాట్లాడొద్దని బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్‌కు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ సోషల్ మీడియా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. '2001 ఏప్రిల్ 27 నాడు జలదృశ్యంలో పార్టీ పుట్టిన నాడు మొదటి సమావేశం జరిగింది. ఆ నాడు ఉద్యమానికి ఊపిరిలూదింది.. ఊపిరిపోసింది ఇదే కరీంనగర్ గడ్డ. ఎస్సారార్ కాలేజీలో ఆ నాడు 2లక్షల పైచీలుకు తెలంగాణ ప్రజలు కదిలివచ్చి.. తెలంగాణ ఉద్యమం సజీవంగా ఉంది.. తెలంగాణ నినాదం సజీవంగా.. తెలంగాణ రావాలన్న కోరిక బలంగా ఉందని దేశం మొత్తానికి చాటిచెప్పిన సందర్భం సింహగర్జన' అన్నారు.

➤ మిగతా 2లో..

# నేవీ రాడార్ స్టేషన్‌కు ఓకే



**దామగుండంలో స్టేషన్ ఏర్పాటుపై ముందడుగు ..**
**సీఎం రేవంత్‌తో తూర్పు నావికాదళం అధికారుల భేటీ**
**1174 హెక్టార్ల భూమి అప్పగింత**
**ఒప్పందంపై సంతకాలు**

**వికారాబాద్, జనవరి 24 (అక్షరం న్యూస్):** తెలంగాణలో నేవీ రాడార్ స్టేషన్ ఏర్పాటులో ముందడుగు పడింది. భారత నావికాదళం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న నేవీ రాడార్ స్టేషన్‌ను వికారాబాద్ జిల్లా పూడూరు మండలంలోని దామగుండం అటవీ ప్రాంతంలో నెలకొల్పేందుకు మార్గం సుగమమైంది. అత్యంత కీలకమైన అటవీ భూముల బదిలీ ప్రక్రియ బుధవారం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో ఫారెస్ట్, నావల్ కమాండ్ ఏజెన్సీ అధికారులు.. అటవీ భూము ల బదిలీ ఒప్పందంపై సంతకాలు చేసి దామగుండం రిజర్వు ఫారెస్ట్ పరిధిలో ఉన్న 1174 హెక్టార్ల అటవీ భూములను నావికా

➤ మిగతా 2లో..

## వేములవాడ రాజన్న, కొండగట్టు అంజన్న దగ్గర

# బహిరంగ చర్చ సిద్ధం

**-ఎంపీగా కరీంనగంకు వేల కోట్ల నిధులు తెచ్చిన**
**-ఇదిగో లెక్కలు ఈ పుస్తకం చదువుకో**
**-నీవల్లే బీఆర్ఎస్ సర్వనాశనమైంది**
**-ప్రజల కోసం పోరాడి జైలుకెళ్లిన చరిత్ర నాది**
**-ఆలయాలను వ్యాపారం చేసే నాస్తికుడివి నువ్వు**
**-కేటీఆర్, వినోద్ కుమార్ లపై బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ ఫైర్**

**కరీంనగర్, జనవరి 24 (అక్షరం న్యూస్):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన సవాల్ పై బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ తీవ్రంగా స్పందించారు. "కరీంనగర్ ఎంపీగా నేను చేసిన అభివృద్ధి ఏమిటో, తెచ్చిన నిధులపై మీ అయ్యతో చర్చించేందుకు నేను సిద్ధంగా ఉన్నా.. నీకు దమ్ముంటే ఎములాడ రాజన్న దగ్గరకో, కొండగట్టు అంజన్న దగ్గరకే రమ్మను బహిరంగ చర్చకు నేను రడీ"అంటూ ప్రతి సవాల్ విసిరారు. ఎంపీగా తాను వేల కోట్లు నిధులు తీసుకొచ్చానని పేర్కొన్న బండి సంజయ్ ఆ వివరాలను వెల్లడించారు. దీంతోపాటు తాను చేసిన అభివృద్ధిపై రూపొందించిన పుస్తకాన్ని చూపిస్తూ..'నేను ఎన్ని నిధులు తెచ్చానో మచ్చుకు

➤ మిగతా 2లో..



## మెహదీపట్నంలో స్కైవాక్‌కు

# లైన్ క్లియర్..

భూములిచ్చేందుకు కేంద్రం ఓకే



**హైదరాబాద్, జనవరి 24 (అక్షరం న్యూస్):** హైదరాబాద్ మెహదీపట్నంలో స్కై వాక్ నిర్మాణానికి లైన్ క్లియర్ అయింది. స్కైవాక్ నిర్మాణానికి భూమి కేటాయించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది.ఈ మేరకు త్వరలోనే స్కై వే నిర్మించనున్నట్లు హెచ్ఎండీఏ ప్రకటించింది.పెరిగిన ట్రాఫిక్ రద్దీ కారణంగా రోడ్లపై నడిచి వెళ్లే వారి భద్రత దృష్ట్యా ఇక్కడ స్కై వే నిర్మించాలనే ప్రతిపాదనలు ఎప్పటినుంచే ఉన్నాయి. రైతు బజార్ ప్రాంతంలో ఉన్న తమ భూములను ఇచ్చేందుకు కేంద్ర రక్షణ శాఖ అంగీకరించకపోవటంతో పీటముడి పడింది. రక్షణ శాఖ పరిధిలోని 0.51 ఎకరాల స్థలం తమకు

➤ మిగతా 2లో..

## కాంగ్రెస్‌కు గట్టి షాక్..

లోక్‌సభ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీచేస్తామని ప్రకటించిన మమతా బెనర్జీ



● 2లో

## పార్టీ మారడం

# అవాస్తవం..

-కేసీఆర్ నాయకత్వంలోనే పని చేస్తాం
-సునీతాలక్ష్మారెడ్డి



● 2లో

## మల్టీనేషనల్ కంపెనీలతో ఒరిగేదేం లేదు!

**-ఆ సంస్థలతో అభివృద్ధి శూన్యం వాటితో ఉద్యోగాలు, ఉపాధి, సమానత్వం లభించదు**
**-చిన్న పరిశ్రమలు, స్టార్టప్‌లను అవి మింగేస్తున్నాయి**
**-సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల ద్వారానే అభివృద్ధి**
**-రాష్ట్రంలో ఎంఎస్ఎంఈలు, స్టార్టప్‌లను ప్రోత్సహిస్తాం**
**-వెండర్స్ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో భట్టి విక్రమార్క**



**హైదరాబాద్, జనవరి 24 (అక్షరం న్యూస్):** బహుళజాతి కంపెనీల వల్ల ఒనగూరే ప్రయోజనమేదీ లేదని, అవి ఎంఎస్ఎంఈలను, స్టార్టప్‌లను మింగేస్తున్నాయని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. బహుళజాతి కంపెనీలతో సామాజిక న్యాయం, సమానత్వం, ఉద్యోగ, ఉపాధి కల్పన అనేవి భూతద్దం పెట్టి వెదికినా కనిపించవని

➤ మిగతా 2లో..

# ఏసీబీ వలలో 100 కోట్ల తిమింగలం!

**హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివ బాలకృష్ణ ఇంట్లో ఏసీబీ సోదాలు**
**రాష్ట్రవ్యాప్తంగా 17 చోట్ల 8 బృందాల తనిఖీలు**
**భారీ నగదు, 5కిలోల బంగారం, 70 ఎకరాల పత్రాలు**
**10కి పైగా ఐఫోన్లు, 50కి పైగా ఖరీదైన వాచీల స్వాధీనం**
**అసెంబ్లీ ఎన్నికల ముందు రెరా సెక్రటరీగా, మెట్రో ప్లానింగ్ డైరెక్టర్‌గా బదిలీ**
**వబాలకృష్ణ ఆస్తుల విలువ రూ.100 కోట్లకు పైనే**


**హైదరాబాద్, జనవరి 24 (అక్షరం న్యూస్):** అవినీతి నిరోధక శాఖ వలకు అతిపెద్ద తిమింగలం చిక్కింది! హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్.. ప్రస్తుత రెరా సెక్రటరీ శివబాలకృష్ణ, ఆయన బంధువుల ఇళ్లు, కార్యాలయాలలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణల నేపథ్యంలో.. ఎనిమిది బృందాలుగా విడిపోయిన ఏసీబీ అధికారులు బుధవారం తెల్లవారుజామున 5 గంటల నుంచే

➤ మిగతా 2లో..




## అన్ని ప్రభుత్వ శాఖల్లోనూ అవినీతి

రెవెన్యూ, పోలీస్, రవాణా, ఎక్సైజ్‌లోనూ ఎక్కువే
వైరల్‌గా మారిన ఏసీబీ చీఫ్ సీవీ ఆనంద్ ట్వీట్స్



● 2లో

# ఓడిపోతే కుంగిపోవద్దు

ఊపిరి పోసింది కరీంనగరే..

'2001లో ఉద్యమానికి ఊపిరిపోసినా.. 2006లో మళ్లీ పునర్జన్మనిచ్చినా ఇదే కరీంనగర్ గడ్డపై ఆ నాడు 2లక్షల ఓట్ల మెజారిటీతో కేసీఆర్‌ను ఉప ఎన్నికల్లో గెలిపించింది. మళ్లీ దేశానికి బలంగా తెలంగాణ కావాలని చెప్పింది కరీంనగర్ గడ్డ గొప్పతనమే. 2009లో ఆశలు లేవు.. అయిపోయింది టీఆర్ఎస్ పరిస్థితి.. 45 సీట్లలో పోటీ చేస్తే పది సీట్లే గెలిచింది.. అయిపోయింది కేసీఆర్, టీఆర్ఎస్ పని.. తెలంగాణ రాష్ట్రం ఇక రాదు అనే పరిస్థితుల్లో మరోసారి అక్కున చేర్చుకొని గుండెల్లో పెట్టుకొని 2009 నవంబర్ 29న అల్లునూర్‌లో అగ్గి అంటించింది ఇదే కరీంనగర్ గడ్డ అనేమాట మీ అందరికీ గుర్తు చేస్తున్నాను. కరీంనగర్ నిరాహార దీక్షలో అల్లునూర్‌లో ఆయన అరెస్టు కాగానే తెలంగాణ అంతా అగ్గి అంటుకున్న విషయం మీ అందరికీ తెలుసు. ఇవాళ చాలా మంది చాలా మాట్లాడుతున్నారు. చిత్రవిచిత్రమైన అనుభవాలు. మొన్న జరిగిన ఎన్నిక డిసెంబర్ 3న వచ్చిన ఫలితం.. హతాశయులయ్యే పరిస్థితి కాదు. ఇంట్లో దుప్పటి కప్పుకొని పడుకునేంత బాధాకరమైన ఫలితం కాదు' అని కేటీఆర్ స్పష్టం చేశారు.

ప్రజలే మనకు అండగా నిలబడ్డరు..

'సోషల్ మీడియా భావోద్వేగంతో ఉంటరు. ఉద్యమ పార్టీగా.. ఉద్యమంలో మొదటి నుంచి ఉన్న తమ్ముళ్లు.. తర్వాత వచ్చిన తమ్ముళ్లకు తెలంగాణతో, కేసీఆర్, పార్టీతో భావోద్వేగపూరిత అనుబంధం ఉంటుంది. కొందరిని చూసిన ప్రజలను మోసం చేసిన నాయకులను చూశాం కానీ.. నాయకులను మోసం చేసిన ప్రజలను చూడలేదు అని కొందరు పోస్టులు పెట్టారు. నేను మిమ్మల్ని చేతులెత్తి వేడుకుంటున్నా.. ఇలాంటి భావోద్వేగపూరిత మాటలు ప్రజలను కించపరిచేలా మాట్లాడడం సరికాదు. ఎందుకంటే అదే ప్రజలు మనకు అండగా నిలబడ్డరు. అదే ప్రజలు తెలంగాణ ఉద్యమంలో ఏం లేని నాడు.. 2001లో కేసీఆర్ బయలుదేరిన నాడు.. మజిల్ పవర్ లేదు.. మనీ పవర్ లేదు. మీడియా పవర్ లేదు. ప్రత్యర్థులకు కొదవ లేదు. ఏం లేనినాడు కూడా కేసీఆర్‌ను ఎత్తిన పెట్టుకున్నది.. గుండెల్లో పెట్టుకున్నది అదే ప్రజలు.. నడిపించింది అదే ప్రజలని మరిచిపోవద్దు. ఒక్కసారి 1.85శాతం తేడాతో మనపై చిన్నపాలి అలకచూపెడితే దానికి ప్రజలను నిందించడం సోషల్ మీడియాలో మంచిది కాదు. ఇలాంటి పనులు చేయొద్దు' అంటూ సూచించారు.

ఓడిపోతే కుంగిపోవద్దు..

'తెలంగాణ ప్రజల మనసు మళ్లీ తిరిగి ఎట్ల గెలుచుకుందాం.. లోక్‌సభ ఎన్నికల్లో మళ్లీ ఎట్లా జెండా పాతుదాం.. మళ్లీ ఎట్ల గులాబీ జెండా ఎగురవేద్దామనే దిశగా ఆలోచిద్దాం పొరపాటున కూడా ప్రజలను నిందించే విధంగా, ప్రజల తీర్పును అవమానించేలా మాట్లాడొద్దు. గెలుపుతోని పొంగిపోవద్దు.. ఓడిపోతే కుంగిపోవద్దని మన నాయకుడు కేసీఆర్ చెబుతారు. ఉద్యమం ప్రారంభమైన కొత్తలో రసమయి బాలకిషన్, గోరెటి వెంకన్న, వరంగల్ శీనులాంటి వారితో కూర్చొని పాటలు రాసేది. అందులో ఒక అద్భుతమైన పాట రాశారు. 'సిపాయిల తిరుగుబాటు విఫలమైందని.. అనుకుంటే వచ్చేదా? దేశానికి స్వాత్రంత్ర్యం'. 1857లో తొలిసారి బ్రిటిష్ వారిపై మర్లపడితే కర్కషంగా తొక్కిపడేశారు. దాన్నే సిపాయిల తిరుగుబాటు అంటారు. సిపాయిల తిరుగుబాటు విఫలమైందని భారతదేశంలోని స్వాతంత్ర్య ఉద్యమకారులు అయ్యో.. ఇక మాతోని కాదు అని ఎక్కడోల్లక్కడ దుప్పటి కప్పుకొని పడుకుంటే దేశానికి స్వాతంత్ర్యం వస్తుండెనా?. అట్లగే రాజీలేని పోరాటమే విజయం సాధిస్తుంది ముమ్మాటికి తెలంగాణ రాష్ట్రం వచ్చి తీరుతుంది? అని కేసీఆర్ ఆ నాడే పిడికిలి బిగించి.. కవులు, కళాకారులతో పాటలు రాయించి.. స్వయంగా కూర్చొని ఈ పాటలకు మెరుగులుదిద్దిన పరిస్థితి' అని కేటీఆర్ గుర్తు చేశారు.

# నేవీ రాడార్ స్టేషన్‌కు ఓకే

దళానికి అప్పగించారు. రక్షణ పరంగా తెలంగాణ రాష్ట్రాన్ని కీలక స్థావరంగా ఎంచుకున్న భారత నావికా దళం.. దేశంలోనే రెండో వీఎల్ఎఫ్ (వెరీ లో ఫ్రీక్వెన్సీ) కమ్యూనికేషన్ ట్రాన్స్‌మిషన్ స్టేషన్‌ను వికారాబాద్ జిల్లాలో ఏర్పాటు చేస్తోంది. నౌకలు, జలాంతర్గాములతో సంభాషించేందుకు ఈ ట్రాన్స్‌మిషన్ స్టేషన్‌ను ఉపయోగించనుంది. కాగా, దామగుండం అటవీ ప్రాంతంలో నేవీ రాడార్ స్టేషన్‌ను ఏర్పాటు చేసేందుకు 2010 నుంచి రాష్ట్ర ప్రభుత్వంతో భారత నావికా దళం సంప్రదింపులు జరుపుతోంది. పర్యావరణ అనుమతులతోపాటు ఇతర అనుమతులు వచ్చినప్పటికీ గత ప్రభుత్వం నేవీ రాడార్ ఏర్పాటు విషయాన్ని పక్కన పెట్టింది. అటవీ భూ ములు అప్పగించాలని తూర్పు నౌకాదళ కమాండ్ పలుమార్లు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా ఫలి తం లేకపోయింది. కేంద్ర ప్రభుత్వంతో గత సర్కారుకు ఏర్పడ్డ విభేదాల వల్లే దీనిని పక్కన పెట్టారన్న ప్రచారం ఉంది. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత నేవీ రాడార్ స్టేషన్ ఏర్పాటు ప్రక్రియ వేగం పుంజుకుంది. బు?ధవారం నేవీ కమాండర్ కార్తీక్ శంకర్, సర్కిల్ డీఈవో రోహిత్ భూపతి, కెప్టెన్ సందీపదాస్, రాజ్‌బీర్‌సింగ్, మణిశర్మ, మనోజ్‌శర్మ, డీఎఫవో జానేశ్వర్‌ల బృందం పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహర్‌రెడ్డితో కలిసి సీఎం రేవంత్‌రెడ్డితో భేటీ అయ్యారు. ముఖ్యమంత్రితోపాటు సీఎస్ శాంతికుమారి, పీసీసీఎఫ్ డోబ్రియల్, పర్గేయిన్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

రేవంత్ చొరవతో ప్రక్రియలో వేగం..

రాడార్ స్టేషన్ ఏర్పాటు చేసేందుకు పర్యావరణం, అటవీ, దేవాదాయ, కాలుష్య నియంత్రణ బోర్డు, రెవెన్యూ, పంచాయతీరాజ్ తదితర 16 రకాల అనుమతులతోపాటు, రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా క్లియరెన్స్ ఇవ్వాల్సి ఉంటుంది. ఇప్పటికే భారత నావికాదళం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోకి వచ్చే 15 రకాల అనుమతులు వచ్చాయి. భూముల అప్పగింత మాత్రం ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉండిపోయింది. సీఎం రేవంత్‌రెడ్డి చొరవతో తాజాగా ఈ అడ్డంకి కూడా తొలగిపోయింది. పూడూరులోని దామగుండం దేవాలయం గురించి గతంలోనే గ్రామసభలో అంగీకారం తీసుకున్నారు. ఇక రూ.2500 కోట్లతో నేవీ రాడార్ స్టేషన్ ఏర్పాటు చేయనున్నారు. 2027 నాటికి దామగుండం నేవీ రాడార్ స్టేషన్‌ను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కాగా, ఇక్కడ ఏర్పాటు చేయనున్న నేవీ రాడార్ స్టేషన్ దేశంలోనే రెండోది కానుంది. దామగుండం అటవీ ప్రాంతం సముద్ర మట్టానికి 360 అడుగుల ఎత్తున ఉండడం, హైదరాబాద్‌కు 60 కిలోమీటర్ల దూరంలోనే ఉండడంతో నేవీ రాడార్ స్టేషన్ ఏర్పాటుకు ఇది అత్యంత అనువైన ప్రాంతంగా విశాఖపట్నంలోని తూర్పు నౌకాదళ కమాండ్ గుర్తించింది. ఎత్తయిన ప్రదేశంలో ఉండడంతో రాడార్ ద్వారా సముద్రమార్గాన్ని వీక్షించడానికి అనువుగా ఉంటుంది.

రూ.152.10 కోట్లు చెల్లించిన నేవీ..

దామగుండం అటవీ ప్రాంతంలో నేవీ రాడార్ స్టేషన్ ఏర్పాటు చేసేందుకు 2014లోనే కేంద్ర అటవీ పర్యావరణ శాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. నావికా దళం కూడా అటవీ భూమిని అప్పగించేందుకు రూ.133.54 కోట్ల కంపా నిధులు, భూసంరక్షణ పనులు చేపట్టేందుకు రూ.18.56 కోట్లు చెల్లించింది. మరోవైపు దామగుండం వద్ద నేవీ రాడార్ స్టేషన్ ఏర్పాటును రద్దు చేయాలని కోరుతూ దామగుండం అటవీ, పర్యావర ణ రక్షణ సమితి.. కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీంతో ప్రభుత్వం నిర్ణయించిన షరతులకు అనుగుణంగా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలంటూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ప్రతిపాదించిన అటవీ ప్రాంతంలో ఉన్న పురాతనమైన శ్రీరామలింగేశ్వస్వామిదేవాలయానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, అక్కడకు ఇతరులను అనుమతించాలని ఆదేశించగా.. నావికా దళం అంగీకరించింది.

### వేములవాడ రాజన్న, కొండగట్టు అంజన్న దగ్గర

# బహిరంగ చర్చ సిద్ధం

కొన్నింటితో పుస్తకంలో పొందుపరిచా.. ఇవి చదువుకోండి. దమ్ముంటే చర్చకు మీ అయ్యను తీసుకురావాలి'అని చెప్పారు. కేటీఆర్ వల్లే బీఆర్ఎస్ సర్వనాశనమైందన్నారు. ప్రజలు ఓడించినా కేటీఆర్ లో అహంకారం తగ్గలేదని, విర్రవీగుతున్నాడని మండిపడ్డారు. ఆయన ఎంత మొరిగినా కరీంనగర్ లో బీఆర్ఎస్ కు డిపాజిట్ రాదని, ఆ పార్టీది మూడోస్థానమేనని జోస్యం చెప్పారు. కరీంనగర్ లోని అశోక్ నగర్ కన్యకాపరమేశ్వరి ఆలయం వద్ద బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ కేటీఆర్, మాజీ ఎంపీ వినోద్ కుమార్ లపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ముఖ్యాంశాలు కేటీఆర్ ఇంకా అధికారంలో ఉన్నానని భావిస్తున్నడుఅదే అహంకారం కన్పిస్తోంది. కేసీఆర్ పాలనలోని అరాచకాలను, అవినీతిని బయటపెట్టిందే బీజేపీ అందుకే జనం ఆ పార్టీని బొందపెట్టారు. అయినా సిగ్గు లేకుండా అరువు జిల్లా నేతను తీసుకొచ్చి మొరుగుతున్నడు బండి సంజయ్ ఏం చేసిండో మీ అయ్య(కేసీఆర్ ను) రమ్మను చర్చించేందుకు సిద్ధం. నువ్వెన్ని మొరిగినా నీ కుటుంబ గుత్తాధిపత్యాన్ని నమ్మే స్థితిలో తెలంగాణ ప్రజలు లేరు. కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ది మూడో స్థానమే బీఆర్ఎస్ కు డిపాజిట్ రాదు. ఇక్కడున్న సోకాల్డ్ మేధావి(వినోద్ కుమార్) టిప్పర్ దరఖాస్తులు పంపిండు తప్ప ఒక్క పని చేయలే. కేసీఆర్ కుటుంబానికి ఆయన ఉపయోగపడ్డారే తప్ప కరీంనగర్ కు చేసిందేమీ లేదు. కరీంనగర్.. జగిత్యాల, కరీంనగర్‌వరంగల్ జాతీయ రహదారి పనులకు నిధులు తెచ్చిందెవరు?. ఆయన ఎంపీగా ఉన్నన్నాళ్లు కరీంనగర్‌వరంగల్ రోడ్డు అధ్వాన్నంగా ఉండి యాక్సిడెంట్స్ అవుతుంటే ఎన్నడైనా నిధులు తెచ్చినవా? నేను ఎంపీగా ఉంటూ వేలాది కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చిన. కేంద్ర మంత్రితో మాట్లాడి కరీంనగర్..వరంగల్, కరీంనగర్..జగిత్యాల, ఎల్కతుర్తిసిద్దిపేట జాతీయ రహదారి విస్తరణ పనులసహా రోడ్ల నిర్మాణం కోసం దాదాపు రూ.8వేల కోట్లకు పైగా నిధులు తెచ్చిందెవరు? మీ అయ్య తెచ్చిండా?....తెచ్చింది నేనే కదా?. కేంద్రంతో మాట్లాడి కరీంనగర్, వరంగల్ రోడ్డు రిపేర్లకు రూ.41 కోట్లు తెచ్చిన. మీరేం చేశారు?

కరీంనగర్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ నిధులు తెచ్చింది నేనే కదాతీగలగుట్టపల్లి ఆర్వోబీ నిర్మాణానికి నిధులు తెచ్చింది నేనే కదా%ో%? శాతవాహన యునివర్శిటీకి అటానమస్ హెూదా, ఎస్సారార్ కాలేజీకి 12బీ హెూదా తెచ్చిందెవరు? నేనే కదా మీ అయ్య తెచ్చిండు అనుకున్నవా?లికరీంనగర్ పార్లమెంట్ పరిధిలో 3 వేల ఇండ్లు మంజూరు చేయించిన. మీరు కడతానంటే కేంద్రంతో మాట్లాడి ఇంకా 10 వేల ఇండ్లయినా తీసుకొస్తానని చెబితనువ్వు చేసిందేమిటి? ఆ నిధులను దారి మళ్లించింది మీరు కాదా? నేను నిధులు తీసుకొసే వాటికి కొబ్బరికాయలు కొట్టి మేమే తెచ్చినట్లుగా ఫోజు కొట్టింది మీరు కాదా?. 2015లో కరీంనగర్ ను స్మార్ట్ సిటీ కింద గుర్తించి రూ.196 కోట్లు మంజూరు చేస్తే.. ఆ నిధులను 4 ఏళ్లపాటు మళ్లించిన మూరు?లు బీఆర్ఎస్ నేతలు%ో%కేంద్రం విసిగిపోయి 2019 ఆగస్టులో ఒకసారి, నవంబర్ లో మరోసారి లేఖ రాసింది నిజం కాదా? మీరు నిధులు ఎందుకు దారి మళ్లిస్తున్నరు? మీరు వాటిని ఖర్చు చేయడంతోపాటు మ్యాచింగ్ గ్రాంట్ ఇస్తరా? లేదా? అని నిలదీసిన మాట వాస్తవం కాదా? 2020లో మళ్లీ కేంద్రం రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసి నిలదీసినా ఎందుకు పట్టించుకోలేదు? అప్పుడు ఈ మేధావి ఏం చేసిండు? సీఎంను గల్లా పట్టుకుని ఎందుకు నిలదీయలేదు?

నేను పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా ఉంటూ మీటింగ్ పెడితే..ఈ లేఖలను బయపెడితే.. అప్పటి సంబంధిత అధికారి అరవింద్ కుమార్ నీళ్లు నమిలిన మాట వాస్తవం కాదా? 15 రోజుల్లోగా కేంద్రం ఇచ్చిన నిధులతోసహా రాష్ట్రం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకపోతే వడ్డీతోసహా ముక్కుపిండి వసూలు చేస్తానని వార్నింగ్ ఇస్తే దిగొచ్చిన మాట వాస్తవం కాదా?

నేను ఎంపీగా ఏం చేశానో%ో%ఎన్ని నిధులు తీసుకొచ్చానో.. ఇదిగో పుస్తకమే ఉంది. చదువుకోండి. మరి మీరు చేసిన అభివృద్ధి ఏందో దమ్ముంటే చెప్పండి%ో% కేంద్రం ఇచ్చిన నిధులను కూడా అధికారులతో చెప్పనీయకుండా అడ్డుకున్న నీచ చరిత్ర బీఆర్ఎస్ ది.

గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులన్నింటికీ కేంద్రం నిధులిస్తోందా? రాష్ట్రం నిధులిస్తోందా?.. దమ్ముంటే గ్రామాల్లోకి వెళ్లి తేల్చుకుందామా? గుడికి, బడికి బండి సంజయ్ పైసలిచ్చిండా? అని కేటీఆర్ వాగుతున్నడు%ో% సిగ్గుండాలే.. విద్య, దేవాలయాలు రాష్ట్రం పరిధిలో ఉన్నాయా? కేంద్రం పరిధిలో ఉన్నాయా? అయినా నేను ఏం చేశానో ప్రజలకు తెలుసు.

వేములవాడలోనే మీ అయ్య పెళ్లి చేసుకున్నడు కదా%ో% ఏటా రూ.వంద కోట్ల చొప్పున రూ.400 కోట్లు ఇస్తానన్నడు%ో% కొండగట్టు, ధర్మపురి, కాళేశ్వరం ఆలయాలకు రూ.100 కోట్ల చొప్పున ఇస్తానని హామీ ఇచ్చిండు.. ఎందుకు ఇయ్యలేదు?

మసీదుల అభివృద్ధికి వందల కోట్లు ఇస్తున్న మీరు%ో% డబ్బుల్లేక శిథిలావస్థలో ఉంటూ దూపదీప నైవైద్యాలకు కూడా నోచుకోని ఆలయాలకు ఎన్నడైనా పైసా ఇచ్చారా? ఎములాడ రాజన్న, కొండగట్టు అంజన్న ఏం పాపం చేసిండు?

యాదగిరిగుట్టను వ్యాపారం చేసి.. ఏటా ఆలయం ద్వారా ఇంత ఆదాయం వస్తది కాబట్టే కట్టినం అని వ్యాపారమయం చేసిన నాస్తికుడు కేటీఆర్. కేటీఆర్ తోపాటు వినోద్ కుమార్ కూడా నాస్తికుడే.

నేను దేశం కోసం, ధర్మం కోసం, హిందూ ధర్మరక్షణ కోసం, ప్రజల పక్షాన జైలుకు పోయిన చరిత్ర నాది. క్రికెట్ లో ఇండియా ఓడిపోతే పాకిస్తాన్ జెండాలు పట్టుకుని తిరిగిన వాళ్ల సంగతి చూసిన. లవ్ జిహాదికి వ్యతిరేకంగా, ఉగ్రవాద కార్యకలాపాలకు వ్యతిరేకంగా పోరాడింది నేను. బైంసాలో హిందువుల ఇండ్లపై దాడులు చేసి దారుణంగా హింసిస్తే వాళ్లకు అండగా ఉన్నది నేను.

15 నిమిషాలు టైమిస్తే హిందువులను నరికి చంపుతానన్న అక్బరుద్దీన్ ఒవైసీని వెనుకేసుకొచ్చి కేసు కొట్టివేయించేలా చేసిన నీచులు మీరు%ో% పాతబస్తీకి రావాలంటే నా పర్మిషన్ కావాలని ఒవైసీ అంటే పారిపోయిన పిరికిపందలు మీరు. సవాల్ చేసి పాతబస్తీకి వెళ్లి సత్తా చాటిన చరిత్ర మాదిలి

కేటీఆర్ తోనే బీఆర్ఎస్ సర్వనాశనమైంది. పదవి కోసం కేసీఆర్ ను టార్చర్ చేసిన చరిత్ర కేటీఆర్ ది. కేసీఆర్ తుంటి విరిగి కింద పడ్డాడో%ో% కేటీఆర్ పడేసిండో%ో% పాపం కేసీఆర్ కొడుకువల్ల ఎంత బాధపడుతున్నడో. కేటీఆర్ లెక్క నేను ప్యారాచూట్ లీడర్ ను కాదు.. అయ్య పేరు చెప్పుకుని మంత్రిని కాలే. అమెరికాలో చిప్పలు కడిగే బతుకు నీది%ో% రబ్బర్ చెప్పులు, ముడుతల షర్ట్ భాగోతం తెల్వదా?

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధిపై కేసీఆర్ తో చర్చకు సిద్ధం. వేములవాడ రాజన్న లేదా కొండగట్టు అంజన్న సన్నిధి వద్ద చర్చకు సిద్ధం. కేటీఆర్%ో% నోరు హద్దులో పెట్టుకుని మాట్లాడు%ో% అహంకారంతో వ్యవహరిస్తే బుద్ధి చెబుతాం. నిన్నటిదాకా అధికారులను చెప్పుచేతుల్లో పెట్టుకుని ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తే కార్యకర్తలు బట్టలిప్పదీసి కొడతరు. ఇక మీ పనైపోయింది.. మీకు డిపాజిట్లు కూడా రావు. తూర్పు, పడమర ఎన్నడైనా కలుస్తాయా?. తూర్పు పడమర కలవడం ఎంత నిజమో. బీజేపీ, కాంగ్రెస్ కలిసేది అంతే నిజం.

# మల్టీనేషనల్ కంపెనీలతో ఒరిగేదేం లేదు!

అన్నారు. బహుళజాతి కంపెనీల పెట్టుబడుల కోసం సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు దావోస్ సదస్సులో పాల్గొని వచ్చిన తెల్లారే ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బహుళజాతి సంస్థలతో అభివృద్ధి సాధ్యమన్నది గోబెల్స్ ప్రచారం మాత్రమేనని భట్టి అభిప్రాయపడ్డారు. బహుళజాతి సంస్థల ద్వారా సాధించే అభివృద్ధి కంటే ఎంఎస్ఎంఈలను ప్రోత్సహించడం ద్వారా ఎక్కువ అభివృద్ధి సాధించవచ్చునని స్పష్టంచేశారు. మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్‌ప్రైజెస్ డెవలప్‌మెంట్ అండ్ ఫెసిలిటేషన్ ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్‌లోని టూరిజంప్లాజాలో నిర్వహించిన వెండర్స్ డెవలప్‌మెంట్ కార్యాక్రమంలో భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో ఉత్పత్తి రంగంగా ఉన్న వ్యవసాయరంగం నుంచి దేశాన్ని పారిశ్రామికీకరణ వైపు నడిపించేందుకు అప్పటి ప్రభుత్వాలు పెద్ద ఎత్తున చేపట్టిన చర్యలు, ముఖ్యంగా పంచవర్ష ప్రణాళికలు, మిశ్రమ ఆర్థిక విధానాల కారణంగానే నేడు దేశం పురోగమిస్తున్నదని చెప్పారు. 'ఇంత పెద్ద సువిశాల దేశంలో, అనేక వ్యత్యాసాలు ఉన్న మన సమాజంలో ఉత్పత్తి రంగాలన్నింటినీ ప్రభుత్వ ఆధీనంలో ఉంచాలనే ఉద్దేశంతోనే ఆనాడు ప్రభుత్వరంగ సంస్థలను ఏర్పాటు చేశారని వివరించారు. మిశ్రమ ఆర్థిక విధానం ద్వారానే ప్రజలందరికీ న్యాయం జరుగుతుందనే ఆలోచనతో వీటిని ఏర్పాటుచేశారని చెప్పారు. ఆ పునాదులు, ప్రణాళికలే నేడు మనందరినీ ముందుకు నడిపిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం కొనసాగుతున్న ప్రపంచీకరణ, సరళీకృత ఆర్థిక విధానాల వల్ల బహుళజాతి కంపెనీలొచ్చి దేశంలోని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలను, అనేక స్టార్టప్ కంపెనీలను మింగేస్తున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు.

అందరికీ పంపిణీ కావాల్సిన సంపద ఏ కొద్దిమందికో చెందుతున్నదని, ఈ పరిణామం మానవ సమాజాన్ని ప్రభావితం చేస్తున్నదని చెప్పారు. రేవంత్ పర్యటన వల్ల అంతర్జాతీయ కంపెనీల నుంచి వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని ప్రభుత్వం ఘనంగా ప్రచారం చేసుకుంటున్న తరుణంలో ఉపముఖ్యమంత్రి ఈ వ్యాఖ్యలు చేయడం చర్చనీయాంశంగా మారాయి.

దేశ సంపద అందరికీ పంపిణీ కావాలంటే ఎంఎస్ఎంఈలను పెద్ద ఎత్తున ప్రోత్సహించడమే మార్గమని భట్టి విక్రమార్క స్పష్టంచేశారు. ఉద్యోగాల కల్పన, సామాజిక న్యాయం, అందరి అభివృద్ధి వీటిద్వారానే సాధ్యమవుతాయని పేర్కొన్నారు. ఎంఎస్ఎంఈలను పెద్ద ఎత్తున ప్రోత్సహించేందుకు దేశానికి, రాష్ట్రాలకు ఒక ప్రణాళిక ఉండాలని అభిప్రాయపడ్డారు.

రాష్ట్రంలో పారిశ్రామిక క్లస్టర్లను పెంచడం, యువతను ప్రోత్సహించడం, ఆర్థిక సహాయం, విజ్ఞానం అందజేయడం ద్వారా వారిని మంచి పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దవచ్చని చెప్పారు. తద్వారా జీడీపీని పెంచుకునేందుకు అవకాశం కలుగుతుందని అన్నారు. రాబోయే రోజుల్లో పారిశ్రామిక క్లస్టర్లను పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని, మంచి ప్రోత్సాహకాలు ఇస్తామని భరోసా ఇచ్చారు.

ప్రభుత్వం సంధానకర్తగా ఉండి ఎంఎస్ఎంఈలకు కావాల్సిన సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నదని చెప్పారు. సమాజంలోని అన్ని వర్గాలవారిని కలుపుకొనిపోతూ వనరులను సమానంగా పంచగలిగినప్పుడే, సంపద సృష్టించే రంగాల్లో అందరినీ భాగస్వాములను చేయగలిగితేనే సమసమాజ స్థాపన జరుగుతుందని పేర్కొన్నారు. ఇండస్ట్రీ రంగంలో, వర్క్ డిస్ట్రిబ్యూషన్‌లో అన్ని వర్గాలకు భాగస్వామ్యం ఉండాలని ఆకాంక్షించారు.

# కాంగ్రెస్‌కు గట్టి షాక్..

కాంగ్రెస్ పార్టీకి తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ గట్టి షాక్ ఇచ్చారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పశ్చిమ బెంగాల్‌లో ఒంటరిగానే పోటీ చేయనున్నట్లు తాజాగా ప్రకటించారు. బెంగాల్‌లో సీట్ల సర్దుబాటుపై కాంగ్రెస్‌తో ఎలాంటి చర్చలూ జరపలేదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో బీజేపీని ఒంటరిగానే ఎదుర్కొంటామని చెప్పారు. ఫలితాల తర్వాతే పొత్తులపై తుది నిర్ణయం ఉంటుందని దీదీ వెల్లడించారు.

మరోవైపు రాహుల్ యాత్ర (పై కూడా దీదీ స్పందించారు. ఇండియా కూటమిలో ఉన్నప్పటికీ రాహుల్ యాత్రపై మాకు ఎలాంటి సమాచారం లేదని తెలిపారు. రాష్ట్రం మీదుగా రాహుల్ యాత్ర సాగనుంది.. అయినా మాకు సమాచారం ఇవ్వలేదు అని దీదీ కాంగ్రెస్‌పై అసంతృప్తి వ్యక్తం చేశారు

# అన్ని ప్రభుత్వ శాఖల్లోనూ అవినీతి

**హైదరాబాద్, జనవరి 24 (అక్షరం న్యూస్):**

వివిధ ప్రభుత్వ శాఖల్లోని అవినీతి అధికారులపై ఇటీవల ఏసీబీ చేస్తున్న దాడులు చర్చనీయాంశంగా మారుతున్నాయి. ఇటీవల జడ్చర్ల ఎక్సైజ్ శాఖకు చెందిన ఇన్‌స్పెక్టర్ రత్నావత్ బాలాజీ రూ.65 వేల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డా రు.

ఈ విషయా న్ని ఒక జర్నలిస్టు 'ఏసీబీ రాకింగ్' అనే శీర్షికతో ఎక్స్ (ట్విటర్)లో పోస్టు చేస్తూ.. ఏసీబీ డీజీ సీవీ ఆనంద్‌ను ట్యాగ్ చేశారు. దీనిపై సీవీ ఆనంద్ స్పం దిస్తూ.. రాష్ట్రంలో రెవెన్యూ, పోలీసు, ట్రాన్స్‌పోర్టు మొదలైన వాటితోసహా ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ కూడా అత్యధిక అవినీతి శాఖల్లో ఒకటిగా నిలిచిందని రీట్వీట్ చేశారు. అది ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది.

లంచాలు తీసుకునే జలగలను ఎక్కడికక్కడే అరెస్టు చేయాలని నెట్‌జన్లు వ్యాఖ్యానిస్తున్నారు. అవినీతి అధికారులను అరెస్టు చేయడంలో ఇటీవల ఏసీబీ చాలా వేగంగా స్పందిస్తున్నదని ప్రశంసిస్తున్నారు.

# పార్టీ మారడం అవాస్తవం..

**హైదరాబాద్, జనవరి 24 (అక్షరం న్యూస్):**

తను పార్టీ మారుతున్నట్లు వస్తున్న కథనాలు అవాస్తమని, వాటిని తీవ్రంగా ఖండిస్తున్నానని నర్సాపూర్ ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి అన్నారు. ఈ మేరకు మీడియా సమావేశంలో మాట్లాడారు. మెదక్ జిల్లా సమస్యలు వివరించేందుకే నిన్న సీఎం రేవంత్‌రెడ్డి ని కలిశామన్నారు. పార్టీ మారుతున్నారని కొందరు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చివరి వరకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వంలో పని చేస్తామని స్పష్టం చేశారు.

కాగా, స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్స్ (ఎస్‌డీఎఫ్) ఇవ్వాలని ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఎస్‌డీఎఫ్‌తోపాటు ప్రొటోకాల్ ఉల్లంఘన, గన్‌మెన్ల కుదింపు తదితర అంశాలను సీఎం దృష్టికి తీసికెళ్లినట్టు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి మీడియాకు వివరించారు. ఎస్‌డీఎఫ్ అర్ధాంతరంగా నిలిపివేయడం వల్ల అభివృద్ధి పనులు జరగడం లేదని పేర్కొన్నారు.

ప్రొటోకాల్ పాటించకుండా తమను ఇబ్బంది పెడుతున్న విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లినట్టు వివరించారు. సీఎంను కలిసిన వారిలో తనతోపాటు పటాన్‌చెరు ఎమ్మెల్యే గుడెం మహిపాల్‌రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు ఉన్నారని చెప్పా రు. అంతకుముందు గన్‌మెన్ల కుదింపు అంశాన్ని ఇంటెలిజెన్స్ ఐజీ శివధర్‌రెడ్డిని కలిసి వివరించినట్టు ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.

# గవర్నర్‌ను కలిసిన సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, జనవరి 24 (అక్షరం న్యూస్):**

గవర్నర్ తమిళి సైని కలిశారు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. రిపబ్లిక్ వేడుకలకు ఆమెను ఆహ్వానించారు. టీఎస్ పీఎస్సీ ఛైర్మన్, సభ్యుల నియామకంపై కూడా వీరు గవర్నర్ తో చర్చించినట్లు తెలుస్తోంది. ఇందుకు గవర్నర్ కూడా సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది. మరో రెండు రోజుల్లో ఉత్తర్వులు జారీ అయ్యే అవకాశముంది

# మెహదీపట్నంలో స్కైవాక్‌కు లైన్ క్లియర్..

బదిలీ చేయాలని గత ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవటంతో స్కై వాక్ పనులు నిలిచిపోయాయి. సీఎం రేవంత్ అధికారం చేపట్టాక.. జనవరి 5న ఢిల్లీ వెళ్లినప్పుడు కేంద్రరక్షణ శాఖ మంత్రిని కలిసి ఈ విషయంపై చర్చించారు. అక్కడున్న ఢిఫెన్స్ జోన్ కు ఇబ్బంది లేకుండా కేంద్ర ప్రభుత్వం సూచించిన మార్పులకు అనుగుణంగా స్కై వే డిజైన్ లో సీఎం పలు మార్పులు చేయించారు. సవరించిన కొత్త ప్రతిపాదనలను ఇటీవలే కేంద్రానికి పంపించారు. దీంతో లేటెస్ట్ గా భూ కేటాయింపునకు కేంద్రం ఆమోదం తెలిపింది.

మొత్తం 3,380 చదరపు గజాల స్థలాన్ని తెలంగాణ ప్రభుత్వానికి అప్పగించనుంది. బదిలీ చేసిన భూములకు బదులుగా కేంద్రం ఢిపెన్స్ విభాగానికి రూ.15.15 కోట్ల విలువైన మౌలిక వసతులు కల్పించాల్సి ఉంటుంది. మరి కొంత స్థలానికి పదేండ్ల పాటు లైసెన్స్ రుసుం చెల్లించాలనే నిబంధన విధించింది. నాలుగు వారాల్లోనే ఈ భూములను అప్పగించేందుకు కేంద్ర రక్షణ శాఖ అంగీకరించింది. దీంతో వీలైనంత వేగంగా ఈ స్కైవే నిర్మాణం చేపట్టాలని సీఎం రేవంత్ అధికారులను ఆదేశించారు.

# ఏసీబీ వలలో 100 కోట్ల తిమింగలం!

రాష్ట్రవ్యాప్తంగా 17 చోట్ల సోదాలు చేశారు. గురువారం కూడా సోదాలు కొనసాగే అవకాశముంది. మణికొండలోని ఆయన నివాస గృహంలో, అమీర్‌పేటలోని హెచ్ఎండీఏ కార్యాలయంలో కూడా తనిఖీలు చేశారు. 2018-2023 కాలంలో హెచ్ఎండీఏ ప్లానింగ్ విభాగంలో కీలక స్థానంలో పనిచేసిన శివబాలకృష్ణ.. అధికార దుర్వినియోగానికి పాల్పడడం ద్వారా కోట్లాది రూపాయల ఆస్తులు అక్రమంగా కూడబెట్టినట్టు వచ్చిన ఆరోపణలు, వాటిపై తాజా ఫిర్యాదుల నేపథ్యంలో ఏసీబీ అధికారులు రంగంలోకి దిగారు. ఏసీబీ జాయింట్ డైరెక్టర్ సుధీంద్ర ఆధ్వర్యంలో మణికొండలోని ఆయన ఇంటిలో సోదాలు నిర్వహించి, పదికి పైగా ఐఫోన్లు.. అత్యంత ఖరీదైన 50 వాచీలు.. కట్టలు కట్టలుగా నగదు.. ఆయన బీరువాలో 5 కిలోల బంగారు నగలు, 70 ఎకరాలకు సంబంధించిన భూముల పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. శివబాలకృష్ణ ఇంట్లో రూ.20 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపిన అధికారులు.. ఆయన ఆస్తుల మార్కెట్ విలువ రూ.20 కోట్లకు పైగానే ఉంటుందని వెల్లడించారు. కాగా.. తమ సోదాలు గురువారం సాయంత్రం దాకా కొనసాగుతాయని, ఆ తర్వాత ఆయన్ను కోర్టులో ప్రవేశపెట్టి పూర్తి వివరాలు వెల్లడిస్తామని సుధీంద్ర తెలిపారు.

గత ప్రభుత్వ హయంలో చక్రం తిప్పిన శివబాలకృష్ణ.. మునిసిపల్ శాఖలో ప్లానింగ్ డైరెక్టర్‌గా కొనసాగుతూనే హెచ్ఎండీఏ డైరెక్టర్ పోస్టు పొందారు. మున్సిపల్ శాఖలో డైరెక్టర్ ఐదారేళ్లకు పైగా, హెచ్ఎండీఏలో డైరెక్టర్‌గా రెండు విడతలుగా సుమారు ఎనిమిదేళ్ల పాటు కొనసాగారు. సుమారు ఐదేళ్ల పాటు ఏకకాలంలో జోడు పదవుల్లో కొనసాగారు. ఆ సమయంలో ఆయన అమీర్ పేటలోని తన కార్యాలయానికి అప్పుడప్పుడు మాత్రమే వచ్చేవారు. సచివాలయం నుంచే బాధ్యతలు నిర్వర్తించేవారు. శివబాలకృష్ణ చేపట్టిన రెండు పదవులూ అత్యంత కీలకమైనవి కావడంతో.. రాష్ట్రవ్యాప్తంగా బహుళ అంతస్తుల భవనాలు, భారీ లే-అవుట్ల అనుమతుల విషయంలో ఆయన ప్రముఖంగా వ్యవహరించారు. మాసాబ్‌ట్యాంక్ ప్రాంతంలోని అఫీసులో రాత్రుళ్లు సైతం డెవలపర్లతో భేటీలు జరుపుతూ అక్రమంగా అనుమతులిచ్చి లబ్ధి పొందారనే ఆరోపణలున్నాయి. హెచ్ఎండీఏలో నాలుగు జోన్లు (శంకర్ పల్లి, శంషాబాద్, మేడ్చల్, ఘట్ కేసర్) ఉండగా.. ఒక్కో డైరెక్టర్ రెండు జోన్ల పరిధిలో భవన నిర్మాణ, లే-అవుట్ అనుమతులు ఇవ్వాల్సి ఉంది. కానీ, గత ప్రభుత్వ హయాంలో శివ బాలకృష్ణ ఈ నాలుగు జోన్లనూ తానేచూశారు. హెచ్ఎండీఏలో మరో డైరెక్టర్ ఉన్నా.. ఆయన్ను ఏడాది పాటు మేడ్చల్ జోన్‌లో కేవలం రెండు మండలాలకు పరిమితం చేశారు. మిగతా హెచ్ఎండీఏ పరిధిలో అన్ని భవన నిర్మాణాలకు, లే-అవుట్లకు అనుమతుల విషయంలో ఈయనే కీలకం కావడంతో పెద్ద ఎత్తున ముడుపులు తీసుకున్నట్లు అప్పట్లోనే ఆరోపణలు వచ్చాయి. మరీ ముఖ్యంగా.. కోకాపేట, పుప్పాలగూడ, నార్సింగి, మణికొండ ప్రాంతాల్లో భారీ ప్రాజెక్టుల అనుమతుల్లో పెద్ద ఎత్తున అక్రమ లావాదేవీలు జరిగినట్టు సమాచారం. 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు గత ప్రభుత్వం ఆయన్ను రెరా సెక్రటరీగా, మెట్రో ప్లానింగ్ డైరెక్టర్‌గా బదిలీ చేసింది. కొత్త ప్రభుత్వంలో అనుకూలమైన పోస్టుకు ఏదురుచూస్తున్న క్రమంలోనే ఆయనపై ఏసీబీ దాడులు జరిగాయి. మాజీమంత్రి వ్యవహారాలు చక్కబెడుతూ కోట్లకు పడగలెత్తిన విషయాన్ని గుర్తించినందునే ప్రస్తుత ప్రభుత్వం అవినీతి నిరోధక శాఖను రంగంలోకి దింపిందని విశ్వసనీయ వర్గాల సమాచారం.

# బాలికలు గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు కృషి చేయాలి

## - జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**-అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి**
**-జాతీయ బాలికల దినోత్సవ వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి జనవరి -24 అక్షరం న్యూస్**

బాలికలు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన జాతీయ బాలికల దినోత్సవం వేడుకలలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ, అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి గతంలో బాలికలకు విద్య అవకాశాలు చాలా తక్కువగా ఉండేవని, ఆ పరిస్థితి నేడు మారి బాలికలకు సమానంగా విద్యా అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు. మనకు అందుబాటులో ఉన్న అవకాశాలను సమర్థవంతంగా వినియోగించుకుంటూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని, బాలికలు ఈ రంగంలో రాణించలేరు అనేఅపోహలను తొలగించే దిశగా ఇక్కడ ఉన్న బాలికలంతా విద్య, వైద్యం, క్రీడలు, సాంస్కృతిక, మొదలైన వివిధ అన్ని రంగాలలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. చిన్న వయసులోనే పెద్ద లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన దిశగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. నేటి బాలికలు ఉన్న అవకాశాలను వినియోగించుకుంటూ భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్తలుగా, ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు, క్రీడాకారులుగా, వివిధ రంగాలలో పెద్ద స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ సూచించారు . స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మాట్లాడుతూ,లి మనకు ఆసక్తి ఉన్న రంగాలలో ఉన్నత స్థాయికి చేరుకునేందుకు కృషి చేస్తూనే బేసిక్ ఎడ్యుకేషన్ సాధించాలని అన్నారు. సమాజంలో మహిళలు మానసికంగా అధికంగా దృఢంగా ఉంటారని, అదే దృఢత్వంతో ఆసక్తి ఉన్న రంగాలలో ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ,లి ప్రస్తుతం మనం ఉన్న భవనం ఒకే రోజులో నిర్మించలేదని, పక్కా ప్రణాళిక సిద్ధం చేసుకుని 3 సంవత్సరాలు కృషి చేయడం వల్ల మనం ఉన్న భవనం ప్రస్తుత రూపం సంతరించుకొందని, అదేవిధంగా రాబోయే ఐదు, పది సంవత్సరాలలో మనం ఏ స్థాయిలో ఉండాలనుకున్నామో నిర్దేశించుకుని దాని సాధన దిశగా కృషి చేయాలని అదనపు కలెక్టర్ అన్నారు.ప్రతి ఒక్కరికి ప్రపంచంలో ఒకే సమయం అందుబాటులో ఉంటుందని, సమయాన్ని ఎవరైతే సమర్థవంతంగా వినియోగించు కుంటారో వారే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుంటారని అన్నారు. మనకు అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ బాగా చదువుకొని నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సాధించాలని అన్నారు. జాతీయ బాలిక దినోత్సవం వేడుకలలో బాలికలు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు, బాలికా వివాహంపై చేసిన స్కిట్ ను విద్యార్థినులతో కలిసి కలెక్టర్ తిలకించారు. అనంతరం జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ రకాల పోటీలలో గెలుపొందిన వారికి మెమెంటో లు, బహుమతులను కలెక్టర్ అందజేశారు. అనంతరం సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో విద్యార్థినులతో కలిసి కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ , జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి, సిడబ్ల్యుసి చైర్మన్ శ్రీధర్, సిడిపిఓ లు కవిత, స్వరూప రాణి, డి.ఆర్.బి. సుగుణ, డి.హెచ్.ఈ.డబ్ల్యూ. కో ఆర్డినేటర్ దయా అరుణ, సెంటర్ అడ్మినిస్ట్రేటర్ స్వప్న, సి.హెచ్.ఎల్ కోఆర్డినేటర్ ఉమా, జెండర్ స్పెషలిస్ట్ జే.సుచరిత, సి.హెచ్. స్వప్న, ఫైనాన్స్ లిటరసీ స్పెషలిస్ట్ ఎస్.సంధ్యా రాణి, అకౌంటెంట్ ఎం. సమత, సంబంధిత అధికారులు, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి చాక్లెట్లు విక్రయిస్తున్న వ్యక్తిని పట్టుకొన్న టాస్క్ ఫోర్స్ పోలీసులు

**51 గంజాయి చాక్లెట్స్ స్వాధీనం**



**పెద్దపల్లి టౌన్ జనవరి 24 అక్షరం న్యూస్**

పెద్దపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్దపల్లి పట్టణం అమర్ నగర్ లోని వెల్డింగ్ షాప్ లో పనిచేసే వ్యక్తి గంజాయి చాక్లెట్స్ అమ్ముతున్నాడనే నమ్మదగిన సమాచారం మేరకు పెద్దపల్లి ఎస్ఐ మల్లేష్ మరియు టాస్క్ ఫోర్స్ పోలీసులు అమర్ నగర్ లో అనుమానస్పదంగా ఒక వ్యక్తి కనపడగా అతన్ని తనిఖీ చేయగా గంజాయి చాక్లెట్స్ లు లభించాయని అనంతరం అతడిని పోలీసులు విచారించగ అతని పేరు అర్సలన్ అన్సారీ అని తెలిపి చెడు అలవాట్లకు గంజాయి కి బానిసై గంజాయి చాక్లెట్స్ తాను తినడం కోసం మరియు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదగించాలనే దురుదేశ్యంతో ఉత్తర ప్రదేశ్ లో ఒక గుర్తు తెలియని వ్యక్తి వద్ద గంజాయి చాక్లెట్స్ కొనుగోలు చేసి పెద్దపల్లి ప్రాంతంలోని అమాయకపు స్టూడెంట్స్ యువతకి ఎక్కువ ధరకు అమ్ముతానని తెలపడం జరిగింది నిందితున్ని అతని వద్ద లభించిన గంజాయి చాక్లెట్స్ స్వాధీనం చేసుకొని తదుపరి విచారణ కోసం పెద్దపల్లి పోలీస్ స్టేషన్ లో అప్పగించడం జరిగింది నిందితుడు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వాడని తదుపరి విచారణ కోసం తెలంగాణ ఆంటీ నార్కోటిక్స్ బ్యూరో టిఎస్ఎన్ఏబి వారికి వివరాలు అందచేయడం జరిగింది

# సింగరేణి రిటైర్డ్ కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్న యాజమాన్యం

**క్వార్టర్ అప్పగింత సమయంలో జాప్యం.**
**సర్వీస్ గ్రాట్యుటీ చెల్లింపులో తాత్సారం.**
**మెడికల్ ఫిట్ అయ్యి ఉద్యోగం కోసం వేచి చూస్తున్న**
**వారిని విటిసికి పంపకుండా ఆలస్యం.**
**మేనేజ్మెంట్ వైఖరి మారాలని డిమాండ్ చేసిన సింగరేణి గుర్తింపు సంఘం నాయకులు.**




**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 24/అక్షరం న్యూస్:**

సింగరేణి లో రిటైర్డ్ కార్మికులు సర్వీస్ గ్రాట్యుటీ చెల్లింపు కోసం నెలల తరబడి ఎదురు చూడాల్సిన పరిస్థితి దాపురించిందని,క్వార్టర్ అప్పగింత సమయం లో అందులో షెడ్లు కట్టుకున్నారని,ఇంకా ఏవేవో కొర్రీలు పెడుతూ వెకేషన్ సర్టిఫికెట్ ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి,బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు ఆరోపించారు. బుధవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్లో జరిగిన ఏఐటియుసి కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ సింగరేణి లో కార్మికులు ముప్పై , నలభై ఏళ్లు సేవ చేసి పదవి విరమణ పొందిన కార్మికులను,సీనియర్ సిటిజన్లను జిఎం కార్యాలయం చుట్టూ తిప్పుకోవడం అన్యాయమని వారన్నారు. ఏనాడో కట్టిన డి-టైపు, టీ2 టైప్ క్వార్టర్లలో కుటుంబ అవసరాల నిమిత్తం సొంత ఖర్చులతో సౌకర్యమైన నిర్మాణాలు చేసుకుని, ఉన్నది ఉన్నట్లుగా కంపెనీకి అప్పగించి అబ్జెక్షన్ లేకుండా అవసరమైతే హామీ పత్రం రాసి ఇచ్చినప్పటి కీని వెకేషన్ సర్టిఫికెట్ ఇవ్వకుండా ఆర్జీ వన్ అధికారులు తాత్సారం చేస్తున్నారని వారు ఆరోపించారు. వాస్తవంగా సర్వీస్ గ్రాట్యుటీ చట్టం 1972 ప్రకారం నెల రోజుల్లోగా కార్మికులకు గ్రాట్యుటీ చెల్లించాలని చట్టం ఉన్నప్పటికినీ, అదేవిధంగా కోల్ ఇండియా సర్క్యులర్ 2019 జనవరి 16 ప్రకారం వెకేషన్ తో సంబంధం లేకుండా గ్రాట్యుటీ చెల్లించాలనేది ఆదేశాలు ఉన్నప్పటికీనీ,యాజమాన్యం ,అధికారులు ఇవేవి అమలు పరచకుండా రిటైర్డ్ కార్మికులను వేధింపులకు గురిచేస్తున్నారని వారు ఆరోపించారు.న్యాయంగా రావాల్సిన టర్మినల్ బెనిఫిట్స్ కోసం రిటైర్డ్ కార్మికులను నెలల తరబడి జి.ఎం.ఆఫీస్ ల చుట్టూ తిప్పుకోవడం,సతాయించడం యాజమాన్యానికి,అధికారులకు మంచిది కాదని వారు పేర్కొన్నారు.ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి త్వరితగతిన ఇలాంటి కేసులను సెటిల్ చేయాలని గుర్తింపు సంఘం ఏఐటియుసి డిమాండ్ చేస్తుందని వారు పేర్కొన్నారు.రిటైర్డ్ కార్మికులను మనోవేదన కు గురి చేయకూడదని వారు యాజమాన్యం కు సూచించారు.అలాగే కార్మికుడు మెడికల్ ఇన్వాల్యుడేషన్ ఐన దగ్గర్నుంచి డిపెండెంట్ కు ఉద్యోగం ఇచ్చే నాటికి చాలా సమయంపడుతున్నదని ,ఈ జాప్యాన్ని కూడా నివారించాలని వారు డిమాండ్ చేశారు. కౌన్సిలింగ్ పేరున విచారణ నిమిత్తం ఆ తర్వాత డిపెండెంట్ యొక్క మెడికల్ ఫిట్ కోసం కూడా తీవ్రమైన ఆలస్యం అవుతున్నదని, డిపెండెంట్ లకు సంబంధించిన అన్ని డాక్యుమెంట్లను సకాలంలో యాజమాన్యం కు, సంబంధించిన అధికారులకు సమర్పించినప్పటికిని విటిసి పంపడానికి దాదాపు ఆరేడు నెలల సమయం తీసుకుంటున్నారని వారు ఆరోపించారు. ఈ ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని అలాగే మెడికల్ ఫిట్ అయినటువంటి డిపెండెంట్ లను వెంటనే విటిసి కి పంపడం ట్రైనింగ్ పూర్తయిన వెంటనే పోస్టింగ్ ఇవ్వడం లాంటివి కూడా జరగాలని వారు డిమాండ్ చేశారు. సింగరేణి లో ప్రస్తుతం దాదాపు 400 మంది వారసులు ఉద్యోగం కోసం ఎదురుచూపులు చూస్తున్నారని, తక్షణమే వారిని వి టి సి ట్రైనింగుకు పంపి అనంతరం వెంటనే పోస్టింగ్ ఇచ్చే లాగా తగిన చర్యలు గైకొనాలని వారు యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు , లేదంటే ఆందోళనలు తప్పవని వారు యాజమాన్యాన్ని హెచ్చరించారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు గండి ప్రసాద్,ఎం.ఏ.గౌస్,తాళ్ళపెల్లి మల్లయ్య, విక్రం,చెప్యాల మహేందర్ రావు, ఎర్రల రాజయ్య,గంగారపు చంద్రయ్య, ఆఫీసు కార్యదర్శి తొడుపునూరి రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి డిగ్రీ పీజీ కళాశాలలో స్టాక్ మార్కెట్ పై అవగాహన సదస్సు



**పెద్దపల్లి టౌన్ జనవరి 24 అక్షరం న్యూస్**

స్టాక్ మార్కెట్లో ఒడిదుడుకులపై పెట్టుబడిదారులకు అవగాహన అవసరమని ఎంసీఎక్స్ మెటల్ అండ్ ఎనర్జీ సంస్థ సీనియర్ ప్రతినిధి యు.వి వెంకట కుమార్ పేర్కొన్నారు స్థానిక పెద్దపల్లి జిల్లాలోని గాయత్రి డిగ్రీ పీజీ కళాశాల బీకాం మరియు ఎంకాం విద్యార్థినులకు మూలధన మార్కెట్లలో మదుపు చేయడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మరియు స్టాక్ మార్కెట్లో పెట్టుబడి పెట్టే ముందు ఆయా సంస్థల పురోగతి వ్యాపార వాణిజ్యస్థాయి మార్కెట్లో షేర్ క్యాపిటల్ టర్నోవర్ ఉద్యోగుల సంఖ్య తదితర విషయాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలని సూచించారు అగ్రశ్రేణి కార్పొరేట్ సంస్థల పని తీరు పరిశీలించాలని స్టాక్ కు కమోడిటీ కి వ్యత్యాసాలతో పాటు కమోడిటీలో వర్తకం చేస్తున్నప్పుడు కలిగే ప్రయోజనాలను వాటిలో రిస్క్ నష్టాలను వివరించారు ఈ సదస్సులో కళాశాల కరస్పాండెంట్ అల్లెంకి శ్రీనివాస్ ప్రిన్సిపల్ జే.రవీందర్ మరియు లెక్చరర్స్ పాల్గొన్నారు

# అన్నోన్ ప్రాపర్టీ కింద పరిగణించబడిన 81 స్క్రాప్ టూ వీలర్స్ వాహనాలు వేలం

## సీపీ రామగుండం



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 24/అక్షరం న్యూస్:**

అన్నోన్ ప్రాపర్టీ కింద రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ పరిధిలలో (81) టూ వీలర్స్ వాహనాలపై అన్ని చట్ట పరమైన విధానాలను అనుసరించి కేసులు నమోదు చేసి పత్రికా ప్రకటన ద్వారా ప్రజలకు సంబంధిత వాహన యజమానులు ఎవరైనా ఉంటే వాహన డాక్యుమెంట్లు చూపించుకుని వాహనాలను తీసుకొని వెళ్లాలని తెలపడం జరిగింది.గత 6 నెలల నుండి ఎవరూ రానందున అన్నోన్ ప్రాపర్టీ గా పరిగణించి బెల్లంపల్లి సిఏఆర్ హెడ్ క్వార్టర్ లో ఉంచడం జరిగింది. (06) నెలల కాల వ్యవధి గడువు ముగిసినందున (81) స్క్రాప్ టూ వీలర్స్,వాహనాల ను అన్నోన్ స్క్రాప్ ప్రాపర్టీగా పరిగణించి తేదీ: 30-01-2024 (మంగళవారం) రోజున ఉదయం 10:00 గంటలకు వేలం వెయబడును అని రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి ఐపిఎస్.,ఒక ప్రకటనలో తెలిపారు.పోలీస్ కమిషనర్ నియమించిన బహిరంగ వేలానికి సంబంధించిన కమిటీ ఆధ్వర్యంలో తేదీ 30-01-2023 (మంగళవారం) రోజున ఉదయం సమయం 10.00 గంటలకు బెల్లంపల్లి సిఏఆర్ హెడ్ క్వార్టర్ లో బహిరంగ వేలం పాట వేయబడును.ఆసక్తిగలవారు వేలంపాటలో పాల్గొని వేలంపాట ద్వారా వాహనాలు స్వాధీనం చేసుకున్న వారు సంబంధిత వేలం పాట డబ్బులు చెల్లించి సంబంధిత వాహనాలను తీసుకుని వెళ్లాలని పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి ఐపిఎస్., ఒక ప్రకటనలో తెలిపారు.బహిరంగవేలంలో పాల్గొనలనుకునేవారు,వారికి సంబంధించిన ఆధార్ కార్డు, ఏదైనా గుర్తింపు కార్డులు (కేంద్రం,రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ఆమోదంపొందింది) ఇతర వివరాలు గల పత్రాలు వారి వెంట తీసుకొని రాగలరు ఇతర వివరాల గురించి ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.రిజర్వ్ ఇన్స్పెక్టర్ విష్ణు ప్రసాద్ 87126 56616, శ్రీనివాస్ 87126 56621.

# కోదండ రామాలయంకు చైర్మన్ ఎన్నిక

**పెద్దపల్లి రూరల్ జనవరి 24 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మండలం నిట్టూరు గ్రామంలో గ్రామ కోదండ రామాలయం ఆవరణలో గ్రామపంచాయతీ పాలకవర్గం, గ్రామ పెద్దలు సమావేశం ఏర్పడి కోదండ రామాలయం చైర్మన్, సభ్యుల ఎన్నుకోవడం జరిగింది. చైర్మన్గా కళ్లెపు శ్యామ్ రావు ఎన్నుకున్నారు, ఈ ఎన్నిక రెండు సంవత్సరాల వరకు ఏకగ్రీవంగా కొనసాగుతుందని పెద్దలు నిర్ణయించడం జరిగింది. అలాగే పది మంది సభ్యులను కూడా పంచాయతీ పాలకవర్గం ఏకగ్రీవంగా నిర్ణయించడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎంపీటీసీ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# 30న మండల సర్వ సమావేశం

**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ జనవరి24(అక్షరం న్యూస్)**

ఈనెల 30నమండల సర్వ సభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపిడివో వి అపర్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు మండల కేంద్రములో ని గ్రామ పంచాయతీ ఆవరణలో సమావేశ మందిరంలో మండల సభ ఉదయం 11 గంటలసమయలో నిర్వహిస్తామని మండల పరిధిలోని ఎంపిటిసి లు సర్పంచ్ లు వివిధ శాఖల అధికారులు సకాలంలో హాజరుకావాలని అన్నారు ఈసమావేశానికి ముఖ్య అతిథిలు పాల్గొంటారని తెలిపారు

# పంచాయతీల అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ



**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 24 (అక్షరం న్యూస్):**

గ్రామపంచాయతీలో ప్రణాళికాబద్ధమైన కార్యాచరణతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని డి ఎల్ పి ఓ సుదర్శన్ పేర్కొన్నారు. భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలోని రైతు వేదికలో బుధవారం గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళికలు 2024-2025 సంబంధించి, భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, ధర్మసాగర్, వేలేరు మండలాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులకు గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ నిర్వహించారు. అందులో భాగంగా డి ఎల్ పి ఓ సుదర్శన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయితీల్లో ప్రణాళికాబద్ధమైన కార్యాచరణతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని సూచించారు. ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేసి గ్రామ పంచాయతీలకు వస్తున్న నిధులు, గ్రామ పంచాయతీల ఆదాయ వనరులను కలుపుకొని చేపట్టాల్సిన పనులను రూపొందించుకోవాలని తెలిపారు. జిపిడిపి (గ్రామ పంచాయతీ డెవలప్ మెంట్ ప్లాన్) ప్రాముఖ్యత, ఆవశ్యకతను వివరించారు. జిపిడిపిలో సర్పంచుల, పంచాయతీ కార్యదర్శుల పాత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారులు రవిబాబు,రవి, డి పి ఎం రాజు, జంగం పూర్ణచందర్, నాలుగు మండలాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# గొడిశాల పాఠశాలలో నేషనల్ గర్ల్ చైల్డ్ డే


**కరీంనగర్/సైదాపూర్,జనవరి24(అక్షరం న్యూస్):**

మండలంలోని గొడిశాల గ్రామంలోని పాఠశాలలో బుధవారం నేషనల్ గర్ల్ చైల్డ్ డే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా దాని విశిష్టతను గురించి వివరించి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గొడిశాల విద్యార్థులచే కరాటే మాస్టర్ అభిలాష్ విద్యార్థుల చేత కరాటే విన్యాసాలు,వ్యక్తిగతంగా సంరక్షించుకునే నైపుణ్యాలు నేర్పించి ప్రదర్శనలు ఇచ్చారు. వీరిని ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ,ఉపాధ్యాయులు అభినందించారు.



# జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలకు సన్నద్ధం కావాలి

## పెసరు కుమారస్వామి ముదిరాజ్



**కరీంనగర్/సైదాపూర్,జనవరి24(అక్షరం న్యూస్):**

మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా ఎన్నికలకు సన్నద్ధం కావాలని వెన్నంపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు,తెలంగాణ ఫిషరీస్ సొసైటీ జిల్లా ప్రధానకార్యదర్శి పెసరు కుమారస్వామి ముదిరాజ్ బుధవారం పత్రిక ప్రకటన లో తెలియచేశారు.గత డిసెంబర్ 21న జిల్లా సంఘం రిజిస్ట్రేషన్ కోరుకు తాత్కాలిక కమిటీ ఎన్నుకొని జిల్లా సంఘం రిజిస్ట్రేషన్ చేయించడం జరిగిందని,(జిల్లా సంఘం రి. నెం. %ఖ%-682 /27-12-2023) పర్మినెంట్ (అయిదు సంవత్సరాల)ఎన్నికల కొరకు జిల్లా లోని 188 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు జిల్లా సంఘం లో సభ్యత్వం పొందాలంటే ప్రతి సంఘం 1500 రూపాయలు ఫిజు ఫిబ్రవరి 15లోపు చెల్లించి సభ్యత్వం పొందాలని,లేని యెడల ఓటు హక్కు కోల్పోతారని అన్నారు, సంఘాల అధ్యక్షులు త్వరగా సభ్యత్వ%శీ% పొంది ఎన్నికల కోరుకు సిద్ధం కావాలని ఆయన తెలిపారు.

# అగ్రంపాడ్ జాతర బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన సిపి.





**హనుమకొండ ,పరకాల, జనవరి 24, అక్షరం న్యూస్.**

ఫిబ్రవరి నెలలో జరగబోయే అగ్రంపాడ్ సమ్మక్క -. సారలమ్మ జాతర ఏర్పాట్లను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ పరిశీలించారు. బుధవారం ఉదయం అగ్రంపాడ్ సమ్మక్క సారలమ్మ గద్దెల వద్దకు చేరుకున్న వరంగల్ పోలీస్ కమిషనర్ ను ఆలయ అధికారులు, పూజలు ఘన స్వాగతం పలికాగా ఇరువురు అమ్మవార్ల గద్దెల వద్ద పోలీస్ కమిషనర్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జాతర సంబందించి పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను పోలీస్ కమిషనర్ పరిశీలించందంతో పాటు వాహన పార్కింగ్, క్యూ లైన్లు, పోలీస్ సిబ్బంది వసతులకు కంట్రోల్ రూం ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ సంబందిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.

గుడెప్పాడు క్రాస్ రోడ్డు పరిశీలించిన సిపి.

త్వరలో జరగబోయే మేడారం జాతర పురస్కరించుకొని గుడెప్పాడు మీదుగా కొనసాగే వాహనాలు రాకపోకలను ఎలాంటి అంతరాయము కలగకుండా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులతో పాటు ట్రైనీ ఐ.పి.ఎస్ శుభం నాగ్ కు సూచనలు, సలహాలను అందజేశారు.

# పరిపాలన తీరుపై విద్యార్థినులకు అవగాహన

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-జిల్లా సాంస్కృతిక చరిత్రను ప్రతిబింబించేలా కలెక్టరేట్లో మ్యూజియం ఏర్పాటు**
**-విద్యార్థినులకు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ప్రభుత్వ శాఖల పనితీరును వివరించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి, జనవరి -24 అక్షరం న్యూస్**

జిల్లాలో ప్రజలకు పరిపాలన ఏవిధంగా అందుతుందో అనే అంశంపై విద్యార్థి దశ నుంచి అవగాహన కల్పిస్తున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన జాతీయ బాలికల దినోత్సవం వేడుకల అనంతరం బాలికలతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఉన్న వివిధ ప్రభుత్వ శాఖలను సందర్శించి వాటి పనితీరును వివరించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి బ్రిటిష్ కాలం నుంచి కలెక్టర్ వ్యవస్థ ఉందని, గతంలో భూ పన్ను వసూలు చేసేందుకు ఈ వ్యవస్థను ఉపయోగించే వారని, మనకు స్వాతంత్ర్యం లభించిన తర్వాత దేశ తొలి హెూంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ సూచనల మేరకు మన దేశంలో ప్రజా అనుకూల పాలన అందించేందుకు దోహదపడేందుకు కలెక్టర్ ల వ్యవస్థను కొనసాగించారని అన్నారు. ప్రస్తుతం ప్రజల ఆశయాల సాధన దిశగా జిల్లా యంత్రాంగం పనిచేస్తుందని, ప్రజలకు వివిధ రకాల సేవలు ఒకే చోట నుండి అందించాలనే ఉద్దేశంతో సమీకృత కలెక్టరేట్ లను నిర్మించుకున్నామని అన్నారు. జిల్లా లోని వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా ప్రజలకు అందే సేవలు, నిర్వహించే అభివృద్ధి కార్యక్రమాలను కలెక్టర్ వివరించారు. అనంతరం పిల్లలతో కలిసి మ్యూజియంను సందర్శించి అక్కడ ఏర్పాటు చేసిన చారిత్రక అంశాలను వివరించారు. సుమారు 20 కోట్ల సంవత్సరాల నుండి 6 కోట్ల సంవత్సరాల క్రితం నాటి వృక్ష శిలాజాలు, డైనోసార్ ఎముక శిలాజాలు, చేప శిలాజాలు, పాతరాగి యుగం పనిముట్లు, శాతవాహన, బ్రిటీష్ కాలానికి చెందిన నాణేలు, మొదలైనవి మ్యూజియంలో ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. మన పెద్దపల్లి జిల్లాలో ప్రాముఖ్యమైన ప్రదేశాలకు సంబంధించిన ఫోటోలను కలెక్టర్ విద్యార్థులకు వివరించారు. జిల్లాలోని ప్రముఖమైన ప్రదేశాలకు విద్యార్థులను త్వరలో ఎడ్యుకేషన్ టూర్ తీసుకొని వెళ్లడానికి కార్యచరణ రూపొందిస్తున్నామని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, సుల్తానాబాద్, అంతర్గాం కె.జి.బి వి. విద్యార్థునిలు, సుల్తానాబాద్ సెయింట్ మెరిస్ స్కూల్ విద్యార్థినులు, తదితరులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వైన్ షాప్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన ప్రజాసంఘాలు

**హనుమకొండ ,పరకాల, జనవరి 24, అక్షరం న్యూస్.**

నిబంధనలకు విరుద్ధంగా పరకాల పట్టణం నిర్వహిస్తున్న మద్యం షాపు రోడ్డుకు వంద మీటర్ల దూరంలో ఏర్పాటు చేయాలని బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టర్, జిల్లా సూపరిండెంట్ ఆఫ్ ప్రొవిజినల్ ఎక్సైంజ్ శాఖలకు ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ సంఘాల నాయకులు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో భూపాలపల్లి రోడ్డులో ఉండబడిన ప్రభుత్వ మద్యం దుకాణం డిజిట్ నెంబర్ 35 ద్వారా ఏర్పాటు చేయుటకు అనుమతిని ఇవ్వడం జరిగింది. శ్రీ కనకదుర్గమ్మ ఆలయం అతి సమీపంలో పక్కనే గుడి, పాఠశాలలో ఉన్న ఏరియాలో 50 మీటర్ల లోపు పరిధిలో ఉన్న ప్రభుత్వ మద్యం దుకాణం డిజిట్ నెంబర్ 35 ద్వారా ఏర్పాటు చేయుటకు అనుమతిని ఇవ్వడం జరిగింది. ఇది నిబంధాలకు విరుద్ధంగా ఉంది. ఇలాంటి చోట మద్యం దుకాణం ఉండడం వల్ల నడిరోడ్లపై వాహనాలు నిలిపి ట్రాఫిక్ జామై వాహనదారులు ప్రజలతో విద్యార్థిని విద్యార్థులతో మాట్లాడుతున్న విధానాన్ని, కనకదుర్గ అమ్మవారిని దర్శించుకోవడానికి వస్తూ వెళ్తున్న భక్తులకు చేదు అనుభవం కలుగుతుందని ఆందోళనకు గురవుతున్నారు. ప్రజలను విద్యార్థిని విద్యార్థులను భయాందోళనకు గురిచేస్తూ రోడ్లపై నిలిపి ఉన్న వెహికల్ ద్వారా హైవే రోడ్డుపై అనేకమైన యాక్సిడెంట్లు, శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందని స్థానికంగా ఉన్న ఇంటి యజమానులు వ్యాపారస్తులు సైతం ఇబ్బందులు పడుతున్నారు. సదరు మద్యం దుకాణం ఏరియా నుండి తొలగించి 100 మీటర్ల లోపు దూరంలో ఏర్పాటు చేసుకోవాలని పలుమార్లు ఎక్సైంజ్ శాఖ అధికారులకు విన్నవించుకోవడం జరిగింది. వారు పట్టించుకోకుండా ఆ మద్యం షాపును అధికారులు నేటి వరకు తొలగించకపోవడం శోచనీయమని తమరు దయతో యుద్ధ ప్రాతిపదికన మద్యం షాపును తొలగించుటకు కఠిన చర్యలు తీసుకొని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని వినతిపత్రం జరిగిందని తెలిపారు. పైన పేర్కొన్న అంశాలను పరిగణంలోకి తీసుకొని పరిశీలించి కనకదుర్గమ్మ ఆలయం నుండి 100 మీటర్ల దూరంలో గల భవనంలో ప్రభుత్వ మద్యం దుకాణం ఏర్పాటు అయ్యేలా విధంగా నిబంధన మేరకు తమరు చర్యలు గైకొని భక్తులు, విద్యార్థిని విద్యార్థులకు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం జరగకుండా శాంతి భద్రతలకు విగాథం కలగకుండా చూసి న్యాయం చేయగలరని కోరాము. అందుకు అధికారులు స్పందించి తక్షణమే దానిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, ఎమ్మెస్ ఎఫ్ పట్టణ అధ్యక్షుడు బొచ్చు ప్రశాంత్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి మీద దృష్టి పెట్టండి

**-అవిశ్వాసం మీదా కాదు.**
**-ఆమడ దూరంలో అభివృద్ధి,**
**-అగ్రభాగాన అవినీతి ఎక్కడి సమస్యలు అక్కడే.**
**-నిధులు తీసుకొచ్చే ప్రయత్నం చేయండి.**
**-మద్దెల దినేష్ హితవు**



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 24/అక్షరం న్యూస్:**

రామగుండం నగర అభివృద్ధి పాలక సంస్థలో పరిధిలో అభివృద్ధి లేదు కాని అంత అవినీతి మాయం చేశారని ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని అవినీతికి చిరునామాగా రామగుండం నగర పాలక సంస్థను మార్చారని వాటిని పట్టించుకోకుండా వారు స్వలాభాల కొరకు అవిశ్వాసం పేరుతో ముందుకు పోవడం సిగ్గుచేటని,ఏనాడూ అభివృద్ధి కోసంపోరాటం చేయని వారు ప్రశ్నించని అధికార పార్టీ ప్రజాప్రతినిధు లు అవిశ్వాసం అని కొత్తనాటకానికి తెరలేపడం సిగు చేటు అని ఏ మాత్రం అభివృద్ధి చేయని పాలకులను చూసి ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ అన్నారు.

రామగుండం నగరపాలక సంస్థలో బీఆర్ఎస్ పాలక వర్గం అధికారంలో ఉందని పాలకవర్గంలో ఎప్పుడూ గొడవలు,విభేదాలు,అవినీతి చోటు చేసుకుంటున్నా యన్నారు.గడిచిన నాలుగేళ్లలో ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు ఏమి రాలేదని,అభివృద్ధిలో విఫలమ య్యారనే ఆరోపణలు కొకళ్ళలుగా ఉన్నాయని,ప్రతి డివిజన్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,సీసీ రోడ్లు,తాగునీటి, విద్యుత్ దీపాల సమస్యలు అనేకం ఉన్నాయి అన్నారు.కొన్ని డివిజన్లలో కార్పొరేటర్లు అసలు ఉన్నారా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి అని అన్నారు.ఇంకొన్ని డివిజన్లలో కార్పొరేటర్ల కాలనీల్లోకి వెళ్లే పరిస్థితి కూడా లేదన్నారు.ప్రజలు తిరగపడుతున్నరని పేర్కొన్నారు.అదే విధంగా పాలక వర్గ సమావేశాలు కూడా పెట్టలేకపోతున్నారని పాలక వర్గంలోని బీఆర్ఎస్ కార్పొరేటర్ల గొడవలతో అభివృద్ధి మరింత కుంటుపడుతోందని,రామగుండంలో పని చేయాలంటేనే వీరి నీచ రాజకీయాలు చేయబట్టి అధికారులు కూడా వెనుకంజ వేసే దయనీయమైన పరిస్థితులున్నాయని,ఈ రామగుండం నగర పాలక సంస్థకు ఐఏఎస్ అధికారి వస్తే తప్ప ఈ ప్రాంతం అభివృద్ధి చెందదు అని వారు అన్నారు.రామగుండం నగర పాలక సంస్థ అంటే అవినీతి కార్యాలయంగా మార్చారని ప్రతి శాఖలో అవినీతి మయం అని వాటిని ప్రక్షాళన చేయడం చేతకాదు కాని అవిశ్వాసం పేరుతో కాలయాపన చేయకుండా అభివృద్ధి మీద దృష్టి పెట్టాలని నగర పాలక సంస్థ లోని అధికార పార్టీ కార్పొరేటర్లకు దినేష్ హితువు పలికారు.

## విద్యార్థులకు వాటర్ బాటిల్స్ అందజేత



**పెద్దపల్లి టౌన్ జనవరి 24 అక్షరం న్యూస్**

వాకర్స్ అసోసియేషన్ ప్రభుత్వ ఐటిఐ పెద్దపల్లి ఆధ్వర్యంలో ఈరోజు దాతలు దూడం కనకయ్య, వైద దశరథం, గందు వెంకటేశం, కొట్టే లక్ష్మయ్య, ఊట్ల అశోక్ కుమార్, చింతపండు కొమరయ్య ల విరాళాలతో పెద్దపల్లి అయ్యప్ప గుడి చౌరస్తా లోని ప్రభుత్వ షెడ్యూలు కులముల బాలుర వసతి గృహంలో విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్స్ అందజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అన్నడి వెంకట్ రెడ్డి ఉపాధ్యక్షులు కొమ్ము జగన్ ప్రధాన కార్యదర్శి సంపెల్లి వెంకటేశ్వరరావు ట్రెజరర్ సందీ సంపత్ రెడ్డి పాల్గొని విజయవంతం చేయనైనది

. పి. ఎస్ శుభం నాగ్, ఆత్మకూర్ ఇన్స్ స్పెక్టర్ రవిరాజ్, యం. ఆర్. ఓ జగన్ మోహన్, ఇ. ఓ శేషగిరి ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## సీఎం సలహాదారుడికి శుభాకాంక్షలు వెల్లువ

**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ జనవరి 24.**

రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారుడుగా నియమితులైన వేం నరేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు విలువ కొనసాగుతుంది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సలహాదారుడిగా నియామకమైన టీపీసీసీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి బుధవారం హైదరాబాదులోని వారి నివాసంలో టిపిసిసి అధికార ప్రతినిధి చుక్కల ఉదయ్ చందర్ మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శులు బెల్లంకొండ శ్రీనివాస్, చిట్టోజు సుదర్శన చారి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొరివి లింగ స్వామి, ఎడ్ల రమేష్ యాదవ్ జిల్లా మైనారిటీ నాయకులు యాకూబ్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



## న్యాక్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకులకు శిక్షణ ఉద్యోగ అవకాశాలు.



**హనుమకొండ ,పరకాల, జనవరి 24, అక్షరం న్యూస్.**

హనుమకొండ జిల్లా పరకాల, నడికూడ, దామెర, ఆత్మకూర్, శాయంపేట, మండలాల నిరుద్యోగ యువతీ యువకులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యములో నేషనల్ ఆకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (ఎన్.ఎ.సి) లేబర్ డిపార్ట్మెంట్ ద్వారా ల్యాండ్ సర్వేయర్, డిపెండెంట్ ట్రైనింగ్ 3 నెలల శిక్షణ ఉఫాధి కార్యక్రమము ప్రారంభించారు. ఈ ట్రైనింగ్ పీరియడ్ లో ఉచితంగా యూనిఫాం, స్టేషనరీ ఐటమ్స్, మధ్యాహ్న భోజనముతో పాటు న్యాక్ నుండి స్కిల్ సర్టిఫికెట్ తో పాటు నిర్మాణ రంగ కంపెనీలలో ఉపాధి అవకాశములు కల్పించబడును. ఈ సంస్థ కల్పించే కోర్సు ల్యాండ్ సర్వేయర్. శిక్షణ కాలం మూడు నెలలు. శిక్షణకు కావాల్సిన అర్హతలు ఇంటర్ పాస్ లేదా ఐ.టి.ఐ, డిప్లమా చేసిన వారిని ఎంపిక చేస్తారు. శిక్షణకు హాజరయ్యే అభ్యర్థులు 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల వరకు వయసు కలిగి ఉండవలెను. ఇట్టి శిక్షణ కాలంలో అభ్యర్థులకు మధ్యాహ్నం భోజన వసతి కల్పించబడును. ఆసక్తిగల అభ్యర్థులు పూర్తి బయోడేటాతో పాటు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంక్ అకౌంట్ , క్యాస్ట్ సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలు, తండ్రి లేదా తల్లి యొక్క లేబర్ కార్డు, నాలుగు కలర్ ఫోటోలతో పరకాల ఎస్సీ హాస్టల్ ఆర్.డి.ఓ ఆఫీస్ వెనకాల న్యాక్ ట్రైనింగ్ సెంటర్లో అడ్మిషన్ కోసం ఇట్టి సర్టిఫికెట్స్ సమర్పించి మీ పేరు నమోదు చేసుకోవాలని తెలిపారు. మరింత సమాచారం కొరకు 9441975438 , 9581483526 అనే నెంబర్లకు ఫోన్ చేయగలరని అసిస్టెంట్ డైరెక్టర్ పి అశోక్ కుమార్ తెలియజేశారు.

## పట్టభద్రుల ఓటు నమోదుకు ప్రచారం నిర్వహించాలి :

**-మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా..**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/కొత్తగూడెం/జనవరి 24/అక్షరం న్యూస్ :**



వరంగల్, ఖమ్మం, నల్గొండ శాసనమండలి స్థానానికి జరుగనున్న ఎన్నికల్లో ఓటు హక్కు ను నమోదు చేసుకోవడానికి అధికారులు తగు ప్రచారం నిర్వహించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ అధ్యక్షుడు ఎండీ. యాకూబ్ పాషా బుధవారం నాడు ఒక ప్రకటనలో కోరారు. ఇప్పటివరకు అవగాహనలేమి కారణంగా పలువురు పట్టభద్రులు ఓటు హక్కు కోసం నమోదుచేసుకోలేదని పేర్కొన్నారు. కరపత్రాలు, వాల్ పోస్టర్లు, ఫ్లెక్సీలను ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చెయ్యాలని డిమాండ్ చేశారు. ఓటు హక్కును నమోదు చేసుకొనే ఫోరం -18 కొన్ని తహశీల్దార్ కార్యాలయాలలో అందుబాటుల్లో లేవని, దరఖాస్తు ఫారం కొరకు తహశీల్దార్ కార్యాలయాలకు వెళ్తే ఆన్లైన్ లో నమోదు చేసుకొని రమ్మని సూచిస్తున్నారని, ఆన్లైన్ చేసుకోవడానికి నెట్ సెంటర్లో 50 నుండి 100 రూపాయలు వరకు తీసుకుంటున్నారని అన్నారు. ఫిబ్రవరి 6 తో నమోదుకు గడువు తేదీ ముగుస్తున్నందున జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి పట్టభద్రుల ఓటు నమోదుకు తహశీల్దార్,ఆర్డీఓ కార్యాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడంతో పాటు తగు ప్రచారం నిర్వహించేలా చర్యలు చేపట్టాలని కోరారు.

## బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలి

**-జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి జి.భానుమతి...**






**భద్రాద్రిజిల్లా/కొత్తగూడెం/జనవరి 24/అక్షరం న్యూస్ :**

సమాజంలో బాలికల సంరక్షణ, హక్కులు, ఆరోగ్యం విద్య,సామాజిక ఎదుగుదల మొదలైన అంశాలపైన "జాతీయ బాలిక దినోత్సవం" సందర్భంగ అవగాహన కల్పించడం జరుగుతుందని న్యాయమూర్తి తెలిపారు. బుధవారం రామవరం లో ఉన్న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ లో నిర్వహించిన న్యాయ అవగాహన కార్యక్రమంలో న్యాయమూర్తి జి.భానుమతి ముఖ్య అతిథిగ పాల్గొని ప్రసంగించారు. బాలికల ప్రాథమిక హక్కులైన పౌష్టికాహారం, విద్య లాంటివి సరిగా అందేలా చూడాలని తెలిపారు. లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడం ద్వారా బాలికలు అన్ని రంగాల్లో ఉన్నతంగ రాణిస్తారని అన్నారు. కాలం చాలా విలువైనదని విద్యార్థినులు పట్టుదల, సమయస్ఫూర్తితో ఉన్నత లక్ష్యాలతో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. బాలికలు అపరిచితుల పట్ల జాగ్రత్త ఉండాలని అన్నారు. కార్యక్రమం అనంతరం ఏకలవ్య మోడల్ స్కూల్ హాస్టల్ ను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహార మెనూ, తాగునీటి సౌకర్యం, విద్య తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. సౌచాలయాలను శుభ్రంగ ఉంచుకోవాలని ప్రిన్సిపల్ ను న్యాయమూర్తి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, పాఠశాల ప్రిన్సిపల్ కె.స్వర్ణలత, పిఇటి బాలకృష్ణ, ఉపాధ్యాయులు లావణ్య, హేమని, సరోజ పాల్గొన్నారు.

## సిపిని మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్.



**హనుమకొండ, జనవరి 24, అక్షరం న్యూస్.**

ఇటీవల జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టుల ఎన్నికలలో గెలిచిన కమిటీ వరంగల్ పోలీస్ కమిషనర్( సిపి) అంబర్ కిశోర్ ఝాను, సెంట్రల్ జోన్ డిసిపి ని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. క్రైమ్ కి ఆపడానికి పోలీస్, ప్రజల మధ్య వారధిగా ఉంటూ మీ వంతు సహాయం ఉండాలని అన్నారు .ఈ కార్యక్రమంలో వరంగల్ ఉమ్మడి జిల్లా ఉర్దూ జర్నలిస్టు అధ్యక్షుడు మహమ్మద్ సాజిద్ పాషా తో పాటు జనరల్ సెక్రెటరీ ఎంఏ నయీమ్, ట్రేజర్ ఎండి అమీర్ ,గౌరవ సలహాదారులు వహీద్ గుల్షన్, ఎస్ ఏం సయీద్ ,ఇస్మాయిల్ జాబి, వైస్ ప్రెసిడెంట్ ఎండి మునవార్ , ఎండి అక్రమ్, జాయింట్ సెక్రెటరీ, రియాజుద్దీన్, ఆర్గనైజర్ సెక్రెటరీ నిజాం, జబ్రి ,అంజత్, రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

## కో ఆప్షన్ సభ్యునిపై కేసు నమోదు

**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 24 (అక్షరం న్యూస్):**



సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేసిన గ్రామ కో ఆప్షన్ సభ్యులపై పోలీసులు కేసు నమోదు చేశారు. భీమదేవరపల్లి మండలం వంగర పోలీస్ స్టేషన్ పరిధిలోని రత్నగిరి గ్రామానికి చెందిన గ్రామ కో ఆప్షన్ సభ్యులు చిట్టెంపల్లి చిరంజీవి, గ్రామానికి చెందిన వాట్సప్ గ్రూపులో, సోషల్ మీడియాలో ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధంగా, తప్పుడు ప్రచారాలకు సంబంధించిన పోస్టులు పెట్టాడు. వాట్సప్ గ్రూప్ అడ్మిన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వంగర ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేసిన, ఇతరులను అవమానించే విధంగా, కించపరిచే విధంగా తప్పుడు పోస్టులు చేసిన, చట్టపరంగా 2 ఏండ్ల జైలు శిక్ష పడే అవకాశాలు ఉన్నట్లు ఎస్సై తెలిపారు. వాట్సప్ గ్రూపుల్లో పోస్ట్ లు చేసేటప్పుడు జాగ్రత్తలు వహించాలని సూచించారు.

## ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివ్(ఐఐఎస్ఎఫ్)-2024లో సెయింట్ పాల్స్ ప్రాతినిధ్యం




భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/జనవరి 24 /అక్షరం న్యూస్ : శాస్త్రీయ భావనలు, ఆవిష్కరణలపై అవగాహన అనే కార్యక్రమం ఫరీదాబాద్ హర్యానాలో నిర్వహించిన ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివ్(ఐఐఎస్ఎఫ్)-2024లో ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి నలుగురు ఉపాధ్యాయులు, ఏడుగురు విద్యార్థులు పాలుపంచుకున్నారు. ఈ వర్క్‌షాపులో మొత్తం 17 విభాగాలపై చర్చించారు. భద్రాచలం సెయింట్ పాల్స్ విద్యార్థి ఎన్ కిషన్ ఆదర్శ్ పదవ తరగతి, ఉమ్మడి ఖమ్మం జిల్లా మరియు తెలంగాణ రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించాడు. ఈ సదస్సులో 23 దేశాల నుండి పదివేల మంది విద్యార్థులు పాల్గొన్నారు, జాతీయ అంతర్జాతీయ శాస్త్రవేత్తలను కలుసుకోవడం, భవిష్యత్తుకు సంబంధించిన శాస్త్ర విజ్ఞానిక పరిశోధనలకు సంబంధించిన అంశాలను, సైన్సు ఉపాధ్యాయుల వర్క్‌షాపు సృజనాత్మకత, శాస్త్రీయ భావనలతో ఆవిష్కరణలను ఆవిష్కరణలను తెలుసుకోవడానికి ఇది చదవకాశమని విద్యార్థి తెలియజేశాడు. ఇంతటి సదవకాశం కల్పించిన పాఠశాల హెడ్ మిస్టరీస్ డాక్టర్ కే రాధ మంజరి కి ప్రిన్సిపాల్ కె అబ్రహం కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు. ఈ సందర్భంగా ఈ సదా అవకాశాన్ని కల్పించిన జిల్లా సైన్స్ విభాగం అధికారి శ్రీ చలపతి రాజు కి పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె అబ్రహం మరియు హెడ్ మిస్ట్రెస్ డాక్టర్ కే రాధా మంజరి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ , ప్రతినిత్యం వహించిన ప్రాతినిధ్య వహించిన కిషన్ ఆదర్శను ప్రత్యేకంగా అభినం దిస్తూ ఆశీర్వదిస్తూ భవిష్యత్తు శాస్త్రవేత్తగా ఎదగాలని ఆకాంక్షిస్తూ భవిష్యత్తులో కూడా ఇటువంటి ప్రోత్సాహం మరియు ప్రాతినిధ్యం ఉంటుందని తెలియజేశారు.

## పి డి ఎస్ యు జిల్లా జనరల్ కౌన్సిల్ ని జయప్రదం చేయాలని గోడ పత్రికలు ఆవిష్కరణ



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 24/ అక్షరం న్యూస్ : జనవరి 29న భద్రాచలం పట్టణంలో జరిగే ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయి జనరల్ కౌన్సిల్ ని విజయవంతం చేయాలని కోరుతూ ఈరోజు ఇల్లందు పట్టణంలో గోడపత్రికలను పి డి ఎస్ యు ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేయడం జరిగినది. ఈ సందర్భంగా పి డి ఎస్ యు ఇల్లందు మండల నాయకులు కా...సంతోష్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రోజురోజుకు ప్రభుత్వ విద్యారంగాన్ని నీరు కారుస్తూ కార్పోరేటు విద్యకు పెద్దపీట వేస్తున్నారని దీని ద్వారా పేదలకు విద్య దూరం అవుతుందని కేంద్ర ప్రభుత్వం విద్యారంగానికి మతం రంగు పులిమేందుకు నూతన విద్యా విధానం పేరుతో విద్యను కాషాయీకరణ చేయాలని చూస్తుందని గత రాష్ట్ర ప్రభుత్వం కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందిస్తామంటూ విద్యారంగానికి ఇచ్చిన హామీలను నీటి మీద రాతలుగా మార్చిందని రాష్ట్రంలో ప్రైవేటు యూనివర్సిటీలకు ఆమోదం తెలుపి ప్రభుత్వ యూనివర్సిటీలను మరింత సమస్య వలయంలోకి నెట్టిందని ఇలాంటి తదితర సమస్యలను నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని విద్యారంగా సమస్యల పరిష్కారం కోసం, విద్యా కాషాయికరణ ను వ్యతిరేకిస్తూ ఉద్యమాలను మరింత ఉధృతం చేయాల్సిన అవసరం ఉంది అని ఈ క్రమంలోనే భద్రాచలం పట్టణంలో జనవరి 29 నా జరిగే జిల్లా జనరల్ కౌన్సిల్ ని విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కోరుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నవీన్. విజయ్. రవి. ప్రవీణ్ . మోహన్ సందీప్ తదితరులు పాల్గొన్నారు

## 35వ జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలు



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /జనవరి 24 /అక్షరం న్యూస్ : 35వ జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా భద్రాచలం ఆటో స్టాండ్ నందు భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ తోట తిరుపతి ఆధ్వర్యంలో మ్యాజిక్ ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాలు పాటించవలసిన నిబంధనల గురించి వివరించారు ఆటో నడిపేటప్పుడు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటించి ప్రమాదాలను అరికట్టాలని సూచించారు ఆటో డ్రైవర్లు ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ పొందిన వారు మాత్రమే ఆటో నడపాలని చూచించారు ఈకార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది భాస్కర్ తదితరుల పాల్గొన్నారు..

## ఉర్దూ మీడియం పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



మద్నూర్ /జనవరి 24(అక్షరం న్యూస్ - కామారెడ్డి )

మద్నూర్ మండల కేంద్రంలో గల ఉర్దూ మీడియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను సియాసత్ దిన పత్రిక తరఫున పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎం.డి జావిద్ సిద్ధిఖీ బిచ్కుంద మండల కో- ఆప్షన్ అన్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరము ఉర్దూ మిడియంలో పదవ తరగతి చదివే విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందిస్తున్నామని అదేవిధంగా ఈ సంవత్సరం పదో తరగతి చదువుతున్న విద్యార్థులు స్టడీ మెటీరియల్ ఉపయోగించుకొని అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించలని కోరారు. విద్యార్థులు భయబ్రాంతులకు గురికాకుండా మంచి వాతావరణం లో ఇష్టం, పట్టుదల, తో చదవాలని కోరారు. ఉపాధ్యాయులు చెప్పినటువంటి పాఠ్యలను ఏకగ్రతతో వింటే చెప్పినటువంటి పాఠాలు తొందరగా అర్థం కావడం జరుగుతుందని తెలిపారు. ఇంటి వద్ద కొంత సమయం తీసి అభ్యాసం చేస్తే పరీక్షలలో మంచి మార్కులు సాధించడం జరుగుతుందని తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణత సాధించి బిచ్కుంద కేంద్రంలోని ఉర్దూ మీడియం అడ్మిషన్లు పొందాలని కోరారు. ఉన్నత చదువు చదివి భవిష్యత్ లో మంచి స్థానం లో ఉండి మీ తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పేరు ప్రఖ్యత సాధించాలని కోరారు., కార్యక్రమంలో బిచ్కుంద కోప్షన్ మెంబర్ జావీద్, రయిస్ ఖాన్ సోషల్ వర్కర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాంపల్లి మల్లేశం, బుజ్జయ్య, సభియా, సంగీత ,షాహిన్ ఫాతిమా, బుటూల్ ఫాతిమా పాల్గొన్నారు.

# బాలికలు లక్ష్య సాధన దిశగా కృషి చేయాలి

- పశ్చిమ ఎమ్మెల్యే. నాయిని రాజేందర్ రెడ్డి
- ఘనంగా జాతీయ బాలిక దినోత్సవంలి
- బాలిక దినోత్సవ నినాదాలతో మారుమోహిన ఎన్ఐటి ఆడిటోరియం
- ఉత్తమ ఫలితాలు సాధించే పది, ఇంటర్ బాలికలకు లక్ష చొప్పున నగదు ప్రోత్సాహం



హన్మకొండ జిల్లా /పశ్చిమ నియోజకవర్గం /అక్షరం న్యూస్ :బాలికలు లక్ష్య సాధన దిశగా కృషి చేసి భవిష్యత్ దిశా నిర్దేశం చేసుకోవాలని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నాడు. జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో

జాతీయ సాంకేతిక సంస్థ (ఎన్ఐటి) ఆడిటోరియంలో నిర్వహించిన వేడుకలు జిల్లా సంక్షేమ అధికారి కే మధురిమ అధ్యక్షతన జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ బాలికలు లక్ష్య సాధనలో అనేక అడ్డంకులు ఎదుర్కోవాల్సిన పరిస్తితి వస్తుందని అయితే వాటిని సవాల్ గా స్వీకరించి అవరోధాలను అధిగమించి అనుకున్న లక్ష్యాలను సాధించి ఆదర్శంగా నిలవాలని అన్నాడు. వచ్చే విద్యాసంవత్సరంలో పదవ తరగతి ఇంటర్మీడియట్ లో జిల్లా స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించబోయే వారికి తన జీతంలో చెరొక లక్ష రూపాయలు చొప్పున నగదు ప్రోత్సాహాన్ని అందిస్తానని హామీ ఇచ్చాడు. చదువును నిర్లక్ష్యం చేయకుండా ఉన్నతమైన ఆశయాలతో ఉన్నతమైన విలువలతో ఎదగాలను ఆకాంక్షించాడు. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ బాలికలందరికి ముఖ్యంగా సమాజానికి సావిత్రిబాయి పూలే ఆదర్శనీయమని, ఎన్నో అవరోధాలను అధిగమించి స్త్రీ విద్యకు పునాది వేసిందని, తన జీవితాన్ని ఆదర్శంగా చేసుకొని జీవితంలో ఎదురయ్యే సమస్యలను చదువు అనే ఆయుధంతో సాధించవచ్చని, నేడు ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎక్కువ మంది ఐఎఎస్ అధికారులు ఉన్నత స్థానాల్లో ఉన్నారని అందులో నేను ఒక్కరిని అని, ప్రణాళికా బద్ధంగా చదివి ఈ స్థాయిలో ఉన్నామని. బాలికలు ఆ దిశగా కష్టపడితే తప్పకుండా ఉన్నత స్థానంలో నిలుస్తారని అన్నారు. బాలికా దినోత్సవం రోజు మాత్రమే కాకుండా నిరంతర వారి సంక్షేమం రక్షణ కోసం ప్రభుత్వ శాఖల అధికారులు కృషి చేయాలని, గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీలు ఎప్పటికప్పుడు బాలిక సాధికారత కోసం కృషి చేసినప్పుడే బాలికల జీవితాల్లో నిజమైన ఆనందం కనపడుతుందని అన్నారు.

జిల్లా సంక్షేమ అధికారి కే మధురిమ మాట్లాడుతూ

జిల్లాలోని మూడు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధి మండలాలు గ్రామాలల్లో కమిటీలను బలోపేతం చేసి బాలల న్యాయ చట్టం మార్గదర్శకాలపై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ గర్భస్థ లింగ నిర్ధారణ చట్టంపై గ్రామీణ పట్టణ మండల జిల్లా స్థాయిలో వివిధ రూపాలలో అవగాహన కల్పిస్తున్నామని పోలీస్, విద్య, మహిళా శిశు సంక్షేమ శాఖ, మరియు స్వచ్ఛంద సంస్థల సహకారంతో మరిన్ని అవగాహన సదస్సులు నిర్వహించి బాలిక సంరక్షణ కోసం కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో బాలసదనం, రీచ్ సంస్థల బాలికలు ప్రదర్శించిన నృత్యాలు అలరించాయి. కాగా జిల్లా రాష్ట్ర స్థాయిలో వివిధ క్రీడల్లో ప్రతిభ కనపరచిన వివిధ కస్తూర్బా బాలికల పాఠశాల ఐదుగురు విద్యార్థినులకు, మరియు మహిళా శిశు, బాలికా సాధికారత కోసం కృషి చేసిన మహిళా అధికారులు, అధికారులకు ఎమ్మెల్యే, కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డుతో సన్మానించడం జరిగింది.

కార్యక్రమంలో కాజీపేట ఏసిపి డేవిడ్ రాజ్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు సందసాని రాజేంద్ర ప్రసాద్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర ఈసి మెంబర్ ఈవీ శ్రీనివాస రావు, స్థానిక కార్పొరేటర్లు మామిడాల రాజు, మానస రాంప్రసాద్, సిడిపివో స్వరూప,జిల్లా మిషన్ కో ఆర్డినేటర్ డి కళ్యాణి, డీసిపివో పి సంతోష్ కుమార్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎస్ ప్రవీణ్ కుమార్. సీనియర్ సహాయకులు వి వెంకట్ రామ్,స్వర్ణ, లావణ్య, మాధవి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు రాజ్యలక్ష్మి, శిరీష, కవిత, రాజ్యలక్ష్మి, బాలసదనం సూపరింటెండెంట్ కళ్యాణి, సఖి, మరియు వివిధ శాఖల అధికారులు,అంగన్వాడి టీచర్లు, సుబేదారి ప్రభుత్వ ఉన్నత పాఠశాల గిరిజన ఆశ్రమ పాఠశాల, పింగిలి ప్రభుత్వ కళాశాల విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## పొంగులేటి ప్రధాన అనుచరుడికి రాష్ట్రస్థాయిలో కీలక పదవీ...?

ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / జనవరి 24 /అక్షరం న్యూస్ :/



రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వీరవిధేయుడుగా గత 12 సంవత్సరాలుగా పనిచేస్తున్న వైరాకు చెందిన మార్క్ ఫెడ్ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ కు నామినేటెడ్ పదవుల్లో సముచిత స్థానం లభిస్తుందని విస్తృత ప్రచారం జరుగుతుంది. వైయస్సార్సీపి తో పాటు బిఆర్ఎస్ పార్టీలో అత్యంత కష్టకాలంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రధాన అనుచరుడుగా రాజశేఖర్ కొనసాగారు. గడిచిన 12 సంవత్సరాలుగా శ్రీనివాస్ రెడ్డి వెంట నడుస్తున్న రాజశేఖర్ రాజకీయంగా అనేక కష్టానష్టాలను చవి చూశారు. ఓ ఎమ్మెల్యే రాజకీయ కక్షలతో బెదిరింపులకు పాల్పడిన ఎదుర్కొంటూ శ్రీనివాస్ రెడ్డి వర్గీయుడుగానే కొనసాగారు. అంతేకాకుండా 2023 జనవరి నెలలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. ఆ సమయంలో అధికార పార్టీ బిఆర్ఎస్ లో రాజశేఖర్ కీలకంగా ఉన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఆయనకు మార్క్ ఫెడ్ రాష్ట్ర వైస్ చైర్మన్ పదవి కట్టబెట్టింది. అయితే శ్రీనివాస్ రెడ్డి బిఆర్ఎస్ రాజీనామా చేయటంతో అధికార పార్టీని తన రాష్ట్ర స్థాయి పదవిని తృణప్రాయంగా రాజశేఖర్ వదిలేసి వచ్చారు. వైరా నియోజకవర్గ ఏర్పడిన తర్వాత గడచిన మూడు ఎన్నికల్లో ఎమ్మెల్యేల గెలుపునకు రాజశేఖర్ విశేష కృషి చేశారు.

### కార్పొరేషన్ చైర్మన్ పదవీ వచ్చే అవకాశం?

గడచిన 12 సంవత్సరాలుగా అనేక కష్టనష్టాలను ఎదుర్కొని తన వెంట నడుస్తున్న రాజశేఖర్ కు కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇప్పించేందుకు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సుముఖంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. గడిచిన 12 ఏళ్లలో వైరా నియోజకవర్గ రాజకీయాలను దృష్టిలో పెట్టుకొని రాజశేఖర్ కు ఈ అవకాశం కల్పించేందుకు పొంగులేటి ఒక నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తుంది గడిచిన ప్రభుత్వంలో వైరా మండలంలోని కొండకుడిమ గ్రామానికి చెందిన కొండ బాల కోటేశ్వరావు రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ గా పనిచేశారు. అయితే ఈసారి కార్పొరేషన్ పదవి పంపకాలలో రాజశేఖర్ రూపంలో వైరాకు మరోసారి రాష్ట్రస్థాయి కార్పొరేషన్ పదవి లభిస్తుందని నియోజకవర్గ వ్యాప్తంగా చర్చ జరుగుతుంది.

## కాంగ్రెస్ జెండాను మోసిన ప్రతి కార్యకర్తను గుండెలో పెట్టుకుంటా మంత్రి తుమ్మల



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / జనవరి 24 / అక్షరం న్యూస్ :/

బుధవారం మంత్రి తుమ్మల క్యాంపు కార్యాలయంలో ఖమ్మం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీబూత్ లెవెల్ ఏజెంట్లు సమావేశంలో పాల్గొన రాష్ట్ర వ్యవసాయ సహకార చేనేత మార్కెటింగ్ శాఖా మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఉద్దేశించి హాట్ కామెంట్స్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడాన్ని జీర్ణించుకోలేక ప్రత్యర్థులు అనేక అవాకులు చవాకులు పేలుతున్నారుఅని పేర్కొన్నారు. ఎమ్మెల్యేలను కొంటాం త్వరలోనే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కూలిపోతుంది అంటూ అహంకార పూరితంగా వ్యాఖ్యలు చేస్తున్నారు కానీ మమ్మల్ని మా పార్టీ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసే శక్తి సామర్థ్యాలు మీకు లేవు మేము గేట్లు తెరిస్తే మీ పార్టీ బంగళాఖాతంలో కలిసి పోతుందనిఅని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గత పది సంవత్సరాలుగా అధికారం లేకపోయినా చెక్కు చెదరని ఆత్మ విశ్వాసంతో ఎన్ని నిర్బంధాలు అక్రమ కేసులు పెట్టిన కాంగ్రెస్ జెండా మోసిన కార్యకర్తలను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని అన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఏజెంట్లు కూడా దొరకనివ్వం నయానభయాన డబ్బుతో లొంగ తీసుకోవాలని ప్రయత్నం చేసినబిఆర్ఎస్ నాయకుల ఆటలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ధైర్యంగా ఎదుర్కొన్నారని అన్నారు. అధికారం రాంగానే మన దగ్గరకు వచ్చే చోట మోటా నాయకులను గ్రామ పార్టీ నాయకుల ద్వారానే రావాలని తెలియజేశానని తెలిపారు. మీకు తెలియకుండా ఇతర రాజకీయ పార్టీల నాయకులను కార్యకర్తలను చేర్చుకోమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ మానుకొండ రాధా కిషోర్ మహమ్మద్ జావిద్ రఘునాథపాలెం మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మలీదు జగన్ కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు సర్పంచులు ఎంపీటీసీలు గ్రామ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ దీపాదాస్ మున్షీ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు..



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / జనవరి 24 /అక్షరం న్యూస్:/ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జీ దీపాదాస్ మున్షీ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు బుధవారం హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిసి ఖమ్మం జిల్లా రాజకీయల పై సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి పులిపాటి వెంకయ్య మంకెన వాసు మడుపల్లి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి నివాసానికి దీపాదాస్ మున్షీ



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / జనవరి 24/ అక్షరం న్యూస్ :/

తెలంగాణ కాంగ్రెస్ ఇన్ చార్జ్ దీపాదాస్ మున్షీ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నివాసానికి బుధవారం వెళ్లి మర్యాద పూర్వకంగా కలిశారు. మంత్రి ఆహ్వానం మేరకు మున్షీ వారి నివాసానికి వెళ్లారు. ఇంటికి వచ్చిన దీపాదాస్ మున్షీని అతిథి మర్యాదలతో పొంగులేటి సత్కరించారు. ఈ సందర్భంగా వారిద్దరి మధ్య రాబోవు పార్లమెంట్ ఎన్నికలు తదితర రాజకీయ అంశాలపై ప్రస్తావన జరిగినట్లు తెలుస్తోంది.

# అగ్రంపాడ్ జాతర బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన సి పి. అంబర్ కిషోర్



వరంగల్ జిల్లా /క్రైమ్/ఆత్మకూరు మండలం /అక్షరం న్యూస్ :వచ్చే నెల లో జరగబోయే అగ్రంపాడ్ సమ్మక్క, సారలమ్మ జాతర ఏర్పాట్లను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ పరిశీలించారు. ఈ రోజు ఉదయం అగ్రంపాడ్ సమ్మక్క సారలమ్మ గద్దెల వద్దకు చేరుకున్న వరంగల్ పోలీస్ కమిషనర్ ను ఆలయ అధికారులు, పూజలు ఘన స్వాగతం పలికాగా ఇరువురు అమ్మవార్ల గద్దెల వద్ద పోలీస్ కమిషనర్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జాతర సంబందించి పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను పోలీస్ కమిషనర్ పరిశీలించందంతో పాటు వాహన పార్కింగ్, క్యూ లైన్లు, పోలీస్ సిబ్బంది వసతులకు కంట్రోల్ రూం ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ సంబందిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. త్వరలో జరగబోయే మేడారం జాతర పురస్కరించుకొని గుడెప్పాడు మీదుగా కొనసాగే వాహనాలు రాకపోకలను ఎలాంటి అంతరాయము కలగకుండా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులతో పాటు ట్రైనీ ఐ.పి.ఎస్ శుభం నాగ్ కు సూచనలు, సలహాలను అందజేశారు.

ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ వచ్చి ఫిర్యాదులు అందజేసే పిర్యాదులపై స్టేషన్ అధికారులు తక్షణమే స్పందించి బాధితులకు సత్వరమే న్యాయం చేయాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం ఆత్మకూరు పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా రీసెప్షన్, కమాండ్ కంట్రోల్ రూం తో స్టేషన్ లోని వివిధ విభాగాల్లో అధికారులు, సిబ్బంది పనితీరును పోలీస్ కమిషనర్ ఆరా తీయడంతో పాటు, పలు సూచనలు చేశారు. ఈ తనిఖీల్లో ట్రైనీ ఐ. పి. ఎస్ శుభం నాగ్, ఆత్మకూర్ ఇన్స్ స్పెక్టర్ రవిరాజ్, యం. ఆర్. ఓ జగన్ మోహన్, ఇ. ఓ శేషగిరి ఎస్సైలు ప్రసాద్ రాజేష్ రెడ్డి ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



రాజన్న సిరిసిల్ల/ స్టాపర్/ జనవరి -24 (అక్షరం న్యూస్):

బాలురతో దీటుగా బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని, ఉన్నత స్థానాలకు ఎదగాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆకాంక్షించారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా సిరిసిల్ల పట్టణం గీతానగర్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల అవరణలో బుధవారం జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతి నిధులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడారు. బాలికలు, మహిళల అభివృద్ధికి నిధులు, ప్రత్యేక పథకాలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వస్తుందని తెలిపారు. బాలికలు ఉన్నత చదువులు అభ్యసించి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని పిలుపునిచ్చారు. టీచర్ లు, శాస్త్రవేత్తలు, ఐ ఏఎస్, ఐపీఎస్ లు కావాలని ఆకాంక్షించారు విద్యార్థినులకు టీచర్ లు, కుటుంబ సభ్యులు మద్దతుగా ఉండాలని వివరించారు. గతంలో కేంద్ర ప్రభుత్వం చేసిన రాజ్యాంగ సవరణలతో విద్య, రాజకీయ రంగాల్లో మహిళలు రాణిస్తున్నారని గుర్తు చేశారు. ఇంట్లో పెద్దలు చెప్పిన సూచనలను పిల్లలు తప్పకుండా పాటించాలని పేర్కొన్నారు. మహిళలతో ఇంటికి అందం వస్తుందని, వారిని అందరం గౌరవిద్దామని పిలుపు నిచ్చారు. అనంతరం స్కూల్ ఆవరణలోని విద్యార్థులకు చాక్లెట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పూజారి గౌతమి మాట్లాడారు. విద్యార్థినులు గొప్ప ఆశయంతో చదవాలని పిలుపునిచ్చారు. బాలికలకు హక్కులు, రక్షణలపై టీచర్స్, కుటుంబ సభ్యులు, అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు. విద్యతోనే మార్పు సాధ్యమని స్పష్టం చేశారు. చిన్నప్పటి నుంచే మంచి లక్ష్యం తో ముందుకు వెళ్లాలని సూచించారు.

**విద్యార్థుల ప్రదర్శన..**

బాలికల దినోత్సవం సందర్భంగా పలువురు విద్యార్థినులు పాటలు ఆలపించారు. కరాటే ప్రదర్శన ఇచ్చారు. ఇటీవల జరిగిన పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రమేష్, సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ కళ చక్రపాణి, ఎంపీపీలు స్వరూపారాణి, మానస, జెడ్పీటీసీ పూర్మాని మంజుల, వార్డ్ కౌన్సిలర్ దేవదాస్, జీసీ డీఓ పద్మజ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ శారద, సీ డీపీఓ, సఖీ కేంద్రం కేంద్రం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్‌గాంధీకి అండగా తెలంగాణ సమాజం : మైలారం ప్రదీప్ కుమార్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జనవరి 24/ అక్షరం న్యూస్ : అసోంలో రాహుల్ గాంధీ కాన్వాయ్ పై దాడిని నార్సింగి మున్సిపాలిటీ కార్యదర్శి మైలారం ప్రదీప్ కుమార్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీని అడ్డుకోవడం అప్రజాస్వామికమన్నారు. రాహుల్ గాంధీ కి ప్రజల నుంచి వస్తున్న ఆదరణను తట్టుకోలేక బీజేపీ నాయకులు అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. తెలంగాణ సమాజం కూడా రాహుల్ గాంధీకి అండగా ఉందన్నారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజలకు అండగా, పేదలకు న్యాయం జరగాలన్న లక్ష్యంతో రాహుల్ గాంధీ తలపెట్టిన యాత్ర దిగ్విజయంగా ముందుకు సాగుతుందన్నారు.

# హెచ్ ఎండీఏ మాజీడైరెక్టర్ శివబాలకృష్ణ నివాసంలో సోదాలు చేసిన ఏసీబీ అధికారులు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జనవరి 23/ అక్షరం న్యూస్ : మణికొండ లోనీ ఆదిత్య ఫోర్ట్ వ్యూ విల్లా నంబర్ 25 హెచ్ ఎం డి ఏ మాజీ డైరెక్టర్ శివబలకృష్ణ నివాసంలో సోదాలు చేపట్టారు. ఏసీబీ ఆధ్వర్యంలో చేపట్టిన విచారణలో భాగంగా ఏసీబీ జాయింట్ డైరెక్టర్ సుదీంద్ర ఆధ్వర్యంలో ఈ సోదాలు నిర్వహించారు. ప్రస్తుతం శివబలకృష్ణ మెట్రో రైల్ లిమిటెడ్ లో ప్లానింగ్ ఆఫీసర్ గా ఉన్నారు. 2018 నుండి 2023 వరకు హెచ్ ఎండీఏలో కొనసాగారు. అవినీతి ఆరోపణలు రావడంతో ఎంక్విరీ చేశారు. ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయని తెలియడంతో సోదాలు చేసినట్లు వివరించారు. మొత్తం 17 చోట్ల సోదాలు చేశారు. రూ.5 కోట్ల వరకు ప్రభుత్వ విలువ చేసే ప్రాపర్టీస్ గుర్తించామన్నారు. వాటి మార్కెట్ విలువ రూ.15 నుండి రూ.20 కోట్లు ఉంటాయన్నారు. ల్యాండ్ కొనుగోళ్లు జరిగాయన్నారు. బినామీలపై ఎక్కువగా భూ కొనుగులు చేశారన్నారు. ఈ మేరకు డాక్యుమెంట్లు పరిశీలిస్తున్నామన్నారు. అర్ధరాత్రి వరకు సోదాలు సాగుతాయన్నారు. కేసు నమోదు చేసి గురువారం కోర్టులో ప్రవేశపెడుతామన్నారు. రూ.20 లక్షల నగదు ఇంట్లో గుర్తించామన్నారు. మొత్తం ఎనిమిది బృందాలు ఈ సోదాల్లో పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

# భూములను కేటాయించడం సరైన చర్య కాదు

- **భవిష్యత్ పరిశోధనలకు, జీవవైవిద్యానికి నష్టం చేసే నిర్ణయం వెనక్కు తీసుకోవాలి**
- **విద్యార్థులకు మద్దతు ప్రకటించిన సీపీఎం రాష్ట్ర కమిటీ**



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జనవరి 24/ అక్షరం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర హైకోర్టు నిర్మాణానికి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్శిటీ భూములను 100 ఏకరాలు కేటాయించడం సరైన చర్య కాదని సీపీఎం రాష్ట్ర కమిటీ అభిప్రాయపడింది. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రంగానికి భవిష్యత్ పరిశోధనలు, నూతన ఆవిష్కరణలకు ఈ నిర్ణయం ఆటంకాదాయకంగా ఉందన్నారు. యూనివర్శిటీ ముందు గత 16 రోజులుగా ఆందోళనలు చేస్తున్న విద్యార్థుల పోరాటానికి సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జులకంటి రంగారెడ్డి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జులకంటి రంగారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం యూనివర్శిటీని సంప్రదించకుండా 100 ఎకరాలు ఉద్యానవన యూనివర్శిటీ 43.6 ఏకరాలు, 57.4 ఏకరాలు వ్యవసాయ యూనివర్శిటీ భూములను హైకోర్టు నిర్మాణానికి అగమేఘలపై నిర్ణయం తీసుకోని జీవోనెం 55 తీసుకుని వచ్చారన్నారు. దీని వల్లన యూనివర్శిటీ లో ఉన్న 400 రకాల వృక్ష జాతులు 80 రకాల పక్షుల జాతులు, 350 అరుదైన జాతులు అంతరించి జీవవైవిద్యం నష్టపోయ్యే అవకాశం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నూతన విత్తన అభివృద్ధి, వంగడాలు అభివృద్ధి, వ్యవసాయంలో నూతన సంస్కరణలు అమలు కు వేలాది ఎకరాల భూమి అవసరం కాబట్టి భూములను యూనివర్శిటీకి ఉంచి హైకోర్టు కోసం వేరే ప్రాంతానికి తరలించే విదంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని దేశానికి అన్నం పెట్టె వ్యవసాయ రంగానికి సంబందించిన యూనివర్సిటీ భూములను కాపాడల్సిన భాధ్యత ప్రభుత్వంపై ఉందని గుర్తు చేశారు. తెలంగాణ హై కోర్టు నిర్మానానికి వేరే చోట స్థలం కేటాయించి జీ.వో నెంబర్ 55 వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు మద్దతుగా ఆందోళనలు ప్రత్యక్షంగా ఆందోళనలు చేస్తామని తెలిపారు. ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీలు సంపూర్ణమైన మద్దతూ తెలియచేసారు. ఈ ఆందోళన కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి టీ. నాగరాజు డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శులు డి. కిరణ్, మమత ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ప్రణయ్, శంకర్ నాయకులు వేణు ప్రకాశ్, సీపీఎం నాయకులు కుర్మయ్య యూనివర్శిటీ విద్యార్ధి నాయకులు రాజ్ కుమార్, శ్రీజ, శంకర్, వంశీ, అరవింద్, మధుకర్, శివజ్యోతి, నవీన్, విక్రమ్ రెడ్డి, భానుచందర్, సుబాష్, అజయ్, సురేందర్, తేజ తదితరులు పాల్గొన్నారు.

# పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ ను సన్మానించిన ఎంపీటీసీ సింగిరెడ్డి కృష్ణారెడ్డి

- **పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ ను సన్మానించిన**
- **బీజేపీ కిసాన్ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి**



చొప్పదండి/ కరీంనగర్,జనవరి 24 (అక్షరం న్యూస్)

ఇటీవల తెనాలిలో జరిగిన సౌత్ జోన్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో కాంస్య పతకం సాధించిన చొప్పదండి మండలం రాగంపేట గ్రామానికి చెందిన తీగల నవీన్ గౌడ్ ను,ఆయనకు కోచ్ గా వ్యవహరించిన అర్ణకొండ గ్రామానికి చెందిన భీమనాతిని మల్లేశంను స్థానిక ఎంపీటీసీ, బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డికృష్ణారెడ్డి శాలువా కప్పిమిఠాయి తినిపించి సత్కరించారు.

ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాగంపేట గ్రామాన్ని దక్షిణ భారత క్రీడ పటంలో నిలిపినందుకు నవీన్ గౌడ్, మల్లేశంలు అభినందనీయులని అన్నారు. ఈ నెల 19, 20, 21 వ తేదీలలో తెనాలి జే ఎం జే కాలేజ్ లో భారత పవర్ లిఫ్టింగ్ ఫెడరేషన్ అధ్వర్యంలో జరిగిన దక్షిణ భారత స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో 120 కే జీ ల కేటగిరీ లో మూడు ఈవెంట్స్ బెంచ్ ప్రెస్, స్క్వాట్ , డేడ్ లిఫ్ట్ లో మొత్తం 710 కేజీల బరువులు ఎత్తి తీగల నవీన్ గౌడ్ కాంస్య పతకం సాధించారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా తెలంగాణాలో క్రీడా పోటీలు నిర్వహించలేదనికరీంనగర్ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ కు కనీస వసతులు లేక క్రీడాకారులు సాధన చేయలేక పోతున్నారని సరైన వ్యాయామశాల తో పాటుపరికరాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని 5 లక్షల రూపాయలు మంజూరు చేయాలని ఆయన కోరారు.

వెయిట్ లిఫ్టింగ్ పరికరాల కొరత తో సాధన చేయలేక మొన్నటి పోటీలలో ముగ్గురు క్రీడాకారులు కొద్ది తేడాలోపథకాలు కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి నరేష్ ఎరుకల తిరుపతి గౌడ్,వెంకటేష్ ,యంసాని శ్రీనివాస్, సిరవెని రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# చేతన ఫౌండేషన్ దివ్యాంగురాలి ఉపాధికి చేయూత అందించడం అభినందనీయం

- **దివ్యాంగులు స్వయం ఉపాధితో ముందుకు సాగేలా చేతన ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు: ఎస్.కె.సాబీర్ పాషా**
- **చేతన ఫౌండేషన్ సేవలు గొప్పవి వార్డ్ కౌన్సిలర్ : ఆమని**



భద్రదర్ జిల్లా/ కొత్తగూడెం/ జనవరి.24/ అక్షరం న్యూస్: చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొత్తగూడెం పట్టణ దురజన్ బస్తీకి చెందిన నిరూపేద దివ్యాంగురాలు, కే. స్వరూప కు చేతన ఫౌండేషన్ సభ్యులు శ్వేత సిద్దనహళ్లి ఆర్థిక సహాయంతో స్వయం ఉపాధితో ముందుకు సాగేందుకు సుమారు 15 వేల రూపాయల కిరాణా దుకాణాన్ని బుధవారం సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి షాబీర్ పాషా, వార్డు కౌన్సిలర్ ఆమని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా షాబీర్ పాషా మాట్లాడుతూ చేతన ఫౌండేషన్ ద్వారా దివ్యా%శీ%గులకు ట్రై సైకిళ్లు, ప్రమాదంలో చేతులు కాళ్లు కోల్పోయిన వారికి కృత్రిమ అవయవాలు అందించటం, దివ్యాంగులు స్వయం ఉపాధితో ముందుకు సాగేలా ఆటోమేటిక్ కుట్టు మిషన్ లు అందించటం, ప్రభుత్వ పాఠశాల పేద విద్యార్థులకు సైకిళ్ళు, బ్యాగులు పుస్తకాలు, సోలార్ దీపాలు అందించటం వంటి సేవా కార్యక్రమాల ద్వారా ఇక్కడి పేద ప్రజలకు తోడుగా ఉంటున్న చేతన ఫౌండేషన్ సేవలు చాలా గొప్పవని ,జాలి చూపే కండ్ల కంటే సహాయం చేసే చేతన ఫౌండేషన్ చేతులు చాలా గొప్పవని అన్నారు. అనంతరం వార్డు కౌన్సిలర్ ఆమని మాట్లాడుతూ చేతన ఫౌండేషన్ సేవలు చాలా గొప్పవని ప్రతి పేదవారికి ఆ సేవలు ఎంతో అమూల్యమైనవని అన్నారు . దివ్యాంగులకు కాస్త చేయూతను అందిస్తే వారు అన్ని రంగాల్లో రాణిస్తూ అద్భుతాలు సృష్టిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తారని అన్నారు. వికలాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర చైర్మన్ (విజేఏసీ), తెలంగాణ విభిన్న ప్రతిభావంతుల సంఘం (టివిపిఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు సతీష్ గుండపునేని, వీ జేఏసీ కన్వీనర్ కాటి నాగేశ్వరరావు ,టి వి పి ఎస్ ప్రధాన కార్యదర్శి మేడి ప్రవీణ్ కుమార్, చాంద్ పాషా, శైలజ, రమేష్, సాయిబాబా, సురేష్ సున్నం కరుణాకర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో సమస్యల పరిష్కారానికి కృషి : కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జనవరి 23/ అక్షరం న్యూస్ : మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం కార్పోరేషన్‌లోని ప్రగతి కాలనీ లో స్థానికుల కోరిక మేరకు కాలనీలో నెలకొన్న భూగర్భ డ్రైనేజీ సమస్య, నూతన సీసీ రోడ్డు, స్ట్రీట్ లైట్స్ తదితర సమస్యలు, కాలనీ మౌలిక సదుపాయాల కల్పన కోసం డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అధికారులు, జలమండలి అధికారులు, పార్టీ నాయకులు, బస్తీ వాసులతో కలిసి కాలనీ విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కాలనీలోని సమస్యలను కాలనీవాసులను అడిగి తెలుసుకున్నారు. బస్తీ వాసులు పలు సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకోని రావడంతో వెంటనే కార్పొరేటర్ కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని కార్పొరేటర్ తెలిపారు. అదే విధంగా కాలనీ ప్రజలకు మౌళిక సదుపాయాల కల్పన ధ్యేయంగా ప్రతి రోజు కాలనీ, బస్తీలల్లో పర్యటిస్తూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ శాశ్వత పరిష్కారానికి అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రజలకు సమస్యలు తలెత్తకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎన్ను శంకర్ రెడ్డి, ధీరజ్ యాదవ్, రమొధ్ జాదవ్, రవీందర్, పండు యాదవ్, మధు, వర్కింగ్ ఇన్స్పెక్టర్ భాను, జలమండలి అధికారులు లోక్నాథ్, గణేష్, శ్రీకర్, స్థానిక మహిళలు బస్తి వాసులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం..

- ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్...
- అధికారులపై ఆగ్రహ వ్యక్తం చేసిన ఎమ్మెల్యే...
- సర్పంచ్ ల పదవీకాలం పొడిగించాలని ఎమ్మెల్యే మురళి నాయక్ కు వినతి పత్రం అందజేత



మహబూబాబాద్/కేసముద్రం/జనవరి 24/అక్షరం న్యూస్:–కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు.బుధవారం నాడు మండల కేంద్రంలో ఎంపీపీ ఓలం చంద్రమోహన్ అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల సమస్యలకు వేదిక మండల సర్వసభ్య సమావేశమని,ఈ కార్యక్రమానికి అధికారులు డుమ్మా కొట్టడం సరైన పద్ధతి కాదని ఆగ్రహ వ్యక్తం చేశారు.యాసంగి సీజన్ విద్య రైతులు ఆరుతడి పంటలు వేయాలని ప్రభుత్వం జీవో అందించిందని దీనిపై రైతులకు నేటి వరకు అవగాహన కల్పించలేదని అధికారులపై మండిపడ్డారు.వచ్చే మండల సర్వసభ్య సమావేశానికి ప్రతి ఒక్క అధికారి హాజరుకావాలని స్థానిక ఎంపీడీవో రవీందర్ రావును మందలించారు.యాసంగి పంటలకు నీరు వచ్చేందుకు ఎస్సారెస్పీ అధికారులు చర్యలు తీసుకోవాలని,కోతుల బెరదను తగ్గించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా ప్రపోజల్ చేసినటువంటి పనులకు సంబంధించినటువంటి వివరాలను 48 గంటల్లో అందజేయాలని ఇట్టి పనులను జిల్లా కలెక్టర్ తో తానే స్వయంగా మాట్లాడి వెంటనే ఆన్లైన్ చేపిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.మిషన్ భగీరథ పథకం ద్వారా మండలంలోని అన్ని గ్రామాలలో పైపులైన్లు వేశారా అని ప్రశ్నించి,ఎందుకు లీకేజీలు వస్తున్నాయని మిషన్ భగీరథ అధికారులను మందలించారు.దీనిపై అధికారుల స్పందన సరిగా లేనందున ఆయా గ్రామాలలో త్రాగునీటికి సంబంధించినటువంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు.పలు గ్రామాలలో విద్యుత్ సమస్యలు పరిష్కరించడం కోసం విద్యుత్కు అంతరాయం కలిగితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది కరెంటు పోతుందని,ప్రజలలో అపోహాలు వెళ్లవెత్తుతున్నాయని ఇది సరైన పద్ధతి కాదని విద్యుత్ శాఖ అధికారులు గ్రామస్తులకు, రైతులకు ముందస్తుగా సమాచారాన్ని అందజేయాలన్నారు.అనంతరం సర్పంచుల పదవీకాలం పొడిగించాలని మేము చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు వెంటనే మంజూరు చేయాలని మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు ఎమ్మెల్యే మురళి నాయక్ కు వినతి పత్రం అందజేశారు.ఈ నేపథ్యంలో ఆయన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలు నిరాశ చెందవద్దని వివిధ గ్రామాలలో అభివృద్ధి పనులు చేసినటువంటి ప్రజాప్రతినిధులు అందరికీ కూడా బిల్లులు వస్తాయని,ప్రజా ప్రతినిధులు ఆందోళన చెందవద్దని బిల్లులు మంజూరుకై కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

### మా పదవి కాలాన్ని పొడిగించండి.. అధికారులంతా బి ఆర్ఎస్ వైపే... సబ్ స్టేషన్ తండ సర్పంచ్ గుగులోత్ వెంకన్న...

మండల సర్వసభ్య సమావేశానికి అధికారులు హాజరు కాకపోవడం ఏంటి అని సబ్ స్టేషన్ తండ సర్పంచ్ గుగులోతు వెంకన్న ఆగ్రహ వ్యక్తం చేశారు. మా బిల్లులు వచ్చేదాకా మా పదవిని పొడగించాలని ఐదేళ్లలో ఎన్నో ఇబ్బందులు పడ్డాం కానీ ప్రజలకు వివిధ రకాల సంక్షేమ పథకాలను అందించలేక పోయాము,ప్రభుత్వ భూములను కబ్జా చేశారు పింఛన్లను అందజేయలేదు అని నిలదీశారు...

## డీఎంఏగా బాధ్యతలు చేపట్టిన డి.దివ్యను కలిసిన తెలంగాణ మున్సిపల్ కమిషనర్స్ అసోసియేషన్ సభ్యులు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జనవరి 23/ అక్షరం న్యూస్ : డైరెక్టర్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ గా బాధ్యతలు చేపట్టిన డి.దివ్యను తెలంగాణ మునిసిపల్ కమీషనర్స్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు వారు డి.దివ్యకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కే.కృష్ణ మోహన్ రెడ్డి, ఎండీ సాబెర్ అలీ, బీ.శరత్ చంద్ర, పి. శ్రీధర్ ఇతర కమీషనర్లు పాల్గొన్నారు.

## నేడు హైదరాబాద్ కు ఏ.ఐ.సిసి అధ్యక్షుడు ఖర్గే

- ఖర్గే హైదరాబాద్ పర్యటనను జయప్రదం చేయాలి డీసీఎంఎస్ వైస్ చైర్మన్ :కొత్వాల



భద్రాద్రి జిల్లా/ పాల్వంచ /జనవరి.24/ అక్షరం న్యూస్బీ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే గురువారం హైదరాబాద్ వస్తున్న సందర్భంగా జరగనున్న పోలింగ్ బూత్ స్థాయి సమావేశంలో కార్యకర్తలందరు పాల్గొని జయప్రదం చేయాలనీ డీసీఎంఎస్ వైస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. బుధవారం పాల్వంచ లోని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు గత అసెంబ్లీ ఎన్నికల్లో క్రియాశీలంగా పనిచేసి, పార్టీ గెలుపు కోసం కృషి చేసిన కార్యకర్తలు హాజరుకావాలన్నారు. ఈ సమావేశంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఖర్గే దిశానిర్దేశం చేయనున్నారని కొత్వాల తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జాలే జానకిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు, నాయకులు బద్ది కిషోర్, అయితా గంగాధర్, బాలినేని నాగేశ్వరరావు, బత్తుల వెంకటేశ్వరావు, భట్టు మురళి, బాదార్ల జోషి, ఎస్.కె. చాంద్ పాషా, సూర్య కిరణ్, వజ్జల రాము, గంధం నర్సింహారావు, సామా జనార్ధన రెడ్డి, కొమ్మరాజు విజయ్, వీరు, అజ్మీరా రమేష్, గండు భరత్, పెటేటి నరేష్, కట్టా సోమయ్య, నాగిరెడ్డి, సామా వెంకటరెడ్డి, ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

## దొరిశెట్టి వెంకటయ్య చేసిన సేవ కార్యక్రమాలు ఎవరు చేయలేరు-ఆయన మాకు ఒక స్పూర్తి - కొప్పుల ఈశ్వర్



వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:– మండలంలోని వెల్గటూర్ రాజక్కపల్లి గ్రామాల పరిధిలోని దొరిశెట్టి వెంకటయ్య సతీమణి క్రీ"శే" శంకరమ్మ మరియు కుమారుడు సతీష్ జ్ఞాపకార్థం నిర్వహించిన ధర్మపురి నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగామాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ హాజరై మ్యాచ్ కు టాస్ వేసి ప్రారంభించి, క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ దొరిశెట్టి వెంకటయ్య తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు, అయన్ని మేము జయశంకర్ గా పిలుచుకుంటాము, వారు చేసిన సమాజ సేవ కార్యక్రమాలు ఎవరు చేయలేరు, ఇవ్వన్నీ అందరితో సాధ్యం కాదు, ఇలాంటి సేవలు చేయడానికి ఎంతో గొప్పగా మనసు ఉండాలి, దొరిశెట్టి వెంకటయ్య మాకు ఒక స్పూర్తి అని కొప్పుల ఈశ్వర్ అన్నారు.అంతే కాకుండా వారు హైస్కూల్ కు స్వంత స్థలం ఇచ్చారు, ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు వారి భార్య, కుమారుని పేరు మీద నిర్వహించారు.ఈ క్రికెట్ పోటీల్లో 60 టీం పాల్గొనగా,ఈ టోర్నమెంట్ లో గెలిచిన జుట్టు కు 50వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన జట్లుకు 25 వేలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కర్పూరి ఠాకూర్ కు భారతరత్న ఇవ్వడం గర్వంగా ఉంది..నాయి బ్రాహ్మణులు




గద్వాల్ జిల్లా/అయిజ మండలం/జనవరి24/అక్షరం న్యూస్:–మండల పరిధిలో బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాకూర్ కీ శతజయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రపతి ద్రౌపది ముర్మ గణతంత్ర దినోత్సవ సందర్భంగా 26 వ తేదీ న భారత రత్న అవార్డు ప్రకటించారు. ఆయన 2 సార్లు ముఖ్యమంత్రి గా పదవి బాధ్యతలు చేపట్టిన బడుగు బలహీన వర్గాలకు ఎంబీసీ వాళ్లకు కృషి చేసిన వ్యక్తిగా గొప్ప నాయకుడిగా పేరుగాంచాడు. ఆయన నాయి బ్రాహ్మణ కులస్తుల పుట్టినందుకు సిత జయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డు ఇచ్చినందుకు అయిజ కొత్త బస్టాండ్ నందు ఐజ నాయి బ్రాహ్మణ సంఘం తరఫున ఆయనకు నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అయిజ మండల అధ్యక్షుడు మహేష్,తాలూకా అధ్యక్షుడు గోవిందు,ఐజ పట్టణ ప్రధాన కార్యదర్శి రాజన్న,ఉపాధ్యక్షుడు సూర్య చంద్రుడు,నాగరాజు,జిల్లా ప్రచార కార్యదర్శి సోమశేఖర్,హరి,శివ, కుమార్,భూపతి,రవి, నవీన్,రంజిత్,మరియు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## అదనపు బస్సుల కోసం విద్యార్థులు రాస్తారోకో

- బిఆర్ఎస్ వి రాష్ట నాయకులు కంచర్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో ధర్నా



రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ జనవరి 24 (అక్షరం న్యూస్): అదనపు బస్సుల కోసం విద్యార్థులు సిరిసిల్ల పాత బస్టాండ్ లో భారత రాష్ట సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ అధ్వర్యంలో రాస్తా రోకో ధర్నా విద్యార్థులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా రవి గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు బస్సులు లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని గంటల కొద్దీ ఎదురు చూపులు చూస్తున్నారని దీని వల్ల విద్యార్థులు కొన్ని క్లాస్ లకు అటెండ్ కాలేక పోతున్నారని మండిపడ్డారు. విద్యార్థుల పరీక్ష సమయాలను దృష్టిలో పెట్టుకొని అదనంగా బస్సులు వేయాలని పలుమార్లు ఆర్టీసీ డిపో అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన స్పందించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటి కైనా విద్యార్థుల బంగారు భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకొని అదనంగా బస్సులు వేయాలని డిమాండ్ చేశారు. బస్సులు వేయని ఎడల విద్యార్థులతో కలిసి సిరిసిల్ల ఆర్టిసి డిపో ముట్టడించడానికి కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. అనంతరం ఆర్టీసీ అధికారులు దీనికి స్పందించి సరియైన సమయంలో బస్సులు నడిపిస్తమని హామీ ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్, నవీన్, నరేష్, జగన్, తిరుపతి అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## బీహార్ మాజీ సీఎం కర్పూరి ఠాకూర్ కు భారతరత్న

- హర్షం వ్యక్తం చేసిన యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, నాయకులు
- సోన్నాయి టెంకం శివరామకృష్ణ సోన్నాయి టెంకం ప్రేమ్ సాగర్



కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా జనవరి 24 అక్షరం న్యూస్: ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు సోషలిస్టు నేత, బీహార్ దివంగత మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాకూర్ కు దేశ అత్యున్నత పురస్కారమైన భారత రత్న వరించినందున రాష్ట్రపతి కార్యాలయం మంగళవారం నాడు ఈ మేరకు ఒక అధికార ప్రకట చేసినందున సందర్భంలో కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సోన్నాయి టెంకం శివరామకృష్ణ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు సోన్నాయి టెంకం ప్రేమ్ సాగర్ హర్షం వ్యక్తం చేశారు. కర్పూరి ఠాకూర్ శత జయంతి సందర్భంలో ఆయనకు దేశ అత్యున్నత రావడం మరింత ముదావహమని అన్నారు. దళిత వర్గాల అభ్యున్నతి పట్ల ఆయనకున్న చెక్కుచెర్ల దీక్ష సమసమాజాల స్థాపనకు చేసిన కృషి స్ఫూర్తిదాయకమని అన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నేతాజీ ప్రభుత్వ పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం

- నేడు అన్ని రంగాలలో బాలికలదే పైచేయి స్వర్ణలత లేనినా
- తల్లిదండ్రులు ఆడ మగ అనే తార తమ్యం లేకుండా సమానత్వాన్ని పాటించాలి మునిగడప పద్మ



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /జనవరి.24/ అక్షరం న్యూస్బీ కొత్తగూడెం విద్యా విభాగం కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని నేతాజీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలికల దినోత్సవం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు .బుధవారం స్థానిక నేతాజీ హై స్కూల్ నందు జరిగిన బాలికల దినోత్సవం ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ స్వర్ణలత లేనిన, పదో వార్డ్ కౌన్సిలర్ మునిగడప పద్మ మాట్లాడుతూ నేడు అన్ని రంగాలలో బాలికలదే పైచేయని, నేటి బాలికలే రేపటి మహిళల పాత్ర పోషిస్తారని అన్నారు. నేడు మహిళలలే అన్ని రంగాలలో కీలకపాత్ర పోషిస్తున్నారని వారు అన్నారు . భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్మ దేశంలోనే అత్యున్నత పీఠాన్ని అధిరోహించాలని బాలికలను చిన్నచూపు చూస్తే అత్యున్నత స్థానంలో మహిళలు ఉండే వారే నా అని వారన్నారు. తల్లిదండ్రులు ఆడ ,మగ అనే తారతమ్యం లేకుండా పిల్లలను చదివించి బాలికలను ప్రోత్సహించాలని వారు పేర్కొన్నారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడుల పట్ల అనేక చట్టాలు ఉన్నాయని ఆ చట్టాలను ఉపయోగించుకోవడంలో మహిళలు చైతన్యవంతం కావాలని ఇవాళ మహిళలకు చట్టసభల్లో 33% రిజర్వేషన్, ఆస్తిలో సమాన వాటా ఇలా అనేక చట్టాలు మహిళలకు రక్షణగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాలికల సంరక్షణ హక్కులు, ఆరోగ్యం ,విద్య ,పౌష్టికాహారం అమలు చేయబడుతున్నాయని విద్య సామాజిక ఎదుగుదల అంశాలపై శ్రద్ధ వహిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నేతాజీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ద్రౌపతి, జండర్ ఆఫీసర్ జహీదా, సూపర్వైజర్ సీత, అంగన్వాడీ టీచర్స్ సరోజ భూక్య శ్రీదేవి, రమాదేవి ,షహనాజ్ బేగం, రజిత వాని శ్రీ, నేతాజీ స్కూల్ టీచర్స్ సీత ,ఇందిర, బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ పై గెలిచిన అవిశ్వాస పరీక్ష ...

సూర్యాపేట/ నేరేడుచర్ల/జనవరి 23 అక్షరం న్యూస్

నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ పై ప్రవేశ పెట్టిన అవిశ్వాస పరీక్ష నెగ్గినట్లు హుజూర్నగర్ ఆర్ డి ఓ జగదీశ్వర్ రెడ్డి మంగళ వారం ప్రకటించాడు. అవిశ్వాస తీర్మానం అనంతరం ఆయన విలేకర్ల సమావేశం లో మాట్లాడారు. మొత్తం 16 మంది సభ్యులు ఉండగా జయబాబు, ఎక్స ఫిషియో సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, శేరి సుభాష్ రెడ్డి లు గైర్ హాజరయ్యారు. మిగిలిన 13 మంది హాజరు కాగా వారు అనుకూలంగా చేతులెత్తారు. దీంతో అవిశ్వాసం నెగ్గినట్లు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ కు పంపినట్లు తెలిపారు. తరువాత చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ఎన్నికల సంఘం కు కలెక్టర్ నివేదిక పంపిన తరువాత తేదీ ప్రకటిస్తామని తెలిపారు.



# ఆడపిల్లలు ఉన్నత విద్యను పొందితేనే హక్కులు సమానవత్వం సాధ్యం..

-ఎంపిపి కందగట్ల కళావతి-నరహరి.



వరంగల్ జిల్లా /సంగెం /జనవరి 24/అక్షరం న్యూస్.

బాలికలను ప్రోత్సహించడమే ప్రధాన లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సంగెం ఎంపిపి కందగట్ల కళావతి-నరహరి అన్నారు.బుధవారం జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకొన్నారు.అనంతరం 200 మంది ఆడపిల్లలకు పెన్నులు అందించారు.ఈ సందర్భంగా ఎంపిపి కళావతి మాట్లాడుతూ..ఆడపిల్లల హక్కుల గురించి చైతన్యం కల్పించడం,బాలిక విద్య ప్రాముఖ్యత,వారి ఆరోగ్యం,పోషణ పై అవగాహన పెంచడం వంటివి జాతీయ బాలికల దినోత్సవ లక్ష్యాలన్నారు.బాలికల అభివృద్ధి కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు పరుస్తున్నాయని వివరించారు.ఆడపిల్లలు ఉన్నత విద్యను పొందితేనే హక్కులు,సమానవత్వం సాధ్యమని,బాలికల సంరక్షణలో భాగంగా ప్రభుత్వం చైల్డ్ లైన్ ఆధ్వర్యంలో 1098ను ప్రవేశపెట్టిందని,బాలికలకు ఎటువంటి ఆపద ఏర్పడినా 1098,100కు సమాచారం అందిస్తే వెంటనే సంబంధిత సిబ్బంది సాయాన్ని,న్యాయాన్ని పొందవచ్చున్నారు.ఈ కార్యక్రమంలో కస్తూరిబా పాఠశాల ప్రత్యేకధికారిని నీలిమ,ఉపాధ్యాయుల బృందం,తదితరులు పాల్గొన్నారు.

# తాళం వేసి ఉన్న ఇళ్లలో దొంగతనం

దేశాయిపేట గ్రామంలో సంఘటనలి



రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/ జనవరి 24 (అక్షరం న్యూస్ )

తాళం వేసి ఉన్న రెండు ఇళ్లలో చోరీ జరిగిన సంఘటన గంభీరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, గంభీరావుపేట మండలం దేశాయిపేట గ్రామానికి చెందిన ఫిరంగి దేవలక్ష్మి తన ఇంటికి తాళం వేసి అదే అదే ఊరిలో వాళ్ళ అక్క ఇంటికి వెళ్లి పడుకుంది. తెల్లవారి వచ్చి చూసేసరికి తాళం పగలగొట్టి నాలుగు తులాల బంగారం ఎత్తుకెళ్లారు.అదే గ్రామానికి చెందిన జక్కుల బాలయ్య కుటుంబ సభ్యులు రాత్రి నర్మాల గ్రామంలోని వాళ్ళ సమీప బంధువు ఇంటికి వెళ్లారు. మరుసటి రోజు ఉదయం వచ్చేసరికి తాళం పగలగొట్టి 4000 రూపాయలు ఎత్తుకెళ్లారని బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తుచేస్తున్నారు.

# రాహుల్ గాంధీ పై అక్రమ కేసు ఎత్తివేయాలి గుండేటి ఐలయ్య యాదవ్



ఓదెల/ పెద్దపల్లి జనవరి 24

(అక్షరం న్యూస్). రాహుల్ గాంధీ జోదయాత్ర సందర్భంగా ఇస్లాం రాష్ట్రంలో జాతీయ విదంగా నడుస్తున్న జోదయాత్రను అడ్డుకొని అక్రమ కేసు పెట్టడం సరైన పద్ధతి కాదని వెంటనే కేసును ఎత్తు వేయాలని డిమాండ్ చేసిన కాంగ్రెస్ నాయకులు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ యాదవ్బుధవారం కొలనూరులో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాబోయే భారత ప్రధానమంత్రి రాహుల్ గాంధీ మణిపూర్ నుండి ఢిల్లీ వరకు ఈశాన్య రాష్ట్రాల నుండి నడుస్తున్న సందర్భంగా ఇస్లాం రాష్ట్రంలో శాంతియుతంగా నడుస్తున్న యాత్ర సందర్భంగా అక్కడికి రాష్ట్ర ముఖ్యమంత్రి రాహుల్ గాంధీకి ఈశాన్య రాష్ట్రాలు నుండినడుస్తున్న భారత్ జోదయాత్రకి ఎలాంటి ఆటంకాలు జరగ కుండా చూసుకోవలసిన బాధ్యత ఆ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రిది దాన్ని విశ్రమించి రాహుల్ గాంధీని అడ్డుకొని శాంతియుతంగా ఢిల్లీ వరకు యాత్ర కాలినడకన నడుచుకుంటూ సాగుతుంటే అక్రమ కేసు బనయించడం జరిగింది ఆ కేసును వెంటనే ఎత్తివేయాలి కాబోయే దేశ ప్రధాని ఆనాటి ఇందిరమ్మ రాజ్యాన్ని స్థాపించాలని బడుగు బలహీనత వర్గాల్లో ఆనందం కళ్ళనిండా చూడాలని జరుగుతున్న అన్యాయాలపై ప్రతి పేదవాడికి కడుపునిండా తిండి జీవన ఉపాధి అన్ని తీర్ల ఉన్న ఆనాడు కష్ట పరిస్థితుల్లో ఉన్న ఇందిరా గాంధీ గారు భారత దేశ ప్రజల అందరిని సుఖ సంతోషాలతో జీవించే విధంగా కృషి చేశారు సోనియా గాంధీ నాయకత్వంలో రాహుల్ గాంధీ యాత్ర చేసి భారతదేశంలోని ప్రభుత్వం తీసుకురావడం కోసం కృషి చేస్తున్నారు ఆయన కృషి మరువలేనిది ఇలాంటి కేసులు ఎన్ని పెట్టిన రాహుల్ గాంధీని ఏం చేయలేరు యాత్రను చూసి భారతదేశంలో ఉన్న పార్టీలన్నీ భయపడుతున్నాయి ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్పి రాజయ్యగౌడ్ కర్రలక్ష్మారెడ్డి,కనుకుంట్ల శ్రీనివాస్ గడ్డం బన్నీ,తదితరులు పాల్గొన్నారు

# 1000 రోజులుగా దాతల సహకారంతో సేవా కార్యక్రమాలు, అన్నార్తులకు అన్నదాన కార్యక్రమాలు...!

- వేములవాడలో విశిష్ట గుర్తింపు చాటుకున్న మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు.
- వెయ్యి రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా నేడు రాజన్న ఆలయం వద్ద 500 మందికి స్వీట్ల తో పాటు అన్నదాన కార్యక్రమం అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి డాక్టర్ పంతగాని శోభారాణి డాక్టర్ కల్లెపెల్లి అక్షిత.
- మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్.



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జనవరి - 24 (అక్షరం న్యూస్):

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతలు సహకారంతో నేటికి వెయ్యి రోజులుగా అన్నదాన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న క్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి చే కేక్ కట్ చేయించి రాజన్న ఆలయం వద్ద 500 మందికి అన్నదానం సీట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

మున్సిపల్ చైర్పర్సన్ మాధవి మాట్లాడుతూ ట్రస్టు ద్వారా గత కోవిడ్ నుండి అన్నదాన సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని ఇట్టి కార్యక్రమాలకు సహకారం అందిస్తున్న దాతలందరికీ, సేవాకార్యక్రమాల్లో పాల్గొంటున్న సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు అని అన్నారు.డాక్టర్ పంతగాని శోభారాణి, డాక్టర్ కల్లెపెల్లి అక్షత మాట్లాడుతూ.. ఇలాంటి అన్నదాన కార్యక్రమాలు మేము ఎక్కడ చూడలేదని, అన్నదానం అనేది ఒక గొప్ప కార్యమని ఇంత గొప్ప కార్యక్రమానికి మమ్మల్ని ఆహ్వానించినందుకు ట్రస్టు వారికి ఋణపడి ఉంటామని మావంతు సహాయ, సహకారాలు ఎల్లవేళలా వుంటాయని అన్నారు.

నేటి అన్నదాతలుగా నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, సిరి హాస్పిటల్ సిరిసిల్ల వాస్తవ్యులు పంతగాని శోభారాణి పెంచలయ్య దంపతులు, అమృత నర్సింగ్ హెూమ్ డాక్టర్. ముస్కు ఆనందరెడ్డి మల్లేశ్వరి దంపతులు, మారం ప్రశాంత్ సౌజన్య దంపతులు, రాపెల్లి లావణ్య శ్రీధర్ దంపతులు, తోట లహరి రాజేష్ దంపతులు, బ్రహ్మన్నగారి రమేష్ శర్మ రాధ దంపతులు, బ్రహ్మన్నగారి శ్రీనివాస్ శర్మ అరుణ దంపతులు, బీరెడ్డి ఆరోగ్యరెడ్డి విమలజ్యోతి దంపతులు, తోట రమేష్ కల్పన దంపతులు, ప్రతాప నటరాజు చందన దంపతులు, గుండ అశోక్ దంపతులు, భస్మాంగి బస్వరాజు విధ్యారాణి దంపతులు, పల్లెర్ల వసంత భూమయ్య దంపతులు, పల్లెర్ల భాగ్యలక్ష్మి భూపతి దంపతులు, నక్క నర్సవ్వ మరియూ వీరి కుటుంబ సభ్యులు, సిద్దిపేట వాస్తవ్యులు శివ్వ శ్రీలత శివకుమార్ దంపతులు, కూరగాయల కరుణాకర్ అనిత దంపతులు, సిరిసిల్ల వాస్తవ్యులు కూరపాటి రేఖ శ్రీధర్ దంపతులు,సిరిసిల్ల వాస్తవ్యులు అక్షిత కేరళ ఆయుర్వేదిక్ క్లినిక్ డాక్టర్. కల్లెపెల్లి అక్షత శ్రీధర్ దంపతులు, గుమ్మడి శ్రీనివాస్ రజిత దంపతులు, కాంచనపల్లి అనిత రఘురాజు దంపతులు, చెన్నమనేని సత్యనారాయణ రావు దంపతులు, గుంటి శ్రీనివాస్. వున్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయ మిత్రులు, ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, నేరెళ్ల తిరుమల గౌడ్, నగుబోతు రవీందర్, గొంగళ్ళ రవికుమార్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, బస్మంగి బసవరాజు తాళ్లపల్లి ప్రశాంత్, వొడ్యాల వేణు, ప్రతాప సంతోష్, ప్రతాప నటరాజు, కళా అశోక్, పొలాస రాజేందర్, గొండ ప్రసాద్, సగ్గు దేవరాజు, కొప్పుల హనుమాన్, గుండర్స్ మాధవ్, గొంగళ్ళ శ్రీదేవి, చల్ల సత్తయ్య, తోట లహరి, ప్రతాప చందన, వీరగోని ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నా కొడుకును కాపాడండి

- అపన్న హస్తం కోసం ఎదురుచూపు
- రోడ్డు ప్రమాదంలో వెన్నుపూసకు గాయాలు
- మూడు నెలలుగా మంచానికే పరిమితం
- వైద్య సాయం చేయాలని కోరుకుంటున్న కుటుంబీకులు

రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/జనవరి24 (అక్షరం న్యూస్)



మండలంలోని ముచ్చర్ల గ్రామానికి చెందిన బొనగిరి కృష్ణంరాజు నవంబర్ 2 రోజున కూలి పనికి వెళ్తూ మార్గ మధ్యంలో బైక్ అదుపు తప్పడంతో చెట్టుకు డీ కొట్టి తీవ్ర గాయాల పాలయ్యాడు. గాంధీ ఆసుపత్రికి తీసుకువెళ్లగా వెన్నుపూస,మెడకు రెండు ఆపరేషన్ లు చేసి ఇంటికి పంపించారు. ఆరోగ్యం మరింత క్షీణించడంతో బంధువుల వద్ద అప్పులు చేసి ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ సుమారుగా 5 లక్షల వరకు ఖర్చు చేసిన ఫలితం లేదని తెలిపారు. రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద కుటుంబం, కుటుంభానికి ఆసరాగా ఉండే ఇంటి పెద్ద మంచంకే పరిమితం కావడంతో కుటుంబ సభ్యులు అవేదనకు గురవుతున్నారు.

చేతిలో చిల్లిగవ్వ లేకపోవడంతో కృష్ణంరాజు పరిస్థితి మరింత దిగజారి రెండు కాళ్లకు, ఎడమ చేతికి స్పర్శ లేకుండా పోయింది. వైద్య కర్చుల నిమిత్తం ఆర్థికంగా సహాయం చేయాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. ఫోన్ పే నంబర్లు ఎడ్ల వెంకటేష్ 9502142538, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అకౌంట్ నంబర్ ఎస్ బీ 7077088181 ఐఎఫ్ఎస్ సీ కోడ్ (ఎస్బిఐ ఎన్ఓ ఆర్ఆర్ డీ సీ జీ బి) ద్వారా సహకారం అందించాలని కోరారు.

# వేములవాడ రాజన్న 7 రోజుల హుండీ ఆదాయం...!

- 1కోటి, 46లక్షల,79వేల,830 రూపాయలు.
- బంగారం...054గ్రాముల, 150 మిల్లి గ్రాములు.
- వెండి...009కిలోల,100గ్రాములు.



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జనవరి - 24 (అక్షరం న్యూస్):

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ లో సమ్మక్క సారక్క జాతర దృశ్య వేములవాడ ఆలయాని భారీగా భక్తులు బారులు తీరుతున్న దృశ్య ఏడు రోజులకి హుండీ లెక్కింపు నందు ఆలయానికి వచ్చిన ఆదాయం1కోటి,46లక్షల,79వేల,830 రూపాయలు.బంగారం...054గ్రాముల, 150 మిల్లి గ్రాములు.వెండి. ..009కిలోల, 100గ్రాములు. వచ్చిన ఆదాయం ఇట్టి కార్యక్రమంలో. కార్యనిర్వహణాధికారి శ్రీ కృష్ణ ప్రసాద్ మరియు సహహక కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు, ఆలయ ఉద్యోగులు, అవుట్సోర్సింగ్ ఉద్యోగులతో పాటు భ్రమరాంబిక సేవ సమితి వారు పాల్గొన్నారు ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్ ఆలయ సిబ్బంది ప్రకటనలో తెలిపారు.

## వనవాసి ఆధ్వర్యంలో ఆదివాసీలకు దుస్తులు పంపిణీ



**భద్రాద్రి కొత్తగూడెం చర్ల అక్షరం న్యూస్ జనవరి 24**: వనవాసి కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యాలయం ఆధ్వర్యంలో కొత్తగూడెం వాస్తవ్యులు శ్రీ శ్రీనివాస వస్త్రాలయం వారు అందించిన దుస్తులను చర్ల మండలం ఆనంద కాలనీ లోని 11 గిరిజన కుటుంబాలకు దుస్తులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘటన ప్రముఖ్ గొంది శోభన్ బాబు సహ కారదర్శి గోగికార్ రామలక్ష్మణ్ కొడిపెగుంపు అంగన్ వాడి టిచర్ జ్యోత్స్న చింతల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి ఒలంపియాడ్ పరీక్షలో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ



**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 24 (అక్షరం న్యూస్):** జాతీయ స్థాయిలో గత నెల డిసెంబర్ హన్మకొండ లో నిర్వహించిన కే ఏ టి (నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్) ఎల్కతుర్తి మండలం ఇందిరానగర్ గ్రామంలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను కనబరిచి ఉత్తమ ఫలితాలు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్. సురేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కే ఏ టి ఒలంపియాడ్ పరీక్షలో పాఠశాల నుండి ఐదుగురు విద్యార్థులు సాయి శ్రీనిధి, మన్వితే, సంజన, దర్శిని, సాన్వి, క్యాష్ ప్రైజ్,మెడల్, మెరిట్ సర్టిఫికేట్లు సాధించగా గణితం లో 35 మంది విద్యార్థులు, ఫిజిక్స్లో 12 మంది విద్యార్థులు, కెమిస్ట్రీలో 42 మంది విద్యార్థులు మొత్తం 89 మంది విద్యార్థులు కే ఏ టి లెవల్ -2 లో తమ ప్రతిభను చాటి మెడల్స్, మెరిట్ సర్టిఫికేట్స్ సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సురేష్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ఎం.శ్రీధర్,డైరెక్టర్ శ్రీ విద్య, ఏజిఎం రాంకీ, ఏ జెడ్ ఏ సి శ్రీహరి, డీన్ రాజు, సి - బ్యాచ్ ఇంచార్జీ శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయ బృందం, ఫలితాలను సాధించిన విద్యార్థులను అభినందించారు.

## అంజనీపుత్ర ఎస్టేట్స్ డైరీ,క్యాలెండర్ లాంఛనంగా ఆవిష్కరణ

- అంజనీపుత్ర చైర్మన్ గుర్రాల శ్రీధర్



**మంచిర్యాలబ్యూరో,జనవరి24,( అక్షరం న్యూస్):**నూతన సంవత్సరంలో ప్రజలందరికీ శుభం జరగాలని బుధవారం అంజనీపుత్ర రియల్ ఎస్టేట్స్ చైర్మన్ గుర్రాల శ్రీధర్,ఎండి పిల్లి రవి అన్నారు.ఆ క్రమంలో చూస్తే..అంజనీపుత్ర సంస్థ ఆధ్వర్యంలో 2024 ఏడాది యొక్క నూతన డైరీ, క్యాలెండర్లను ఆ రోజు గుర్రాల శ్రీధర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఆ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాలండర్లు దినచర్యను సూచిస్తాయని ఇవి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగేందుకు దోహదపడతాయన్నారు.ఆ క్యాలండర్లను బేస్ చేసుకుని చాలా మంది ప్రణాళికలు సిద్ధం చేసుకుంటారన్నారు.ఈ నూతన సంవత్సరంలో ప్రతీ ఒక్కరికీ శుభం జరగాలని ఆకాంక్షించారు అలాగే నూతన ఆవిష్కరణలు జరగాలని కోరారు.ఆ ఎస్టేట్స్ సంస్థ సేవలను విస్తృతంగా నిర్వహించాలన్నారు.ముఖ్యంగా ఉత్తర తెలంగాణ వ్యాప్తంగా అంజనీపుత్ర సంస్థ గుర్తింపు సాధించడం సంతోష దాయకమన్నారు.ఆ కార్యక్రమంలోఎగ్జిక్యూటవ్ డైరెక్టర్ లు ఎస్ కిషన్,జీ.సంతోష్,అంజనీపుత్ర సంస్థ డైరెక్టర్ లు, కస్టమర్లు,ప్రజలు పాల్గొన్నారు.

## మృత దేహాలకి పూలమాలవేసి నివాళి అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**వరంగల్ జిల్లా/నర్సంపేట డివిజన్ /జనవరి 24 అక్షరం న్యూస్:** కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ కత్తి వెంకటస్వామి తల్లి కీ!!శే!! కత్తి తిరుపతమ్మ,10వ వార్డుకు చెందిన కీ!!శే!! సకినాల కుమారస్వామి,లు అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహాలకి పూలమాల లు వేసి ప్రగాడ సానుభూతి తెలియజేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ తక్కలపల్లి రవీందర్ రావు నర్సంపేట పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్ వరంగల్ జిల్లా ఓబీసీ అధ్యక్షులు ఓర్సు తిరుపతి నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు పంబి వంశీ అధికార ప్రతినిధి గుంటి వీర ప్రకాష్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు లక్కాసు రమేష్, డిష్ బాబా, గిరగాని రమేష్, తుమ్మల పెల్లి సందీప్, రామగొని శ్రీనివాస్, పెద్దపెల్లి శ్రీనివాస్, దండం రతన్ కుమార్, జన్ను మురళి, అనిశెట్టి జీవన్ కుమార్, దేశి సాయి పటేల్ తదితరులు పాల్గొన్నారు

## పంచాయతీ కార్మికుడు కుటుంబానికి 10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

- సిపిఎం మండల కన్వీనర్ నిమ్మల వెంకన్న



**భద్రాద్రికొత్తగూడెం,పినపాక, జనవరి24(అక్షరంన్యూస్):** గుండాల మండలం సాయినపల్లి గ్రామపంచాయతీలో ట్రాక్టర్ ప్రమాదంలో పంచాయతీ పనులు నిర్వహిస్తూ మరణించిన డ్రైవర్ రామ్మూర్తి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి నిమ్మల వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. %గూఎప్త్రఅంప్త్రవని% ఆయన పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో మాట్లాడుతూ పంచాయతీ కార్మికుడి మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవడమే కాక 10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. కుటుంబంలో అర్హత కలిగి వారిని ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలన్నారు. కార్మికుల పక్షాన సిపిఎం పార్టీ అండగా ఉంటుందని, కార్మిక కుటుంబానికి న్యాయం జరగని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో నిరసనలు, ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు .

# దొంగలను పట్టుకున్న 1టౌన్ పోలీసులు

**గోదావరిఖని ప్రతినిధి పెద్దపల్లి జనవరి 24 అక్షరం న్యూస్:** గోదావరిఖని లక్ష్మీనగర్ లో బుధవారం స్కూటీ పైన అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను 1టౌన్ పోలీసులు పట్టుకొని వారిని చెక్ చేయగా వారి వద్ద నుండి 3తులాల ముద్ద బంగారం,ఒక స్కూటీ బైక్, స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగిందని గోదావరిఖని వన్ టౌన్ సిఐలు ప్రమోద్ రావు,ప్రసాద్ రావులు తెలిపారు.అనంతరం వారిని విచారించగా అసలు నిజం చెప్పారు.మేము కొన్ని ఇళ్లలో ఈజీ మని కోసం దొంగతలు చేస్తామని ఇవి కూడా దొంగతనం చేసిన సొమ్మె అని తెలిపారు అనంతరం వారిని రిమాండ్ చేసి జైలుకు పంపడం జరిగిందని తెలిపారు.

**దొంగల వివరాలు:**

1.ఐత వెంకటేష్ తండ్రి చెంద్రయ్య, 25 సం??లు కాకతీయ నగర్ గోదావరిఖని.

2.ఐత. రవళి భర్త వెంకటేష్,26.సం"కాకతీయ నగర్,గోదావరిఖని.

రికవరీ చేసిన సొత్తు

3తులాల ముద్ద బంగారం,

స్కూటీ ద్విచక్ర వాహనం,చాకచక్యంగా దొంగలను పట్టుకోవడంలో ప్రతిభ కనబర్చిన ఎస్సై సమ్మయ్య, క్రైమ్ పార్టీ కానిస్టేబుల్స్ గోపతి వెంకటేష్,తీట్ల శ్రీనివాస్,లను సీఐలు ప్రమోద్ రావు,ప్రసాద్ రావు అభినందించారు.



# ఎఆర్ఐ తల్లితండ్రులకు బాసటగా నిలుస్తాం..

- ప్రవాస పిల్లల సమస్యలపై తోడ్పాటు అందించడమే లక్ష్యం
- ప్రవాస(ఎన్.ఆర్.ఐ) రెడ్డి పేరెంట్స్




**మహబూబాబాద్, బ్యూరో అక్షరం న్యూస్ జనవరి 24 :** అనేక కష్టనష్టలు పడి విదేశాల్లో ఉన్నత చదువులకోసం వెళ్లిన పిల్లలతో పాటు వారి తల్లిదండ్రులు ఎదుర్కోనే సమస్యలను అధిగమించేందుకు అన్నివిధాలుగా అండగా ప్రవాసి (ఎన్.ఆర్.ఐ )రెడ్డి పేరెంట్స్ అసోసియేషన్ బాసటగా నిలుస్తుందని అసోసియేషన్ రాష్ట్ర అద్యక్షులు నూకల అంజివర్ధన్ రెడ్డి తెలిపారు. అసోసియేషన్ జిల్లా ప్రథమ సమావేశం పర్కాల శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో బుధవారం మానుకోటలోని పీ.ఎస్.ఆర్ కన్వెన్షన్ లో జరిగింది. జిల్లా నలుమూలల నుంచి ఎన్ఆర్ఐ పేరెంట్స్ హాజరైన సమావేశానికి అంజివర్ధన్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు . అనేకమంది రెడ్డి వర్గానికి చెందిన తల్లి తండ్రులు ఇక్కడ అమలవుతున్న రిజర్వేషన్ల మూలంగా ప్రభుత్వ ఉద్యోగాలు దొరకని నేపథ్యంలో కష్టాలకోర్చి, అప్పులుచేసి తమ పిల్లలను విదేశాల్లో ఉన్నత చదువుల కోసం పంపిస్తున్నారని తెలిపారు. అక్కడ ఉద్యోగ, ఉపాధి అవకాశాలకోసం అనేక ఇబ్బందులు పడుతుంటారన్నారు. పిల్లలు అందుబాటులో లేక ఒంటరిగా మానసిక అందోళన చెందుతూ కాలం గడుపుతున్న తరుణంలో అసోసియేషన్ పక్షనా అండగా నిలుస్తామని తెలిపారు. అలాగే అక్కడ పిల్లలు కూడా చదువులు, ఉద్యోగాలు, పార్ట్ టైం ఉపాధి, వీసాలు, కన్సల్టెంట్ తదితర సమస్యలపై కూడా అసొసియేషన్ బాసటగా చేయూత అందిస్తుందని పేర్కొన్నారు. అసోసియేషన్ లో సభ్యులుగా చేరాలని ఎన్ఆర్ఐల తల్లితండ్రులను కోరారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి కోయగూర వెంకటరంగారెడ్డి , కోశాధికారి పింగిళి వీరారెడ్డి, గౌరవ సలహాదారులు కుడా చైర్మెన్ మర్రి యాదవ రెడ్డి, బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, పురపాలక సంఘ చైర్మెన్ వైద్యులు పాల్వాయి రాంమోహన్ రెడ్డి , సీనియర్ ఎన్ ఆర్ ఐ మురళీధర్ రెడ్డి, రెంటాల కేశవ రెడ్డి, నూకల ఉషారెడ్డి, బొడిగం పద్మరెడ్డి, యాట రమణారెడ్డి , యాళ్ల పుష్పలత, పర్కాల హేమలత, సత్యనారాయణ రెడ్డి, రిటైర్డు తహసిల్దార్ పర్కాల శ్రీనివాస్ రెడ్డి , నూకల బాలకృష్ణారెడ్డి, గుండా మధు రెడ్డి, కాల్సాని బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా అడ్ హక్ కమిటీ ఎన్నుకున్నారు. మహబూబాబాద్ జిల్లా ఎన్ఆర్ ఐ రెడ్డి పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా అడ్ హక్ కమిటీని ప్రకటించారు. పర్కాల శ్రీనివాస్ రెడ్డి గౌరవసలహాదారులుగా కన్వీనర్లుగా పర్కాల రవీందర్ రెడ్డి, కో.కన్వీనర్లుగా డాక్టర్ పాల్వాయి సౌజన్య, నాయిని ఉమాదేవి, కృష్ణారెడ్డి, యాళ్ల మురళీధర్ రెడ్డి, ఎర్రంరెడ్డి సతీష్ రెడ్డి, దేవుడి మధుసూధన్ రెడ్డిలను ఎన్నుకున్నారు.

# నవ భారత నిర్మాణంలో యువత పాత్ర కీలకం...

- బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులు తిప్పర్తి నికేష్




**కరీంనగర్, తిమ్మాపూర్ జనవరి 23 (అక్షరం న్యూస్):** నవభారత నిర్మాణంలో యువత యొక్క పాత్ర చాలా కీలకమని కరీంనగర్ జిల్లా బీజేవైఎం కార్యదర్శి తిప్పర్తి నికేష్ కోరారు.యువ ఓటర్ల నమోదు కోసం రిజిస్ట్రేషన్ ల సందర్భంగా బుధవారం రామక్రిష్ణకాలనీ లో తిమ్మాపూర్ మండలంలోని పలు ఇంజనీరింగ్ కాలేజీల వద్ద బిజెవైఎం ఆధ్వర్యంలో ఓటర్ రిజిస్ట్రేషన్ క్యాంప్ కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తిప్పర్తి నికేష్ మాట్లాడుతూ యువ ఓటర్ల ను ఎక్కువ సంఖ్యలో నమోదు చేసి ఓటర్ల సంఖ్య ను పెంచాలని కోరారు.నూతన ఓటర్లతో ప్రజాస్వామ్య పరిరక్షణ, నిర్మాణం జరగాలనే ఆకాంక్షతో ఇట్టి కార్యక్రమం దేశవ్యాప్తంగా జరుగుతుందన్నారు.అలాగే ఈ 25 వ తేదీన ప్రధాని నరేంద్ర మోదీ నూతన ఓటర్లతో నమో నవ్ మత్ దాత అనే కార్యక్రమ సమ్మేళనం నిర్వహించనున్నారని పేర్కొన్నారు.వర్చువల్ గా జరుగబోయే ఈ సమావేశం లో యువత అధిక సంఖ్యలో పాల్గొని, నరేంద్ర మోడీ యొక్క విజన్ లో ప్రతీ ఒక్కరూ పంచుకోవాలని కోరారు.నరేంద్ర మోడీ ప్రధాని కాకముందు రాకముందు 75 లక్షల ఉద్యోగాలు ఉంటే మోడీ సర్కార్ వొచ్చాక 1.5 కోట్ల ఉద్యోగాలోచ్చాయని, స్టాండప్ ఇండియా, స్టార్టప్ ఇండియా, ఐయిమ్స్, ఐఐటీ ల యొక్క సంఖ్య పెరిగి దేశం అభివృద్ధి పదంలో దూసుకుపోతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి యువత 72800-72800 నెంబర్ కు మిస్డ్ కాల్ ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, బీజేవైఎం తిమ్మాపూర్ అధ్యక్షులు గడ్డం.అరుణ్, ఈస్ట్ జోన్ బీజేవైఎం అధ్యక్షుడు సతీష్, మండల ప్రధాన కార్యదర్శి రేగుల శ్రీనివాస్, ప్రదీప్, దుర్సెట్టి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్‌టియుసిలో చేరిన వివిధ యూనియన్ల కాంట్రాక్ట్ కార్మికులు

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 24/అక్షరం న్యూస్:** ఐఎన్టీయూసీ సంఘటిత అసంఘటిత కార్మిక నాయకులు కిరణ్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఐఎన్‌టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వం పై నమ్మకంతో ఆర్ జి-3 లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వివిధ యూనియన్ల నుండి దాదాపు 30 మంది కాంట్రాక్ట్ కార్మికులు ఐ ఎన్‌టియుసిలో చేరారు.వారిని సాదరంగా కండువా కప్పి యూనియన్ లోకి ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహ రెడ్డి ,సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి,అసంగటిత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డేపల్లి దాస్,ఆర్ జి-3 వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి,సెంట్రల్ క్యాంపెనింగ్ ఇంఛార్జి వికాస్ కుమార్ యాదవ్,సెంట్రల్ సెక్రెటరీ పోచయ్య,ఉడుత శంకర్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







## ఛత్తీస్ ఘడ్ సరిహద్దు క్యాంపులను సందర్శించిన ఎస్పీ రోహిత్ రాజ్



**భద్రాద్రి కొత్తగూడెం చర్ల అక్షరం న్యూస్ జనవరి 24:** తెలంగాణ- ఛత్తీస్ ఘడ్ రాష్ట్రాల సరిహద్దు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన చెన్నాపురం ధర్మారం సీఆర్పీఎఫ్ క్యాంపు లను బుధవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ సందర్శించారు.అక్కడ అధికారులను సరిహద్దు ఏజెన్సీ గ్రామాల ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.ఇటీవల నిషేధిత సిపిఐ మావోయిస్టులు దాడికి పాల్పడిన ధర్మారం క్యాంపు ను సందర్శించారు.ఘటన స్థలాన్ని పరిశీలించి అక్కడ ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.మావోయిస్టుల దాడిని పోరాట పటిమతో ఎదుర్కొని వారి కుట్రను భగ్నం చేసిన సీఆర్పీఎఫ్ అధికారులను సిబ్బందిని ప్రశంసించారు. క్యాంపు ల నందు విధులు నిర్వహిస్తున్న అధికారులు సిబ్బందిలో మనోధైర్యాన్ని నింపాలని ఆయన అధికారులకు సూచించారు.

## జిల్లా కలెక్టర్‌చే సన్మానం



**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 24(అక్షరం న్యూస్):** మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో జాతీయ సాంకేతిక సంస్థ (నిట్) ఆడిటోరియంలో బుధవారం జాతీయ బాలిక దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కాగా భీమదేవరపల్లి మండలానికి చెందిన వంగర ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తగా పనిచేస్తున్న శ్యాగంటి శ్యామల, భరతమాత మండల సమైక్య కార్యదర్శి అంబాల శోభ లను హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ శాలువాతో సత్కరించారు. బాలికల ఆరోగ్య సంరక్షణ, సాధికారిత కోసం కృషి చేసినందుకు గాను వీరిని సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.

## ట్రాన్స్పోర్ట్ కానిస్టేబుల్స్, హెడ్ కానిస్టేబుల్స్ కొత్త సంఘం ఎన్నిక ..



**ఖమ్మం/ తల్లాడ జనవరి 24 (అక్షరంన్యూస్):** రాష్ట్ర రవాణా శాఖ కాని స్టేబుల్స్, హెడ్ కానిస్టేబుల్స్ సంఘం కొత్త కార్య వర్గం ఏర్పడింది. నాగోల్ లోని రవాణా శాఖ డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్ నందు జరిగిన ఎన్నికల్లో సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గా తల్లాడ కు చెందిన దుర్గం నవీన్ కుమార్ ను ఏకగ్రీవంగా సభ్యులు ఎన్ను కున్నారు. ఎన్నికల అధికారిగా మేడ్చల్ జిల్లా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డి ప్రదీప్ రామకృష్ణ, రిటైర్డ్ ఏవో ముంతాజ్ వ్యవహరించారు. కొత్తగా ఎన్ని కైన సంయుక్త కార్యదర్శి నవీన్ మాట్లాడుతూ... రవాణా శాఖ కానిస్టేబుల్స్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా నవీన్ ను మంత్రి పొంగులేటి మరియు సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి శుభాకాంక్షలు తెలియచేశారు.

## మంత్రి పొంగులేటి నివాసానికి దీపాదాస్ మున్షీ..



**ఖమ్మం/ తల్లాడ జనవరి 24 (అక్షరంన్యూస్)** హైదరాబాద్ : తెలంగాణ కాంగ్రెస్ ఇన్ చార్జ్ దీపాదాస్ మున్షీ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నివాసానికి బుధవారం ఉదయం వెళ్లి మర్యాద పూర్వకంగా కలిశారు. మంత్రి ఆహ్వానం మేరకు మున్షీ వారి నివాసానికి వెళ్లారు. ఇంటికి వచ్చిన దీపాదాస్ మున్షీని అతిథి మర్యాదలతో పొంగులేటి సత్కరించారు. ఈ సందర్భంగా వారిద్దరి మధ్య రాబోవు పార్లమెంట్ ఎన్నికలు తదితర రాజకీయ అంశాలపై ప్రస్తావన జరిగినట్లు తెలుస్తోంది.

## హెల్మెట్ ధరిస్తే ప్రాణాలు సురక్షితం

**- అయిజ ఎస్సై నరేష్ కుమార్**

**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/జనవరి24/అక్షరం న్యూస్:** మండల పరిధిలో జిల్లా ఎస్పీ ఆదేశాల అనుసారంగా జాతీయ రహదారి భద్రత వారోత్సవాల సందర్భంగా అయిజ పోలీస్ స్టేషన్ పరిధిలోని అయ్యప్ప స్వామి దేవాలయం నందు అంతరాష్ట్ర రహదారుపై రోడ్డు భద్రత నియమాలు పాటిస్తున్న వారికి గులాబీ పువ్వులతో అభినందిస్తున్న అయిజ ఎస్ఐ నరేష్ కుమార్. అలాగే రోడ్డు భద్రత నియమాలు పాటించని వారికి రోడ్డు భద్రత గురించి కౌన్సిలింగ్ చేయడం జరిగినది. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు నిబంధనలు పాటించి రోడ్లపై జరుగు ప్రమాదాలను అరికట్టాలని అయిజ ఎస్ఐ నరేష్ కుమార్ ప్రజలకు సూచించడం జరిగినది. కావున ప్రతి ఒక్కరూ తమ బైకులపై ప్రయాణం చేసేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించవలెను అలాగే కార్లలో ప్రయాణం చేసేవారు సీట్ బెల్ట్ తప్పకుండా వలెనని చెప్పడం జరిగినది. ప్రతి ఒక్క వ్యక్తి తమ ప్రయాణాలను రోడ్డు భద్రత నియమాల్ని పాటించి గమ్యస్థానాలను చేరుకోగలరని సూచించినారు. ఇట్టి కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ జయన్న,కానిస్టేబుల్ కృష్ణ జగదీష్ గౌడ్ పాల్గొన్నారు..



# రామగుండం కార్పొరేషన్ ఆటో డ్రైవర్స్ ఓనర్స్ యూనియన్ కార్యవర్గం ఏకగ్రీవం

**- అధ్యక్షునిగా బషీద్ పాష ప్రధాన కార్యదర్శి కండే కృష్ణ**

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 24/అక్షరం న్యూస్:** గోదావరిఖని దుర్గా నగర్ లోని లక్ష్మీప్రసన్న మిని ఫంక్షన్ హాల్ లో బుధవారం రామగుండంకార్పొరేషన్ ఆటో డ్రైవర్స్,ఓనర్స్ యూనియన్ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో 30 అడ్డాలకు చెందిన అధ్యక్షులు,కార్యదర్శులు పాల్గొన్నారు. గత ఐదు సంవత్సరాల నుంచి ఎలాంటి ఎన్నికలు లేకుండా గత అసోసియేషన్ సభ్యులు ఇష్టారీతిన వ్యవహరించడం, ఎవరికి తెలియకుండా వారికి వారే ఎన్నికలు ప్రకటించడం,వారి అనునాయులతోనే నామినేషన్లు వేయించడం,తద్వారా వారికి సంబంధించిన సభ్యులను ఎన్నుకొని మరల గతంలో లాగే కొనసాగించాలని చూస్తున్న నేపథ్యాన్ని వ్యతిరేకిస్తూ తామందరం ఆ ఎన్నికలనుబహిష్కరిస్తూ దాదాపు 30 అడ్డాలకు సంబంధించిన అధ్యక్ష, కార్యదర్శులు సమావేశానికి హాజరు కావడం జరిగింది.అందరి అభిప్రాయం మేరకు అందరి సమక్షంలో రామగుండం కార్పొరేషన్ నూతన వర్కింగ్ ప్రెసిడెంట్,ప్రధాన కార్యదర్శిలను ఎన్నుకోవడం జరిగింది.రామమగుండం కార్పొరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎస్ కె బాసిద్ పాషా ని,ప్రధాన కార్యదర్శి గా కండె కృష్ణ ని అధికార ప్రతినిధిగా మణి ని ఎన్నుకోవడం జరిగింది.అంతేకాకుండా అన్ని అడ్డాల నుంచి ముఖ్యమైన నాయకులను తీసుకుని పూర్తి కమిటీని త్వరలోనే ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఉప్పులేటి పర్వతాలు ఆధ్వర్యంలో జరిగిన ఈ



సమావేశంలో నాయకులు కాల్వ లింగస్వామి, బొంతల రాజేష్,మహంకాళి స్వామి,దీటి బాలరాజు, గట్ల రమేష్, ముస్తాఫా,మడిపెల్లి మల్లేష్, గోగుల రవీందర్రెడ్డి, పూజారి సాయిలు, గట్టయ్య, ఎస్ మోహన్, ఎండీ అన్ను, మధు, దామెర శ్రీనివాస్, శ్యామలరవి, భూపెల్లి దాస్, సంగె కుమార్, శ్రీపతి మొగిలి, మారెం రాంమూర్తి, జనగామ కృష్ణ, విశ్వనాథ్, సత్యనారాయణ, అల్లం రవీందర్ గౌడ్, ఎండీ రహీం, కడారి శ్రీధర్, ఆసంపల్లి తిరుపతి, పూజారి రవిగౌడ్, కుమార్, పొట్ల శ్రీనివాస్, బియ్యాన వేణు, బైరి సమ్మయ్య, శివరాత్రి రాజేందర్, ఆరెపల్లి సంపత్, బైరి సదానందం, అడప వెంకటేష్, నూనె అంజయ్య, కొండపర్తి శ్రీనివాస్, ఎండీ గౌస్, బాదె సంపత్, సూర సమ్మయ్య, అధిక సంఖ్యలో ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# రోడ్లు ఏర్పాటు చేయాలని సుమారు రూ.25 కోట్లలతో ప్రతిపాదనలు..

**- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ వినతి పత్రం...**

**జ్యోతి నగర్ జనవరి 24 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:** రామగుండం నియోజకవర్గం అభివృద్దే లక్ష్యమని, నమ్మకంతో గెలిపించిన ప్రజలకు నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడానికి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ కృషి చేస్తున్నారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్ లో రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారికి కలసి వినతి పత్రాన్ని ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ మాట్లాడుతూ... ఎల్కలపల్లి నుంచి కన్నాల, కుక్కలగూడూరు నుంచి తక్కలపల్లి, రామగుండం నుంచి రైల్వే స్టేషన్, పోట్యాల నుంచి మద్రిపల్లి, కుక్కలగూడూరు నుంచి ఈసంపేట, ఎంపిడివో కార్యాలయం నుండి రామగుండం, పెద్దంపేట వరకు సుమారు 25 కోట్ల రూపాయలతో అంతర్గం, పాలకుర్తి, రామగుండంకు సంబంధించిన ఆర్ అండ్ బి రోడ్లను నిర్మించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి విజ్ఞప్తి చేయగా దీనికి ఆయన సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో రామగుండం నియోజకవర్గంలో ఆర్ అండ్ బి రోడ్లను పూర్తి స్థాయిలో చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఎన్నికల సమయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏలా అయితే ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారో అలాగే రామగుండం నియోజకవర్గం లో కూడా ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం నియోజకవర్గం అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇప్పటికే రామగుండం కార్పొరేషన్ కు ప్రత్యేక నిధులు



కేటాయించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కోరడం జరిగిందన్నారు. పూర్తిస్థాయిలో రామగుండం నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటు అందించడంతో పాటు యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం ప్రభుత్వంతో చర్చిస్తామన్నారు. రామగుండం నియోజకవర్గంలో ఆర్ అండ్ బి రోడ్లతో సుందరీకరణగా మారుతుందన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గానికి ఇతర శాఖలకు సంబంధించిన నిధులు మంజూరు చేయించి నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తామన్నారు.

# రామగుండంని వెలుగుల గుండంగా మారుస్తా...

**- 800 మెగావాట్ల విద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి**
**- స్థానిక యువతకు పూర్తి స్థాయిలో ఉద్యోగ అవకాశాలు... ఎమ్మెల్యే మక్కాన్సింగ్**

**జ్యోతి నగర్ జనవరి 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** టీఎస్ జెన్కో పవర్ హౌస్ విస్తరణ పనుల గురించి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సయ్యద్ అలీ మూర్తుజా రిజ్వి ని రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ బుధవారం కలిశారు. రామగుండానికి పూర్వ వైభవం రావాలంటే బి పవర్ హౌస్ ని 800 మెగావాట్లతో విస్తరించాలి- రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ విజ్ఞప్తి చేశారు. మంచెస్టర్ ఆఫ్ ఇండియాగా పేరు గాంచిన రామగుండం నియోజకవర్గంలో నూతనంగా నిర్మించే 800 మెగావాట్ల విద్యుత్ కేంద్రంతో నియోజక వర్గంలోని ఎంతో మంది యువతి. యువకులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ గారు అన్నారు. మళ్లీ రామగుండం పారిశ్రామిక ప్రాంతం చీకటి మయంగా మారకుండా ఉండాలంటే ప్రస్తుతం పాత పద్ద 62.5 మెగా వాట్లతో ఉన్న టీఎస్ జెన్కో విద్యుత్ కేంద్రాన్ని 800 మెగా వాట్లతో విస్తరణ ప్రారంభ పనులు మొదలు పెట్టాలని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కన్ సింగ్ గారు టీఎస్ జెన్కో చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సయ్యద్ అలీ మూర్తుజా రిజ్వి ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం విస్తరణ పనులు ప్రారంభించాలని వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కన్ సింగ్ గారు మాట్లాడుతూ... రామగుండం నియోజకవర్గంలో పాత పద్ద 62.5 మెగా వాట్లతో ఉన్న టీఎస్ జెన్కో విద్యుత్ కేంద్రాన్ని 800 మెగావాట్లతో విస్తరణ చేయడానికి రామగుండంలో సహజ వనరులన్నీ ఉన్నాయని బొగ్గు నీరు భూమి లాంటి సౌకర్యాలు స్థానికంగానే అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రామగుండంలో విద్యుత్ కేంద్రం విస్తరణ పనులు చేపట్టినట్లయితే అందులో పని చేస్తున్న ఉద్యోగులకు భరోసాగా ఉంటుందని అన్నారు. అలాగే నియోజకవర్గంలోని ఎంతోమంది



నిరుద్యోగ యువతకు, స్థానికులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. విస్తరణ పనులకు కావలసిన అనుమతులు అలాగే అన్ని రకాల సహాయ సహకారాలు గాని పూర్తిస్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. విద్యుత్ కేంద్రాన్ని విస్తీర్ణం చేయాడం వల్ల నియోజకవర్గ ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. దీంతో రామగుండం వెలుగుల కేంద్రంగా విరజిల్లుతుందన్నారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అసిఫా ఉన్నారు.

# మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 253 మందిపై కేసులు..

**- నెంబర్ ప్లేట్ లేని, సైలెన్సర్లను మార్చి న్యూసెన్స్ క్రియేట్ చేసే వాహనాలపై కేసులు...**
**- గత ఏడాదిలో డ్రంకెన్ డ్రైవ్ లో నమోదైన 6309 కేసుల్లో జరిమానా విధించిన న్యాయస్థానం...**
**- డ్రంకెన్ డ్రైవ్ లో మొదటిసారి పట్టుబడితే కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్...**
**- ట్రాఫిక్ ఏసీపీ సారంగపాణి**

**ఖమ్మం/తల్లాడ జనవరి 24 (అక్షరంన్యూస్):** మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారిపై కేసులను నమోదు చేయడంతో పాటు న్యాయస్థానంలో జరిమానా/శిక్షలు పడేలా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారని ట్రాఫిక్ ఏసీపీ సారంగపాణి తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల నగరంలో ప్రతిరోజు నగరంలో స్పెషల్ డ్రైవ్ ద్వారా సైలెన్సర్లను మార్చి న్యూసెన్స్ క్రియేట్ చేసే వారితో పాటు లైసెన్సు, నెంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్న వాహనాలపై కేసులు నమోదు. అదేవిధంగా డ్రంకెన్ డ్రైవ్స్ తనిఖీలు చేపడుతునట్లు తెలిపారు. ఈ ఏడాది జనవరి నెలలో చేపట్టిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలో 253 మంది మద్యం మత్తులో పట్టుబడినట్లు తెలిపారు. డ్రంకెన్ డ్రైవ్ లో మొదటిసారి పట్టుబడితే కౌన్సెలింగ్ ఇచ్చి, కోర్టుకు సబ్మిట్ చేస్తున్నామని, తరచూ పట్టుబడితే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయాలని ఆర్టీఏ ఆఫీసర్లకు లెటర్ పెడుతున్నామని తెలిపారు.

గత ఏడాది ఖమ్మం కమిషనరేట్ పరిధిలో నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలలో 6309 మంది వాహనదారులపై కేసులను నమోదు చేశారని. వీరిపై అభియోగాలు మోపి చార్జిషీటు దాఖలు చేయడంతో వాహనదారులకు రూ..33,51,890/- జరిమానా శిక్షను విధించినట్లు తెలిపారు. వాహనదారులు మద్యం తాగి వాహనం నడిపి ఏదైనా జరగరానిది జరిగితే ఆ తర్వాత కుటుంబ సభ్యులు ఎలా బాధపడతారో తెలిపేలా సిద్ధం చేసిన వీడియోలను స్క్రీన్ పై చూపిస్తున్నామని, పిల్లలు అనాథలుగా మారడం, యాక్సిడెంట్స్ జరిగితే కుటుంబాలు వీధిపాలు కావడం వంటి వీడియోలు చూపడంతో పాటు బుధవారం, శనివారం కౌన్సెలింగ్ ఇస్తున్నామని తెలిపారు. చివరకు మళ్లీ డ్రంకెన్ డ్రైవ్




చేయబోమని వాళ్లతో ప్రమాణం చేయిస్తున్నామని, కౌన్సెలింగ్ తర్వాత వాళ్లను కోర్టులో ప్రొడ్యూస్ చేస్తున్నట్లు తెలిపారు. ఒకసారి తప్పు చేసిన వాళ్లు మళ్లీ పొరపాటు చేయకుండా మార్పు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నామని, సత్ఫలితాలు వస్తున్నాయని అన్నారు. డ్రంకెన్ డ్రైవింగ్ కేసులలో పట్టుబడి శిక్ష ఖరారైన వాహనదారులకు ప్రభుత్వ ఉద్యోగాలు, వీసాలు, పాసుపోర్టు అంశాల్లో ఇబ్బందులు తలెత్తుతాయని ట్రాఫిక్ ఏసీపీ తెలిపారు. అయితే గత ఏడాదిలో 10 నుంచి 15 మంది మాత్రమే రెండోసారి తాగి వాహనాలను నడుపుతూ పట్టుబడ్డరని, ఈ పర్సెంటేజీని కూడా తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు.

# ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం కాంగ్రెస్...!

- ఉద్యోగుల సమస్యల పట్ల సానుకూలంగా ప్రభుత్వం
- ఆది శ్రీనివాస్, ప్రభుత్వ విప్

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జనవరి - 24 (అక్షరం న్యూస్):** వేములవాడ లో ప్రభుత్వ విప్ మరియు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ వారి స్వగృహ ప్రాంగణంలో చేయడం జరిగింది . ఈ సందర్బంగా శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ " ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం కాంగ్రెస్ అని, ప్రభుత్వము ఉపాధ్యాయ సమస్యల పట్ల సానుకూలంగా ఉందని , ఉపాధ్యాయుల బదిలీలు , పదోన్నతులు వేసవిలో జరుపే యోచనలో ప్రభుత్వం ఉందని, ప్రభుత్వము ఉపాధ్యాయుల సమస్యల పట్ల చిత్తశుద్ధితో ఉందని , 317 జీవో ద్వారా నష్టపోయిన ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం కృషి చేస్తుందని, వచ్చే విద్యా సంవత్సరంలో విద్యా వాలంటీర్లను ,అలాగే 15వేల పైగా ఉపాధ్యాయ పోస్టులను డీఎస్సీ ద్వారా నియమిస్తామని " తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో బి సి టీ ఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లమ్మ లక్ష్మణ్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు విక్కుర్తి లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షులు పులి రామ్ గోపాల్ గౌడ్ , జిల్లా సంఘ బాధ్యులు తాటికొండ కృష్ణ హరి ,ఈగ శ్రీనివాస్ , కందుకూరి దేవదాస్, వీరగోని చైతన్య ,వనపర్తి మల్లేశం, వంగ పరుశురాం ,లక్ష్మీనారాయణ మరియు మండల నోడల్ ఆఫీసర్ లోనికి కిషన్ పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలకు సంసిద్ధులు కావాలి...

- ప్రతి కార్యకర్త ప్రజా క్షేత్రంలో నిలవాలి...
- పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు తధ్యం..
- కార్యకర్తలకు అండగా ఉంటా...
- పార్లమెంట్ సమావేశాల్లో పెండింగ్ నిధులు, ప్రాజెక్టులపై కేంద్రాన్ని నిలదీస్తా..
- ఖమ్మం క్యాంప్ కార్యాలయంలో
- పార్టీ ప్రజా ప్రతినిధులు, ప్రజలతో మమేకమై
- సమస్యలపై వినతులు స్వీకరించి , సంబంధిత అధికారులతో మాట్లాడి, సమస్యలు పరిష్కరించిన... ఎంపీ నామ నాగేశ్వరరావు

**ఖమ్మం/ తల్లాడ జనవరి 24 (అక్షరంన్యూస్):** పార్లమెంట్ ఎన్నికలనేపథ్యంలో ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో నిలిచి బీఆర్ఎస్ పార్టీ విజయా నికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం పార్లమెంట్ స్థానం నుంచి బిఆర్ఎస్ అత్యధిక మెజార్టీతో గెలవడం తధ్యమని ఆ పార్టీ లోక్ సభ పక్ష నాయకులు , ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు స్పష్టం చేశారు బుధవారం ఖమ్మం జిల్లా పర్యటనలో ఉన్న ఎంపీ నామ ఉదయం నుంచి ఖమ్మంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండి పార్టీ ప్రజా ప్రతినిధుల నుంచి , ప్రజల నుంచి ,వివిధ వర్గాల నుంచి వినతులు స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేశారు. ఈ సందర్భంగా ఎంపీ నామా మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో నేపథ్యంలో ప్రతి కార్యకర్త సంసిద్ధులై ఉండాలన్నారు. పార్లమెంటు నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందు బాటులో ఉంటూ వారికి ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ అండగా ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు .రానున్న పార్లమెంటు సమావేశాల్లో రాష్ట్రానికి సంబంధించిన పెండింగ్ నిధులు, పెండింగ్ ప్రాజెక్టులు ఇతర సమస్యల మీద పెద్ద ఎత్తున కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీస్తాం అని చెప్పారు గురువారం జరిగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దిశా కమిటీ సమావేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న



సమస్యలను ప్రస్తావించి సంబంధిత అధి కారులతో మాట్లాడి, వాటి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని నామ చెప్పారు. అతి త్వరలో పార్లమెంటు నియోజక వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో పర్యటించి పార్టీ నాయకులను, కార్యకర్తలను ,అభిమానులు శ్రేయోభిలాషులను కలుస్తానని చెప్పారు. ఈ సందర్భంగా తన దృష్టికి పార్టీ ప్రజా ప్రతినిధులు ,ప్రజలు తన దృష్టికితీసుకొచ్చిన సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేశారు ఎంపీ నామ. ఎంపీ నామా ను కలిసిన వారిలో ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని ఖమ్మం, పాలేరు ,మధిర, వైరా, సత్తుపల్లి, కొత్తగూడెం నియోజక వర్గాల నుంచి పార్టీ ప్రజాప్రతినిధులు ,ఎంపీపీలు , నాయకులు,కార్యకర్తలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో వైరా మాజీ ఎమ్మెల్యే రాములునాయక్ తో పాటు వివిధ మండలాల పార్టీ నాయకులు తాళ్లూరి జీవన్, దండా పుల్లయ్య ,బెల్లం వేణుగోపాల్ ,బాణాల వెంకటేశ్వరరావు , టీఏసీ సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్, పోట్ల శ్రీను , చిరంజీవి , చెరుకుమల్లి రవి, మాలోత్ శకుంతల, కిషోర్ ,బోయినపల్లి సుధాకర్ ,వాజేపల్లి లక్ష్మారెడ్డి ,చేబ్రోలు మల్లికార్జునరావు, పె%శ%ట్యాల పుల్లయ్య ,బోజెడ్ల రామ్మోహన్ రావు ,ఏలూరి శ్రీనివాసరావు , సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్ , వివిధ గ్రామాల సర్పంచులు, తదితరులు పాల్గొని నామతో వివిధ సమస్యలపై చర్చించారు .

# రోడ్డు భద్రత సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 24/అక్షరం న్యూస్:** రోడ్డు భద్రత నియమాలు సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని మోటార్ వెహికల్ ఇన్స్ పెక్టర్ విక్రమ్ పట్టణ ఎస్ఐ సిహెచ్ గణేష్ లు అన్నారు పట్టణ కేంద్రంలోని కృష్ణవేణి పాఠశాలలో బుధవారం పోలీసు శాఖ ఆ ధ్వర్యంలో రోడ్డు భద్రత సైబర్ నేరాల పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వ హించారు ఈ సందర్భంగా మోటార్ వెహి కల్ ఇన్స్పెక్టర్ విక్రమ్ విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు రోడ్డు భద్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటిం చాల్సిన మెలకువలు సూచించారు ద్విచక్ర వాహనంపై ప్రయాణించేటప్పుడు తప్పనిస రిగా హెల్మెట్ ధరించాలని కారులో ప్రయా ణించేటప్పుడు సీట్ బెల్ట్ ధరించాలని అ న్నారు సిగ్నల్స్ నియమాలు తప్పకుండా పాటించాలని వీటి ద్వారా వీలైనంతవరకు ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు పట్టణ ఎస్ఐ సిహెచ్ గణేష్ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమ త్తంగా ఉండాలని అన్నారు విద్యార్థినులు సెల్ఫోన్లకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో చదివి తల్లిదండ్రుల కలలు సాకారం చేయా లని సూచించారు ఇటీవల కాలంలో మహి ళలు పిల్లలను టార్గెట్ చేస్తూ సైబర్ నేరా లు పెరుగుతున్నాయని ఇంటర్నెట్ ను పరి మితికి మించి వాడకూడదని విద్యార్థులకు సూచించారు సైబర్ నెరగాళ్లు ప్రజలను మోసం చేసి



డబ్బులు కాజేస్తున్నారని ప్రజ లు దీనిని గమనించి అప్రమత్తంగా ఉండా లని సూచించారు ఈ కార్యక్రమంలో పాఠ శాల ప్రిన్సిపాల్ అనిల్ కుమార్ ఏఎస్ఐ న ర్సింగ్ రావ్ పాఠశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కట్ల సంతోష్ ఇంటి నందు తేనేటి విందుకు హాజరైన వైరా ఎమ్మెల్యే





**ఖమ్మం/ వైరా జనవరి 24 (అక్షరంన్యూస్):** వైరా బస్టాండ్ పక్కన గల కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల సంతోష్ నివాసానికి తేనేటి విందుకు బుధవారం వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ హాజరయ్యారు. అనంతరం రామ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎంత కష్టపడి కృషి చేసి నా గెలుపులో కీలక పాత్ర పోషించారని వారికి ఎల్లవేళలా అండగా ఉంటానని ఆయన పేర్కొన్నారు. అనంతరం వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ను కట్ల సంతోష్,కల్పన దంపతులు,కుటుంబ సభ్యులు శాలువాతో సత్కరించి వారి నివాసానికి వచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇదేనేటి విందులో కాంగ్రెస్ పార్టీ నాయకులు టీపీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు, శీలం వెంకట నర్సిరెడ్డి, ఏదునూరు సీతారాములు, పొదల హరినాథ్, బోళ్ల గంగారావు, పల్లపు కొండలు, గుత్తికొండ వీరబాబు, పాణెం భాస్కర్, కంభంపాటి సత్యనారాయణ, నంద్రు నాగరాజు, మల్లు రామకృష్ణ, వైరా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బి డి కే రత్నం, యామాల భాస్కర్, రేచర్ల విశ్వనాథం, థేక్కటి సురేష్, ఎస్కే మోషిన్, అంబటిపూడి నాగరాజు, అంబటిపూడి పెద్దా రవి, వైరా సిఐ సాగర్ గారు, ఎస్సై మేడా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



## పరిటాల రవి కి ఘన నివాళులర్పించిన వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్...



**ఖమ్మం/ వైరా జనవరి 24 (అక్షరంన్యూస్):** పరిటాల రవి 19వ వర్ధంతి సందర్భంగా వైరా ఆర్టీసీ బస్టాండ్ నందు ఆయన చిత్రపటం ఏర్పాటు చేశారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఘన నివాళులు అర్పించారు. అనంతరం 100 మందికి అల్పాహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్ , టౌన్ ప్రెసిడెంట్ ఏదునూరి సీతారాములు, శీలం వెంకట్ నర్సిరెడ్డి, టి.సి.సి.పి కార్యదర్శి కట్ల రంగారావు, పోదెల హరినాథ్, చెరుకూరి కిరణ్, కట్ల సంతోష్, పల్లపు కొండలరావు, కర్నాటి హనుమంతరావు, మెట్టపల్లి నాగి, పణితి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## యువకుడు నరేందర్ అకాల మృతి బాధాకరం..

- నివాళులర్పించిన కాంగ్రెస్ నేత సైదులు నాయక్



**ఖమ్మం/వైరా జనవరి 24 (అక్షరంన్యూస్):** సమాజానికి ఉపయోగపడే యువకుడు నరేందర్ చిన్న వయసులోనే అకాల మృతిచెందటం బాధాకరమని కాంగ్రెస్ పార్టీ నేత, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాధావత్ సైదులు నాయక్ అన్నారు. కొనిజర్ల మండలంలోని గద్దలగూడెం గ్రామ సర్పంచ్ పుల్లూరు వెంకన్న కుమారుడు నరేందర్ ఇటీవల హైదరాబాదులో మృతిచెందిన విషయం విధితమే. బుధవారం ఆయన దశదినకర్మ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సైదులు నాయక్ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. కుటుంబంలో ఎవరు అధైర్య పడోద్దని, అండగా ఉంటామని ధైర్యం కల్పించారు. నివాళులర్పించిన వారిలో మాజీ వార్డు మెంబర్ గుగులోతు నరసింహారావు, గుగులోతు నాగేశ్వరరావు, గుగులోతు శ్రీను, గుగులోతు సోమేశ్వరరావు, ఉన్నారు.

## మాజీ ఎమ్మెల్యే బోడిగే శోభను పరామర్శించిన బిఅర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



**కరీంనగర్/సైదాపూర్,జనవరి24(అక్షరం న్యూస్):** మండలం లోని వేంకటేశ్వర పల్లి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే బొడిగ శోభ ను బుధవారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కెటిఆర్,మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ మాజీ శాసన సభ్యులు వొడితల సతీష్ కుమార్,కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్,మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్,రవిశంకర్ స్థానిక ప్రజాప్రతనిధుల తో కలిసి చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బోడిగే శోభ ను పరామర్శించారు.బోడిగె గాలాన్న చిత్రపటం వద్ద నివాళులర్పించారు.

## పుష్పాలంకరణ వేడుకలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్...



**ఖమ్మం/ తల్లాడ జనవరి 24 (అక్షరంన్యూస్):** కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామానికి చెందిన గడ్డం వెంకయ్య,-సీతమ్మ, మనవరాలైన నందిని కి పుష్పాలంకరణ- ఓణీల వేడుక జరిగింది. ఈ కార్యక్రమంలో పొంగులేటి ప్రధాన అనుచరుడు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ పాల్గొని అక్షింతలు వేసి, కుమారి నందిని ని ఆశీర్వదించారు. కార్యక్రమం తదనంతరం యాదవులు, గొర్రెల పెంపకం దారులు మల్లి బాబు యాదవ్ ని రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం గురించి ప్రస్తావించి, రెండో విడత గొర్రెల కోసం అధికారుల ఆదేశాల మేరకు డీడీలు తీశామని, కానీ మాకు గొర్రెలు ఇవ్వకుండా బి ఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం మాకు న్యాయం చేయాలని తెలపగా అతి త్వరలో గొర్రెల పంపిణీ కార్యక్రమం పై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంటుందని, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డం వెంకన్న, ఇమ్మడి రామనాథం ,గోపిరెడ్డి, వెంకటరెడ్డి కాట్రాల వీరబాబు, గడ్డం శ్రీను జల్ల శ్రీను మల్లయ్య గడ్డి కొప్పుల నారాయణరెడ్డి, కృష్ణ, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా హాస్పిటల్ ను సందర్శించిన ఐటీడీఏ పీవో ప్రతిక్ జైన్



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 24/ అక్షరం న్యూస్ :** ఐ టి డి ఎ ప్రాజెక్ట్ అధికారి ప్రతిక్ జైన్ ఏరియా ఆసుపత్రి భద్రాచలం సందర్శించారు భద్రాచలం ఏరియా హాస్పిటల్ టీ హబ్ రక్త పరీక్ష లేబరేటరీ శాంక్షన్ అయినందున ఆసుపత్రి ప్రాంగణంలో ఎక్కడ ఏర్పాటు చేయాలని కొన్ని రూములను పరిశీలించి పాత లేబరేటరీ పక్కన ఉన్న రూములను పరిశీలించి ఇక్కడ ఏర్పాటు చేయగలరని ఏరియా ఆసుపత్రి సూపరిడెంట్ రామకృష్ణ ని ఆదేశించడం జరిగినది. ఈ విధంగా కంటి ఆపరేషన్ చేయించుకున్న మణుగూరు ఏరియా కు చెందిన భరత్ కుమార్ ను డాక్టర్ సంతోష్ ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగినది ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శిరీష మేడం, జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ రాజకుమార్ వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## వంగర గురుకులంలో జాతీయ బాలికల దినోత్సవ వేడుకలు




**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 24 (అక్షర న్యూస్):** జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలోని పివి రంగారావు బాలికల విద్యాలయంలో బుధవారం బాలికల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో వంగర ఉన్నత శ్రేణి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ శ్రీనాథ్, డాక్టర్ రెహమాన్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. బాలికల సంరక్షణ కోసం విద్యార్థినులకు రక్తహీనత పై అవగాహన కల్పించారు. రక్తహీనత బారిన పడకుండా ఆకుకూరలు, చేపలు, గుడ్లు, పాలు తీసుకోవాలని విద్యార్థినులకు సూచించారు. అనంతరం బాలికలకు రక్త పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సురేఖ, డాక్టర్ శ్రీనాథ్, డాక్టర్ రెహమాన్, కే ఎల్ ఎం స్వామి, ఏఎన్ఎం స్వరూప, పద్మ, భార్గవి, రజిత, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ శాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే దొంతి



**వరంగల్ జిల్లా/నర్సంపేట డివిజన్/జనవరి 24 అక్షరం న్యూస్:** హైదరాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ని వారి ఛాంబర్ లో కలిసి నర్సంపేట నియోజవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు విషయాలపై చర్చించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పెండెం రామనంద్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ ఈవో ఉమాను సన్మానించిన పాలకవర్గం, నాయకులు...



**ఖమ్మం/ తల్లాడ జనవరి 24 (అక్షరంన్యూస్):** తల్లాడ మేజర్ పంచాయతీ ఈవోగా విధులు నిర్వహించి, బదిలీపై వెళ్తున్న ఉమాను తల్లాడ పంచాయతీ పాలకవర్గం, నాయకులు బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా తల్లాడ సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి, దగ్గుల శ్రీనివాసరెడ్డి శాలువాలు, పూలమాలతో సన్మానించి సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈవోగా పంచాయతీకి ఆమె మంచి పేరు తీసుకొచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దగ్గుల రఘుపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి, సీనియర్ నాయకులు వేమి శెట్టి నాగన్న, తెలంగాణ ఉద్యమ నాయకులు బొడ్డు వెంకటేశ్వరరావు, పొట్టేటి బ్రహ్మరెడ్డి, బొడ్డు రామ్ లక్ష్మణ్, వార్డు మెంబర్ తేల్లూరి రఘు, తదితరులు పాల్గొన్నారు.

## దేవులపల్లి రామచంద్రయ్య గౌడ్ మృతికి ఎంపీ నామ సంతాపం..

- బాధిత కుటుంబానికి ఎల్వోసీ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే కడియం



**జఫర్ గడ్, జనవరి24, అక్షరంన్యూస్ :** జనగామ జిల్లా జఫర్గడ్ మండలంలోని హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన పి.నగేష్ గత కొన్ని రోజుల నుండి అనారోగ్యం సమస్యతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రి లో చికిత్స పొందుతుండగా బుధవారం స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి బాధిత కుటుంబ సభ్యులకు రూ. 1.లక్ష ఎల్వోసి చెక్కును అందజేశారు. బాధిత కుటుంబాన్ని ఆదుకున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తాటికాయల అశోక్,పిఏసిఎస్ చైర్మన్ తీగాల కరుణాకర్ రావు,సర్పంచ్లు జైపాల్ రెడ్డి, మండల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రయ్య పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన.. ఎంపీ నామ నాగేశ్వరరావు



**ఖమ్మం/ తల్లాడ జనవరి 24 (అక్షరంన్యూస్ ):** బీఆర్ ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు బుధవారం ఖమ్మం నగరంలో పర్యటించి, పలు కుటుంబాలను పరామర్శించారు. ఖమ్మం నగరంలోని ప్రకాష్ నగర్ కు చెందిన దేవులపల్లి రామచంద్రయ్య గౌడ్ మృతి చెందగా ,వారి నివాసానికి వెళ్లి రామచంద్రయ్య పార్థివ దేహానికి పూలమాల వేసి, సంతాపం తెలిపి, నివాళులర్పించారు. వారి ఆత్మకు శాంతి కలగాలని దైవాన్ని ప్రార్థి%శీ%చారు. ఈ సందర్భంగా వారి కుమారుడు, అల్లుడు గునుగుంట్ల శ్రీనివాస్ గౌడ్ (వాసు), కుటుంబ సభ్యులను ఎంపీ నామ పరామర్శించి, ఓదార్చారు. ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు.

# ఎంపీ వద్దిరాజుకు అపూర్వ స్వాగతం..

- ఘనంగా ఎంపీ రవిచంద్ర పుట్టినరోజు వేడుకలు..
- ఖమ్మంలో అపూర్వ స్వాగతం పలికిన యువత...
- ఆత్మీయ సత్కారం చేసిన అభిమానులు...
- శుభాకాంక్షలు తెలిపేందుకు ఖమ్మం, వరంగల్ జిల్లాల నుంచి తరలివచ్చిన బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, అభిమానులు..
- "జై రవన్న జైజై రవన్న","వర్ధిల్లాలి వర్ధిల్లాలి రవన్న నాయకత్వం వర్ధిల్లాలి"అనే నినాదాలతో హొరెత్తిన బురహాన్ పురం..
- బర్త్ డే సందర్భంగా భారీ కేక్స్ కట్ చేయించిన అభిమానులు..
- సుమారు 5వేల మందికి భోజనాల ఏర్పాటు..





**ఖమ్మం/ తల్లాడ జనవరి 24 (అక్షరంన్యూస్):** యువత చప్పట్లు, కేరింతలు, ఆనందోత్సవాల మధ్య జన్మదిన వేడుకలు.. రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బుధవారం హైదరాబాద్ నుంచి ఖమ్మం నగరానికి విచ్చేసిన ఆయనకు అభిమానులు అపూర్వ స్వాగతం పలికారు.డప్పులు, తీన్మార్ బ్యాండ్, నెత్తిమీద బిందెలతో లంబాడీ మహిళల నృత్యాలతో,టపాకాయలు కాల్చుతూ ఎంపీ రవిచంద్రకు ఘన స్వాగతం పలికారు.ఎంపీ రవిచంద్ర పుట్టినరోజు సందర్భంగా బురహాన్ పురంలోని క్యాంప్ కార్యాలయంలో వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఖమ్మం, కొత్తగూడెం, వరంగల్, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాల నుంచి బంధుమిత్రులు,మున్నూరుకాపు ప్రముఖులు, శ్రేయోభిలాషులు, అభిమానులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు.ఎంపీ వద్దిరాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ గజమాలలు, పూలదండలు, పుష్పగుచ్ఛాలిచ్చి,శాలువాలతో ఆత్మీయ సత్కారం చేశారు.ఎంపీ రవిచంద్ర గౌరవార్థం ఏర్పాటు చేసిన సన్మానసభ మున్నూరుకాపు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ అధ్యక్షతన జరిగింది.జర్నలిస్టుల సంఘం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, నాయకులు రామనారాయణ, పలువురు సీనియర్ జర్నలిస్టులు ఎంపీ వద్దిరాజుకు తమ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు లంబాడీ మహిళలతో కలిసి ఆడిపాడి సభికులను మరింత ఉత్సాహపర్చారు.ఎంపీ రవిచంద్ర సన్మానసభకు లోకసభలో బీఆర్ఎస్ పక్ష నేత నామ నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, జలవనరుల అభివృద్ధి సంస్థ మాజీ ఛైర్మన్ వీ.ప్రకాష్, కొత్తగూడెం మునిసిపల్ ఛైర్ పర్సన్ కాపు సీతామహాలక్ష్మి,పార్టీ నాయకులు ఆర్జేసీ కృష్ణ, దిండిగల రాజేందర్,ఎడవల్లి కృష్ణ, ఉప్పల వెంకటరమణ,శీలంశెట్టి వీరభద్రం,కాపు కృష్ణ,రాపర్తి శరత్, లింగాల రవికుమార్,తోట రామారావులు హాజరై శుభాకాంక్షలు చెప్పారు. కార్పోరేటర్స్ శీలంశెట్టి రమ,గోళ్ల చంద్రకళల ఆధ్వర్యాన మహిళలు ఎంపీ రవిచంద్రను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీ వద్దిరాజు చేత రవన్న యువసేన,రవన్న సేవా సమితి సభ్యులు భారీ కేక్స్ కట్ చేయించి తమ అభిమానాన్ని చాటుకుని, హృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పారు.ఎంపీ వద్దిరాజు జన్మదినం సందర్భంగా యువత,అభిమానులు హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని ఆయన నివాసం,ఆ చుట్టుపక్కల, ఖమ్మం బురహాన్ పురం, దాని పరిసరాలలో హొర్డింగులు,ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.ఎంపీ రవిచంద్రకు స్వాగతం పలుకుతూ అభిమానులు పూలుజల్లుతూ"జై రవన్న జైజై రవన్న","వర్ధిల్లాలి వర్ధిల్లాలి రవిచంద్రన్న నాయకత్వం వర్ధిల్లాలి"అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. సీపీఐఎంఎల్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, కన్యకాపరమేశ్వరి ఆలయ కమిటీ ఛైర్మన్ మేళ్లచెర్వు వెంకటేశ్వరరావు, ప్రముఖ వ్యాపారవేత్త వేములపల్లి వేములపల్లి వెంకటేశ్వరరావు, ప్రముఖ విద్యావేత్త పీ.ఉషాకిరణ్ కుమార్, కో-ఆపరేటీవ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జాతీయ నాయకులు కనకం జనార్ధన్,బోజెడ్ల ప్రభాకర్,యూనియన్ బ్యాంక్ ఏజీఎం జేవీరావు,మేనేజర్ వినోద్,ఖమ్మం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ చిన్ని కృష్ణారావు,జనరల్ సెక్రటరీ మెంతుల శ్రీశైలం, వంగవీటి మోహనరంగా అభిమాన సంఘం అధ్యక్షుడు కేతినేడి భాస్కర కుమార్, నందమూరి బాలకృష్ణ యువసేన అధ్యక్షులు నల్లమల రంజిత్, కార్యదర్శి సతీష్, ప్రైవేటు పాఠశాలలు,కళాశాలల బాధ్యులు శ్రీధర్,భాస్కర్, ప్రముఖ కరాటే మాస్టర్ జల్లెల శ్రీనివాసరావు,మున్నూరుకాపు ప్రముఖులు ఆళ్ల కృష్ణ,మేకల భిక్షమయ్య, కనిశెట్టి విజయ్ కుమార్, పొన్నం వెంకటేశ్వర్లు,మదూరి పూర్ణ, వల్లాల ప్రసాదరావు, గోపాలరావు ఉపాధ్యాయుల సూర్యప్రకాశరావు,మూలగుండ్ల శ్రీహరి,వెల్మినేటి రమేష్,మాదంశెట్టి వీరన్న,దేగల రమేష్,తీగల విజయ్,రాపర్తి రాజా,వెంపటి ఉపేందర్, మాటేటి రవి, నాగసాయి రాజశేఖర్,గొట్టం శ్రీనివాస్ తదితరులు ఎంపీ వద్దిరాజుకు శుభాకాంక్షలు చెప్పారు.యూత్ లీడర్స్ పాల్వంచ రాజేష్,గౌరిశెట్టి వినోద్,సుంకర చిరంజీవి, నానబాల హరీష్,ఆకుల సాయి,బోయిన కార్తీక్,భానుప్రతాప్, ఆకుల వినయ్,గుమ్మడెల్లి హరీష్, తుపాకుల సాయి తదితరులు ఎంపీ రవిచంద్రకు పుష్పగుచ్ఛాలిచ్చి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఎంపీ వద్దిరాజు జన్మదినం సందర్భంగా ఆయన క్యాంప్ ఆఫీస్ వద్ద సుమారు 5వేల మంది భోజనాలు చేశారు.ఖమ్మం జహీర్ పురా ఎస్టీ కాలనీ 32వ డివిజన్ లో ఎంపీ వద్దిరాజు చిరకాల అభిమాని ధోన్వాన్ అరుణ్ నాయక్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు.మానసిక వికలాంగులైన పలువురు బాలబాలికలు ఎంపీ రవిచంద్రను కలిసి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలు చివర లబ్ధిదారులకు అందించాలి..

**ఖమ్మం/తల్లాడ జనవరి 24 (అక్షరంన్యూస్):** వికసిత్ భారత యాత్ర కార్యక్రమం తల్లాడ మండల పరిధిలోని గొల్లగూడెం గ్రామంలో ప్రజలకు కేంద్ర ప్రభుత్వం పథకాలు వివరించారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ గత తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో పేద ప్రజలను ఉద్దేశించి చేసినటువంటి పథకాలలో క్రింది స్థాయి లబ్ధిదారులకు అందించాలనే సదుద్దేశంతో ప్రవేశపెట్టిన పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను వాటి ఆవశ్యకతను వివరిస్తూ ఆ పథకాలు అందని లబ్ధిదారులందరినీ లబ్ధిని పొందాలని వివరిస్తూ గ్రామాలలో కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు పాల్గొని పథకాల ఆవశ్యకతను వివరించారు.ఈ కార్యక్రమాలలో ఏపీజీవీబీ మేనేజర్ శివ సతీష్, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు, యువమోర్చా అధ్యక్షులు ఎల్లంకి సుధాకర్, గ్రామ సెక్రెటరీ చిలుకూరి యాకయ్య, కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, గ్యాస్ ప్రతినిధులు సాయి, బాబు వైద్య సిబ్బంది.రైతులు గ్రామ ప్రజలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# యస్.బి.ఐ.టి.లో పైతాన్ ప్రోగ్రామింగ్‌పై ముగిసిన 5 రోజుల శిక్షణ

**ఖమ్మం/ తల్లాడ జనవరి 24 (అక్షరంన్యూస్):** ఖమ్మం యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాలలో పైతాన్ ప్రోగ్రామింగ్ పై గత 5 రోజులుగా టాస్క్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమం బుధవారంతో ముగిసింది. శిక్షణను
6 విభాగాలుగా అందించారు. దీనిలో బేసిక్ నుండి అడ్వాన్స్ టాపిక్ పై, ప్యాకేజెస్, డిక్షనరీస్, ఆబ్జెక్ట్ ఓరియెంటెడ్ ప్రోగ్రామింగ్ వంటి టాపిక్స్లొ శిక్షణను ఇచ్చారు. వీటితో పాటు ఇన్హెరిటెన్స్, ట్రీస్, ఫైల్స్ వంటి డిమాండ్ ఉన్న అంశాలను చేర్చి విద్యార్థులకు కంప్యూటర్ లో అవగాహన కల్పించారు. ఐదు రోజుల పాటు జరిగిన
ఈ కార్యక్రమానికి టాస్క్ టెక్నికల్ ట్రైనర్ మహ్మమద్ జాఫర్ పాషా హాజరై విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ సమాజంలో చోటుచేసుకుంటున్న నూతన సాంకేతికతను తమ విద్యార్థులు అందిపుచ్చుకోవాలనే ఉద్దేశ్యంతో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తునట్లు తెలిపారు. అదే విధంగా బహుళజాతి కంపెనీలలో పైతాన్కు ఉన్న డిమాండును అందుకునేలా విద్యార్థులను సిద్ధంచేసేందుకు ఈ శిక్షణ దోహదపడుతుందని అభిప్రాయ పడ్డారు.



# రాముడు నడయాడిన ఈ పుణ్యభూమిలో సమానత్వాన్ని చాటుతున్న ఓ యువ చైతన్యం

- డా. కృష్ణ చైతన్య స్వామి
- పల్లె పల్లెనా నీరాజనం పలుకుతున్న భక్తులు ఎందరో....
- అయోధ్య రాముడే మా పల్లెకు వచ్చాడు అని మురిసి పోయే పల్లెలెన్నో......

**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ జనవరి 24/ అక్షరం న్యూస్ :** ఆయన ఓ సాధారణ పూజారి కానీ పల్లె జనం గుండెల్లో నడయాడుతున్న శ్రీరామచంద్రుడు. ఆయన అడుగు పెడితే చాలని మురిసిపోయే పల్లెలెన్నో, ఎందుకంటే మన్యంలో ఏ కష్టం వచ్చినా నేనున్నాను అంటూ ముందుకొచ్చి పెద్ద కొడుకుగా అండగా నిలిచి సేవలందిస్తున్న మహాత్ముడే ఈ చైతన్య స్వామి. రామ జన్మభూమి అయోధ్యలో బాల రాముని ప్రాణ ప్రతిష్ట శుభ సందర్భంగా గ్రామాలన్నీ దీపాల కాంతులతో దీపావళి వేడుకలు జరుపుకుంటున్న శుభ సందర్భంలో ప్రతి ఇల్లు నందనవనంగా పండుగ జరుపుకుంటున్న వేళ ఓ హరిజనపల్లె మాత్రం తమ గురువు గారే తమకు రామచంద్రుడని గురువు పేరుతో దీపాలు వెలిగించి గురుభక్తిని చాటుకున్నారు. నిజంగా ఒక వ్యక్తిని ఇలా ఆరాధించడం అంటే వారు చేసిన సేవలు ఎటువంటివో గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ఈ సందర్భంగా గిరిపుత్రులు మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో కన్నతల్లిలా మమ్మల్ని ఆదరించిన మహాత్ముడే ఈ చైతన్య స్వామి అని, గత సంవత్సరం వరదలు వచ్చి కట్టుబట్టలతో వచ్చి గుట్టల్లో ఆహారం నీళ్లు కూడా లేక వృద్ధులు చంటి బిడ్డలతో గోస పడుతున్న మాకు అర్ధ రాత్రిళ్ళు సైతం నిండు గోదావరి లో ప్రాణాలు సైతం తెగించి పడవలలో వచ్చి అన్నం పెట్టిన అన్నపూర్ణేశ్వరి మా గురువుగారిని మా మన్యం బిడ్డలకు నిజమైన రామచంద్రుడు మా గురువుగారేనని వారు అందించిన స్ఫూర్తితో ఎంతోమంది విద్యాధికులుగా, ఉద్యోగులుగా ఉన్నారని,అలానే వరదల సమయంలో పంటలన్నీ కోల్పోయిన ఎంతో మంది పేద రైతులను చేరదీసి అండగా నిలిచిన యోధుడు మా గురువుగారిని అంతేకాకుండా మమ్మల్ని సన్మార్గం లో నడిపిస్తూ ఆదరిస్తున్న గురువుమా హరిజన గిరిజన పల్లెలో అడుగుపెట్టడం మా పూర్వజన్మ సుకృతం అని అన్నారు, ఆనాడు రామచంద్రుడు శబరమ్మను వెతుక్కుంటూ వచ్చినట్లుగా మమ్మల్ని వెతుక్కుంటూ వచ్చి సేవలందిస్తున్న మా గురువు పై ఆ దేవదేవుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండి మాలాంటి పేద బిడ్డలకు చేయూతనిచ్చే శక్తిసామర్థ్యాలను ఆ అయోధ్య రాముడు వారికి ప్రసాదించాలని చెమ్మగిల్లుతున్న కళ్ళతో చెప్పడం నిజంగా ఆశ్చర్యమే,ఇటువంటి సేవలుచేసే మహాత్ములకు మనం కూడా సహకారం అందిద్దాం వారు చేస్తున్న సేవల్లో మనంకూడా భాగస్వామ్యులమవుదాం.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609

## కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇంచార్జ్ దీప్ దాస్ మున్సిని కలిసిన లోకేష్ యాదవ్...

ఖమ్మం/ వైరా జనవరి 24 (అక్షరంన్యూస్)



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దీప్ దాస్ మున్షిని టి పి సి సి రాష్ట్ర అధికార ప్రతినిధి, కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ స్ట్రాటజీ కమిటీ మెంబర్ డాక్టర్ లోకేష్ యాదవ్ కలిశారు. బుధవారం హైదరాబాదులో ఆమెను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇరువురు కొద్దిసేపు రాష్ట్ర రాజకీయాలపై చర్చించారు. తెలంగాణ ఇంచార్జ్ దీప్ దాస్ మున్షి నేతృత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధిక సీట్లను గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమెకు ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## మత్స్య పరిశ్రమిక సహకార సంఘం సొసైటీ అధ్యక్షుడు నియామకం

పెద్దపల్లి జనవరి 24 అక్షరం న్యూస్

పెద్దపల్లి మండలం సబ్బితం గ్రామ%శీ%లో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన సొసైటీ సంఘానికి అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కోశాధికారి, డైరెక్టర్ల నియామకం జరిగింది.ఇట్టి నూతన సొసైటీ సంఘానికి అధ్యక్షులుగా సిద్ధ రాజయ్య ఉపాధ్యక్షులుగా చుంచు చంద్రమౌళి అలాగే కోశాధికారి ఆకుల సతీష్, డైరెక్టర్లుగా తాళ్ల సతీష్, చుంచు పెద్దులు, కలవేన శ్రీనివాస్, బర్ల సదానందం, పోల్దశరి అంజయ్య, బూతగడ్డ రాజమౌళి ను ఏకగ్రీవం చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సబ్బితం గ్రామ ముదిరాజ్ కుల బాంధవులు అందరూ పాల్గొనడం జరిగింది.

## గీత కార్మికుడిని పరామర్శించిన డి.సి.సి ఉపాధ్యక్షుడు సంగ స్వామి యాదవ్...!



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జనవరి - 24 (అక్షరం న్యూస్):

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ విలీన గ్రామమైన

శాత్రజ్ పల్లికి చెందిన నాగుల శంకర్ అనే గీత కార్మికుడు మంగళవారం సాయంత్రం తాటి చెట్టు పైనుండి ప్రమాదవశాత్తు జారిపడి తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన శంకర్ ను స్థానికులు అంబులెన్స్ సాయంతో వేములవాడ పట్టణంలో ని ఓ ఆసుపత్రికి తరలించి, చికిత్స అందిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సంగ స్వామి యాదవ్ వెంటనే ఆసుపత్రికి వెళ్లి, శంకర్ ను పరామర్శించి, ప్రస్తుత ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రిలో వైద్యులతో మాట్లాడి బాధితుడికి మెరుగైన వైద్యం అందించాలని కోరాడు.

## కట్ల సంతోష్ నివాసానికి వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్. .





ఖమ్మం/ వైరా జనవరి 24 (అక్షరంన్యూస్)

వైరా బస్టాండ్ పక్కన గల కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల సంతోష్ నివాసానికి తేనేటి విందుకు బుధవారం వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ హాజరయ్యారు. అనంతరం రాందాస్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎంత కష్టపడి కృషి

చేసి నా గెలుపులో కీలక పాత్ర పోషించారని వారికి ఎల్లవేళలా అండగా ఉంటానని ఆయన పేర్కొన్నారు. అనంతరం వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ను కట్ల సంతోష్,కల్పన దంపతులు, కుటుంబ సభ్యులు శాలువాతో సత్కరించి వారి నివాసానికి వచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇదే నేటి విందులో కాంగ్రెస్ పార్టీ నాయకులు టీపీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు, శీలం వెంకట నర్సిరెడ్డి, ఏదునూరు సీతారాములు, పొదల హరినాథ్, బోళ్ల గంగారావు, పల్లపు కొండలు, గుత్తికొండ వీరబాబు, పాణెం భాస్కర్, కంభంపాటి సత్యనారాయణ, నంద్రు నాగరాజు, మల్లు రామకృష్ణ, వైరా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బి డి కే రత్నం, యామాల భాస్కర్, రేచర్ల విశ్వనాథం, ఠేక్కటి సురేష్, ఎస్కే మోషిన్, అంబటిపూడి నాగరాజు, అంబటిపూడి పెద్దా రవి, వైరా సిఐ సాగర్ , ఎస్సై మేడా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ గురుకులంలో విద్యార్థులను చేర్పించడానికి సెక్రటరీలు కృషి చేయాలి



కామారెడ్డి జిల్లా/లింగంపేట్ /ఎల్లారెడ్డి/జ నవరి 24/అక్షరం న్యూస్: లింగంపేట మం డలంలోని మైనారిటీ గురుకుల పాఠశాల/ కళాశాలలో విద్యార్థులను చేర్పించడానికి ఆయా గ్రామాల పంచాయతీ సెక్రటరీలు తమ వంతు కృషి చేయాలని స్థానిక ఎం పీడీవో మల్లికార్జున్ తాసిల్దార్ సుధాకర్ లు సూచించారు బుధవారం ఎంపీడీవో కార్యా లయంలో జిల్లా కలెక్టర్ డి ఎం డబ్ల్యు ఓ ఆదేశాల మేరకు పంచాయతీ సెక్రటరీలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ లింగంపేట మండలంలోని 41 గ్రామాల పంచాయతీ సెక్రటరీలు వారు విధులునిర్వహించే గ్రా మాలలో మైనార్టీ విద్యార్థుల తలిదండ్రు లతో సంప్రదించి మైనారిటీ గురుకుల పాఠ శాల/ కళాశాల గురించి వారికి అవగాహన కల్పించి వారు తమ పిల్లలను పాఠశాలలో చేర్పించేలా వారిని ప్రోత్సహించాలని సూ చించారు మైనారిటీ పాఠశాల లింగంపల్లి ప్రిన్సిపల్ వెంకట్ రాములు లింగంపేట క ళాశాల ప్రిన్సిపల్ ఏ కిషన్ మాట్లాడుతూ మైనారిటీ గురుకులాల్లో ఉన్నతమైన విద్య తోపాటు విద్యార్థులకు నాణ్యమైన భోజ నం యూనిఫామ్ కాస్మోటిక్ కిట్స్ బ్లాంకెట్స్ పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ తదితర విద్యా ర్థులకు అవసరమయ్యే సామాగ్రిని అందిం చడం జరుగుతుందని తెలిపారు పాఠశాల కళాశాలలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యకు ధీ టుగా మైనారిటీ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు విద్యను అందించడం జరు గుతుందని తెలిపారు 2024/ 25 విద్యా సంవత్సరానికి గాను పాఠశాలలో 5 6 7 8 తరగతులలో జూనియర్ కళాశాలలో ఇం టర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలు కొన సాగుతున్నాయని తల్లిదండ్రులు తమ పిల్ల లను చేర్పించాలని కోరారు ఇంటర్మీడియ ట్ లో బైపిసి ఎంపీసీ గ్రూపులు ఉన్నాయని తెలిపారు ముస్లిం మైనారిటీ విద్యార్థులకు పాఠశాల కళాశాలలో అరబిక్ తో పాటు న మాజు చేసుకోవడానికి సౌకర్యం ఉంటుం దని అన్నారు మరిన్ని వివరాలకు 79990 57919:9440228779 నంబర్లను సంప్ర దించాలని తెలిపారు ఈకార్యక్రమంలో ఎం పీవో డిఎల్పిఓ ఆయా గ్రామాల పంచాయ తీ సెక్రెటరీలు తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల వాసవి క్లబ్ కపుల్స్,నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

### వాసవి క్లబ్ అధ్యక్షులుగా తోట ప్రవీణ్ కుమార్




మంచిర్యాలబ్యూరో,జనవరి24, (అక్షరం న్యూస్): మంచిర్యాల వాసవిక్లబ్,వాసవి కపుల్స్ క్లబ్ నూతన కమిటి ప్రమాణ స్వీకారోత్సవం మంచిర్యాల విశ్వనాథ ఆలయంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి సన్నిధిలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఆ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాసవిక్లబ్ అంతర్జాతీయ అడ్మినిస్ట్రేటివ్ వైఎస్ ప్రసిడెంట్(మల్టిపుల్)ముక్తా శ్రీనివాస్ హాజరైనారు.దాంతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం 2024 సంవత్సరంకు గాను ప్రమాణ స్వీకారోత్సవం చేపట్టారు.ఆ నేపథ్యంలోనే మంచిర్యాల వాసవిక్లబ్ అధ్యక్షులుగా తోట ప్రవీణ్ కుమార్,కార్యదర్శిగా నలుమాసు వెంకటేశ్వర్,కోశాధికారిగా వుత్తూరి శివప్రసాద్,కపుల్స్ క్లబ్ అధ్యక్షులుగా కండె ఓం నమశ్శివాయ,కార్యదర్శిగా పల్లెర్ల శ్రీనివాస్,కోశాధికారిగా వెల్లంపల్లి శ్రీనివాసరావులచే ప్రమాణం చేయించారు.ఆ కార్యక్రమంలో వాసవిక్లబ్ అంతర్జాతీయ అడ్మినిస్ట్రేటివ్ వైఎస్ ప్రసిడెంట్(మల్టిపుల్)సిరిపురం రాజేశ్,వైఎస్ ప్రెసిడెంట్ కటుకం హరీష్,క్యాబినెట్ కోశాధికారి కేశెట్టి వంశీకృష్ణ,రీజియన్ ఛైర్మన్ కాచం సతీష్, అంతర్జాతీయ ప్రోంగ్రాం కోఆర్డినేటర్లు పుల్లూరి బాలమోహన్,రాచర్ల చంద్రశేకర్,అప్పాల శ్రీధర్,కొంకుముట్టి వెంకటేశ్వర్లు,అక్కెనపెల్లి రవీంధర్,జిల్లా కేసిజిఎఫ్ ఇంచార్జి శ్రీవుత్తూరి రమేష్,జిల్లా క్యాబినెట్ అధికారులు సిద్దంశెట్టి మధుశ్రీ, దొంతుల లావణ్య, రీజియన్ సెక్రటరి గౌరిశెట్టి ధనలక్ష్మి,జోన్ చైర్మన్ అయిత శ్రీనివాస్,వనిత క్లబ్ అధ్యక్షురాలు రేణికుంట్ల స్వప్న, కార్యదర్శి రాచర్ల రజిని,కోశాధికారి మల్యాల సంగీతతో పాటు గత ఏడాది వాసవిక్లబ్ కార్యదర్శి యెర్రం వెంకటేష్,కోశాధికారి చిలువేరు మహేష్,కపుల్స్ క్లబ్ కార్యదర్శి చిటుమల్ల శ్రీనివాస్,వాసవిక్లబ్ కపుల్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి...!




### ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్.

రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జనవరి - 24 (అక్షర న్యూస్):

బాలురతో దీటుగా బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని,ఉన్నత స్థానాలకు ఎదగాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆకాంక్షించారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా సిరిసిల్ల పట్టణం గీతానగర్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల అవరణలో బుధవారం జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం ఆధ్వర్యంలోవేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతి నిధులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడారు. బాలికలు, మహిళల అభివృద్ధికి నిధులు, ప్రత్యేక పథకాలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వస్తుందని తెలిపారు. బాలికలు ఉన్నత చదువులు అభ్యసించి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని పిలుపునిచ్చారు. టీచర్ లు, శాస్త్రవేత్తలు, ఐ ఏఎస్, ఐపీఎస్ లు కావాలని ఆకాంక్షించారు విద్యార్థినులకు టీచర్ లు, కుటుంబ సభ్యులు మద్దతుగా ఉండాలని వివరించారు. గతంలో కేంద్ర ప్రభుత్వం చేసిన రాజ్యాంగ సవరణలతో విద్య, రాజకీయ రంగాల్లో మహిళలు రాణిస్తున్నారని గుర్తు చేశారు. ఇంట్లో పెద్దలు చెప్పిన సూచనలను పిల్లలు తప్పకుండా పాటించాలని పేర్కొన్నారు. మహిళలతో ఇంటికి అందం వస్తుందని, వారిని అందరం గౌరవిద్దామని పిలుపు నిచ్చారు. అనంతరం స్కూల్ ఆవరణలోని విద్యార్థులకు చాక్లెట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పూజారి గౌతమి మాట్లాడారు. విద్యార్థినులు గొప్ప ఆశయంతో చదవాలని పిలుపునిచ్చారు. బాలికలకు హక్కులు, రక్షణలపై టీచర్స్, కుటుంబ సభ్యులు, అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు. విద్యతోనే మార్పు సాధ్యమని స్పష్టం చేశారు. చిన్నప్పటి నుంచే మంచి లక్ష్యం తో ముందుకు వెళ్లాలని సూచించారు.

### విద్యార్థుల ప్రదర్శన..

బాలికల దినోత్సవం సందర్భంగా పలువురు విద్యార్థినులు పాటలు ఆలపించారు. కరాటే ప్రదర్శన ఇచ్చారు. ఇటీవల జరిగిన పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బహుమతులు పంపిణీ చేశారు.

కార్యక్రమంలో డీఈఓ రమేష్, సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ కళ చక్రపాణి, ఎంపీపీలు స్వరూపారాణి, మానస, జెడ్పీటీసీ పూర్మాని మంజుల, వార్డ్ కౌన్సిలర్ దేవదాస్, జీసీ డీఓ పద్మజ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ శారద, సీ డీపీఓ, సఖీ కేంద్రం కేంద్రం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సేవలో ఎర్రోళ్ల శ్రీనివాస్...



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జనవరి - 24 (అక్షరం న్యూస్):

ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి వారిని బుధవారం ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్, తెలంగాణ వైద్య మౌలిక వసతుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ డా.,ఎర్రోళ్ల శ్రీనివాస్ దర్శించుకున్నారు. దర్శనం అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు ఆశీర్వచనం గావించి స్వామి వారి శేష వస్త్రాన్ని కప్పి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆయన వెంట హుజురాబాద్ కౌన్సిలర్ ములుగు పూర్ణ, వెంగళ శ్రీకాంత్ గౌడ్, గజ్జెల దేవరాజు, సతీష్, తోట అనిల్ కుమార్ ఉన్నారు.

## ఆడపిల్లల్ని ఎదగనిద్దాం.. ఆడపిల్లల్ని చదవనిద్దాం



నల్గొండ /అడవిదేవులపల్లి/ జనవరి 24 /అక్షరం టౌన్ న్యూస్:

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవ వేడుకలు అడవిదేవులపల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగమణి పాల్గొని ఆడపిల్లలు సమాజానికి మణిహారం లాంటివారు కనుక ఆడపిల్లల్ని ఎదగనిద్దాం చదనిద్దాం ఆడపిల్లలు లేని ఇల్లు అమావాస్య చీకటి తో సమానం ఆడపిల్లలు అన్ని రంగాలలో ముందంజలో ఉండాలని చైల్డ్ లేబర్ విధానాన్ని చైల్డ్ మ్యారేజ్ వ్యవస్థను నిర్మూలించాలని ఆడపిల్లలు మానసికంగా శారీరకంగా ఎదగాలంటే పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలను తీసుకోవాలని అలాగే యోగా కరాటే రంగాలలో కూడా శిక్షణ పొందాలని మహిళలపై జరుగుతున్న అకృత్యాలకు అప్రమత్తంగా ఉంటూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని వివరిస్తూ పిల్లలకు క్విజ్ కాంటెస్ట్ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించడం జరిగినది ఇట్టి కార్యక్రమం లో జడ్పీహెచ్ఎస్ హెడ్మాస్టర్ అబ్బాస్ అలీ పి.ఈ.టి ఉపాధ్యాయురాలు అంగన్వాడి టీచర్స్ నారాయణమ్మ శోభ రమాదేవి మణెమ్మ రేణుక మరియు కిషోరా బాలికలు పాల్గొన్నారు

## పాలేరు బూతు లెవల్ ఇన్చార్జిలు తప్పనిసరిగా హాజరు కావాలి..

**పొంగులేటి క్యాంపు కార్యాలయ తుంబూరు దయాకర్ రెడ్డి**



ఖమ్మం/ తల్లాడ జనవరి 24 (అక్షరంన్యూస్)

ఈ నెల 25వ తేదీన గురువారం (నేడు) మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ బూత్ లెవల్ సమావేశం ఏర్పాటు చేశామని, ఈ సమావేశానికి పాలేరు కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ నాయకులు తప్పనిసరిగా హాజరు కావాలని రాష్ట్ర రెవిన్యూ సమాచార గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తంబూరు దయాకర్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు అనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రిమల్లు భట్టి విక్రమార్కతో పాటు పాలేరు ఎమ్మెల్యే, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్యులు హాజరవుతారనీ తెలిపారు. పాలేరు నియోజక వర్గంలోని మండల బూత్ లెవల్ ఏజెంట్లు తప్పక హాజరై ఈ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## సేవాలాల్ ఆలయ నిర్మాణానికి 50000/- విరాళం అందించిన గుడి వంశీధర్ రెడ్డి..



జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్ ) జనవరి 24:

మండలం సోమయ్యకుంట తండాలో నూతనంగా నిర్మిస్తున్న ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయంగా జడ్పిటిసి సభ్యులు,భారత రాష్ట్రా సమితి రాష్ట్ర యువనేత గుడి వంశీధర్ రెడ్డి బుధవారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు, వారికి సేవా లాల్ ఆలయ నిర్మాణనికి 50000/-ఆర్థిక సాయం అందించారు, ఈ సందర్భంగా సోమయ్యకుంట తండాకు చెందిన గ్రామస్తులు అతన్ని కలిసి అభినందించారు. ఈ సందర్భంగా వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ పుట్టిన గ్రామానికి చేయాలని తపనతో ఉండాలని అనుకోని ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు మండలంలో వివిధ గ్రామాల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులతో పాటు ప్రభుత్వపరంగా ఆర్థిక సాయం చేయడం జరిగిందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బిక్కు నాయక్ , గుగొలోతు బిక్కు నాయక్, కేతవత్ నారసిహ్మ నాయక్,గోగులోతు రాజు , గుగులోతు తిరుపతి, గుగొలుతు ఇరియ,గూగులోతు భాస్కర్,

## పీఆర్టీయు తెలంగాణ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గా వి వెంకట్రాం నాయక్



నల్గొండ / అడవిదేవులపల్లి/ జనవరి 24/ అక్షరంటౌన్ న్యూస్:

పీ ఆర్ టి యూ తెలంగాణ అడవిదేవులపల్లి నల్గొండ జిల్లా లోని అడవిదేవులపల్లి మండలం నుండి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా వి వెంకట్రామ్ నాయక్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు గా ధరావత్ సైదులు తో పాటు జిల్లా మహిళా కార్యదర్శిగా పాతులోతు మౌనిక ఎన్నిక కావడం పట్ల మండల శాఖ హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ఎన్నికయిన వారు మాట్లాడుతూ తమ మీద ఎంతో విశ్వాసం ఉంచి రాష్ట్ర, జిల్లా స్థాయికి ఎంపిక చేసినందుకు రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు చెన్నయ్య, సుంకరి బిక్షం గౌడ్ లకు మరియు ఈ ఎంపిక కు పూర్తిగా సహకరించిన జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రామచంద్రారెడ్డి , బత్తిని భాస్కర్ గౌడ్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మేము గేట్లు తెరిస్తే మీ పార్టీ బంగాళాఖాతంలో కలవడం ఖాయం...

**బీఆర్ఎస్ పై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఘాటు వ్యాఖ్యలు**



ఖమ్మం/ తల్లాడ జనవరి 24 (అక్షరం న్యూస్):

మా ఎమ్మెల్యేలను కొనుగోలు చేసే శక్తి సామర్థ్యాలు మీకు లేవు కానీ మేము గేట్లు తెరిస్తే మీ పార్టీ బంగాళాఖాతంలో కలవటం ఖాయమని రాష్ట్ర వ్యవసాయ, పట్టు పరిశ్రమల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఘాటు వ్యాఖ్యలు చేశారు. బుధవారం ఖమ్మంక్యాంప్ కార్యాలయంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ ఖమ్మం నియోజకవర్గ బూత్ లెవెల్ యేజెంట్స్ సమావేశంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీనీ ఉద్దేశించి హాట్ కామెంట్స్ చేసారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడాన్ని జీర్ణించుకోలేక ప్రత్యర్థులు అనేక అవాకులు,చవాకులు పేలుతున్నారన్నారు. ఎమ్మెల్యేలను కొంటాం త్వరలోనే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కూలిపోతుంది అంటూ అహంకార పూరితంగా వ్యాఖ్యలు చేస్తున్నారు కానీ మమ్మల్ని,మా పార్టీ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసే శక్తి సామర్థ్యాలు మీకు లేవు,మేము గేట్లు తెరిస్తే మీ పార్టీ బంగళాఖాతంలో కలిసి పోతుందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గత పది సంవత్సరాలుగా అధికారం లేకపోయినా చెక్కు చెదరని ఆత్మ విశ్వాసంతో ఎన్ని నిర్బంధాలు,అక్రమ కేసులు పెట్టిన కాంగ్రెస్ జెండా మోసిన కార్యకర్తలను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి యేజెంట్లను కూడా దొరకనివ్వం, నయాన, భయాన, డబ్బుతో లొంగదీసుకుంటాం అని బీరాలు పలికినా,ఏటువంటి ప్రలోభాలకు,భయాలకు లొంగకుండా ప్రత్యర్థికి దిమ్మ తిరిగేలాగా యాభై వేల పైచిలుకు మెజారిటీతో నన్ను గెలిపించిన బూత్ లెవల్ యేజెంట్లకు కార్యకర్తలకు నా జన్మాంతం రుణపడి ఉంటానని ఒకింత భావోద్వేగానికి లోనయ్యారు. అంతే కాకుండా కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం కష్టపడి, అవినీతి,అక్రమ,దుర్మార్గపు పాలన అంతమొందించడం కోసం ప్రాణాలను సైతం ఫణంగా పెట్టీ పోరాడిన ప్రతి కార్యకర్తకు సముచిత గౌరవం దక్కాలని,వారి అనుమతి లేకుండా కొత్త వారిని పార్టీలో చేర్చుకునే ప్రసక్తే లేదని అన్నారు. గత ప్రభుత్వంలో జరిగినట్లు అవినీతికి,అక్రమాలకు తావులేకుండా నిజమైన పేదలకు సంక్షేమ పథకాలు చేరెలాగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ,సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య,జిల్లా కాంగ్రెస్ నాయకులు మానుకోండ రాధా కిషోర్,సాదు రమేష్ రెడ్డి, నాగండ్ల దీపక్ చౌదరి,షేక్ అబ్దుల్ రషీద్ తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్ పర్సన్ ముత్యం సునీతా రమేశ్ గౌడ్ పై అవిశ్వాస తీర్మానం

- **ఫిబ్రవరి 3 న బల పరీక్ష.**
- **తదుపరి మున్సీపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు. !**




సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా),జనవరి 24,అక్షరం న్యూస్.

మున్సిపల్ చైర్ పర్సన్ ముత్యం సునీతా రమేశ్ గౌడ్ పై అవిశ్వాస తీర్మానానికి ముహూర్తం ఫిక్స్ అయ్యింది. కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఫిబ్రవరి 3 న బల పరీక్ష కోసం ఉత్తర్వులు జారీ చేశారు. సుల్తానాబాద్ పట్టణ మున్సీపల్ పరిధిలో కరడు గట్టిన భారత రాష్ట్ర సమితి నేతలుగా ముద్ర వేసుకున్న ప్రముఖ క్షేత్ర నాయకులు కాంగ్రెస్ కు జై కొట్టడంతో ప్రస్తుత అధికారం లో ఉన్న మున్సిపల్ చైర్ పర్సన్ ముత్యం సునీతా రమేశ్ గౌడ్ కు కష్ట కాలం మొదలయ్యింది. పలువురు స్వంత పార్టీ మున్సిపల్ కౌన్సిలర్ లు ఎన్నికల ముందు నుంచే అసమ్మతి స్వరం విన్పించినా,అప్పటి ఎమ్మెల్యే దాసరి మనోహర రెడ్డికు చొరవ కారణంగా ఇంత వరకు నెట్టుకు వచ్చారు. అధికార మార్పిడి జరగడం తోనే మళ్ళీ కౌన్సిలర్లు అవిశ్వాసాన్ని తెర మీదకు తీసుకు రావడం తో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఫిబ్రవరి 3 న బల పరీక్ష కోసం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ విషయం పై మున్సిపల్ చైర్ పర్సన్ ముత్యం సునీతా రమేశ్ గౌడ్ స్పందిస్తూ, పాలన పరంగా తాను అభివృద్ధి పైనే దృష్టి కేంద్రీకరించి సేవలందించానని, కొంత మంధీ స్వలాభం కోసం వ్యక్తి గత కారణాలతో తనను ఇబ్బంది పెట్టడానికి ప్రయత్నిస్తున్నారని, వాపోయారు. ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని తగిన సమయం లో ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. అవిశ్వాస తీర్మానం లో వచ్చే ఫలితం ఏదైనా తాను ప్రజలకు అందు బాటులో ఉంటూ ప్రజలకు సేవ చేస్తుంటానని స్పష్టం చేశారు. భారత రాష్ట్రసమితి పరాజయంతో పల్లె నుంచి పట్నం వరకు రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. అసెంబ్లి ఎన్నికల్లో గెలిచి మంచి జోష్ మీదున్న కాంగ్రెస్ పార్లిమెంట్ ఎన్నికల కోసం సన్నద్ధం అవుతుంది. అందుకు అనుగుణంగా క్షేత్ర స్థాయి లో పట్టు బిగిస్తుంది. నిన్నటి దాకా నువ్వా నేనా అన్నట్లుగా తలపడిన క్షేత్ర స్థాయి నాయకులు సైతం మెల్లి మెల్లి గా కాంగ్రెస్ గూటి కు చేరుతున్నారు. రాష్ట్రమంతటా పురపాలక సంఘ ఛైర్మన్ ల పై అవిశ్వాస తీర్మానాలు పెరగడమే ఇందుకు నిదర్శనం. రాష్ట్రంలో బి.ఆర్.ఎస్. పార్టీ ను క్షేత్ర స్థాయిలో దెబ్బ తీయాలనే కాంగ్రెస్ కసరత్తుకు ఫలితంగా రాష్ట్రంలో ఒక్కొక్కటి గా మున్సిపాలిటీలు కాంగ్రెస్ వశం అవుతున్నాయి. గత భారత రాష్ట్రసమితి ప్రభుత్వం మూడేళ్ల పదవీకాలం అనంతరం చైర్మన్లు, వైస్ చైర్మన్లపై అవిశ్వాసం పెట్టవచ్చున్న నిబంధనను నాలుగేళ్లకు మార్చుతూ మున్సిపల్ చట్ట సవరణ చేసింది. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో మున్సిపాలిటి పాలక వర్గాల్లో అవిశ్వాస తీర్మానాల ఘట్టం పెరిగింది. కౌన్సిలర్ల బలాబలాల్లో మార్పుల తో పాటు,ద్వితీయ శ్రేణి నాయకులు కాంగ్రెస్ కు మద్దతిస్తున్నారు. దీంతో మున్సీ పాలిటిల్లో అధికారం కోసం కొంత పోటాపోటీ నెలకొంది. అవిశ్వాసం పెట్టిన కౌన్సిలర్లతో చైర్మన్ పదవులు ఆశిస్తున్నవారు పావులు కదుపుతున్నారు. ఇక సుల్తానాబాద్ మున్సీపాలిటి బి.సి.మహిళ కేటగిరీ లో ఉన్నందున గాజుల లక్ష్మి రాజమల్లు కె తదుపరి అవకాశం ఉండవచ్చనే చర్చ జరుగు తుంది.

## వనరులను సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలి

**జాతీయ బాలికల దినోత్సవం కార్యక్రమంలో అదనపు కలెక్టర్**

ఓదెల/ పెద్దపల్లి జనవరి-24:

(అక్షరం న్యూస్) మండలంలోని కస్తూర్బా పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ ఈ సందర్భంగా పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు అదేవిధంగా పాఠశాల ఆవరణాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా పిల్లలకు భోజనం ప్రభుత్వం కల్పించిన మెనూ ప్రకారం చేయాలని ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని విరుహకులకు పలు సూచనలు చేశారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ మాట్లాడుతూ

బాలికలు అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు

చదువు ద్వారా జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకునే అవకాశం ఉందని అన్నారు. విద్యార్థినులు తమ వద్ద అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ నిర్దేశించుకున్న లక్ష్య సాధన దిశగా అడుగులు వేయాలని అన్నారు.

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని, బాగా చదువుకొని మంచి ఫలితాలు సాధించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో తాసిల్దార్. బి యాకన్న ఎంపీడీవో జి సత్తయ్య రెవిన్యూ ఇన్స్పెక్టర్ బి రాజేందర్ మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య ఎంపీపీ కూనారపు రేణుక దేవి కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609